537

సంపుటము – X
నెం· 6

16 డిసెంబరు, 1995,
సోమవారము,
(శక సం· 1917,
మార్గశిర–27)·

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | | పేజీ· నెం· |
|---|---|---|---|
| 1· | సభా కార్యక్రమము· | .. | 545 |
| 2· | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు· | .. | 547 |
| 3· | ప్రకటన : వాయిదాపడిన ప్రశ్నలను మరుసటి రోజుకు వాయిదావేయుట గురించి· | | 603 |
| 4· | సభా కార్యక్రమము· | .. | 603 |
| 5· | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము–1)· | .. | 604 |
| 6· | సంతాప ప్రతిపాదన : ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు డాక్టర్ బి·వి·ఎల్· నారాయణగారి మృతిపట్ల సంతాపము· | .. | 604 |
| 7· | సభా కార్యక్రమము· | | 604 |
| 8· | జీరో అవర్· | .. | 614 |
| 9· | అర్జీల సమర్పణ· | .. | 621 |
| 10· | సభాసమక్షములో ఉంచిన పత్రములు· | .. | 622 |


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది·

1996·

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(ఐదవ సమావేశము : ఆరవ రోజు)

సోమవారము, డిసెంబరు 18, 1995.

(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభా కార్యక్రమము

(All the Hon'ble Members belonging to Congress-I, C.P.I., C.P.I.(M) and B.J.P. rose from their seats)

Sri P. Nageswara Rao (Khammam):- Speaker Sir, we have given adjournment motion.

Sri P. Janardhan Reddy (Khairatabad):- Speaker Sir,....

Sri Ch. Vidyasagar Rao (Metpalli):- Speaker Sir, you must allow us to mention.

Mr. Speaker:- Please hear me first. I have received two adjournment motions and let me read out.

Sri P. Janardhan Reddy:- Sir, there is no power.

Sri Gade Venkat Reddy (Parchur):- Sir, we must discuss on the power cut issue in the State.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

Mr. Speaker:- Let me read out your adjournment motions. I request the Members to take their seats.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- క్వశ్చన్ అవర్ కాగానే పవర్‌కట్ గురించి తీసుకోవాలి. చాలా దారుణమైన విషయం.

(Interruptions)

Mr. Speaker:- Please resume your seats. Let me read out the adjournment motions then I will permit. Please take your seats.

(Interruptions)

I have received notice of adjournment motion given by Sri B. Venkateswar Rao and others regarding severe power cut existing in the State and I have disallowed the same. The second notice of adjournment motion is given by Sri Ch. Vidyasagar Rao and others regarding deteriorating law and order situation in the State which has been disallowed.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపురం):- సర్, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము

Mr. Speaker:- I have not received. So far as the power cut issue is concerned, it is listed in the agenda.

(Interruptions)

Please hear me. With regard to the power situation, it is already listed in the agenda under short discussion and the House can discuss it today itself. Please cooperate with the Chair. Let us go to the question hour.

(Interruptions)

నా దగ్గరకు వచ్చినవి అన్నీ చదివి వినిపించాను. I will take it up after question hour. Please take your seats.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మాకు అవకాశం ఇప్పించండి.

(Interruptions)

Mr. Speaker:- Not necessary Janardhan Reddy Garu. I will take it up after question hour. Why do you lose the question hour? Since, it is already on the agenda of today, I will take it up.

(Interruptions)

No, I do not allow any discussion on it. I will take it up after question hour.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, I want to make one submission.

(Interruptions)

Mr. Speaker:- No, I do not allow any one. Whatever adjournment motions I have received, I have read out the same. -Now, please take your seats.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మెదక్ విషయం గురించి ఇచ్చాము.

Mr. Speaker:- I have not received it. I will get it verified. నా దగ్గర నోటీసు లేదు. నా దగ్గర పెట్టలేదు మరి ఎందుకో.

(Interruptions)

I will look into the matter. I will verify it. క్వశ్చన్ అవర్ తీసుకుందాము.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### రక్షిత నీటి సరఫరా పథకములు

11-

*1901- సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ), జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి), గాదె వెంకటరెడ్డి ఎం. శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్), డి. నాగేందర్, పి. రాజశేఖరం, టి. వెంకటరెడ్డి:- పంచాయితీరాజ్, గ్రామీణ నీటిసరఫరా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిధులులేని కారణంగా రాష్ట్రంలోని పెక్కు గ్రామాలలో రక్షిత నీటిసరఫరా పథకములు సక్రమంగా అమలుజరపబడని విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు పథకములను చేపట్టుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమి?

పంచాయితీరాజ్ శాఖామంత్రి (శ్రీ కె. విద్యాధరరావు):– (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ లేదని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కార్యక్రమాలలో ప్రొటెక్టెడ్ వాటర్ స్కీమ్ ఒకటి. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అన్ని స్కీమ్స్ ఆపేశారు. మీ ద్వారా మంత్రిగారికి మనవిచేసేది 1983 నుంచి 1989 వరకు పి.డబ్ల్యు. స్కీమ్స్ ఎన్ని శాంక్షన్ అయ్యాయి? 1993 నుంచి 1994 వరకు ఎన్ని శాంక్షన్ అయ్యాయి? ఎంత డబ్బు ఖర్చు చేశారు? రాష్ట్ర ప్రభుత్వం మినిమమ్ నీడ్స్ ప్రోగ్రామ్ క్రింద ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించారు? ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంత డబ్బు వెచ్చించింది? ఆ పనులు ఇప్పుడు ఎందుకు ఆపేశారు?

శ్రీ కె. విద్యాధరరావు:– కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో మంజూరు చేసిన స్కీమ్స్ ఆపేశారని అన్నారు. అవి ఆపలేదు. స్పెసిఫిక్‌గా ఆ ప్రోగ్రామ్స్ ఆపినట్లు జనార్ధన్‌రెడ్డిగారి దృష్టికి తెస్తే నాకు తెలియచేయండి. ఎందుకు ఆపారో తెలుసుకుని చర్యతీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అన్నీ ఆపేశారు.

శ్రీ కె. బాపిరాజు (అత్తిలి):– ఒకటి, రెండు అయితే చెప్పవచ్చు. అన్నీ ఆపేశారు.

మిస్టర్ స్పీకర్:– సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:– జవాబు అక్కరలేదా?

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు జవాబు చెప్పిన తరువాత మీరు మళ్లీ అడగండి. నేను మీకు పర్మిషన్ ఇస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు:– కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో మంజూరు చేసిన డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ పూర్తి కాకుండా నిలుపుదల చేశారని వారు ప్రశ్న వేశారు. అటు వంటిది ఏమీ జరగలేదు. ఎటువంటి ఆదేశాలు ప్రభుత్వంనుంచి వెళ్లలేదు. ఏ ఏ జిల్లాలలో ఎక్కడెక్కడ వాటిని ఆపి వేసిందీ వివరంగా ఇస్తే ఆయా అధికార్లపైన చర్యతీసుకుంటాము. నిధులు ఎంత విడుదల చేశారని అన్నారు. "94–95 న ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద రూ. 46.44 కోట్లు కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చింది. దానికి మ్యాచింగ్‌గా ఎమ్.ఎస్.పి. క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసింది.

శ్రీ కె. బాపిరాజు:– ఆ మ్యాచింగ్ గ్రాంట్ ఎంత? వుయ్ వాంట్ ఫిగర్స్.

శ్రీ కె. విద్యాధరరావు:– ఫిగర్స్ ఇస్తాను. ఆ ఫిగర్స్ చూసి సంతోషిస్తారో, బాధ పడతారో మీకే వదిలేస్తున్నాను. ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్. క్రింద రూ. 46.44 కోట్లు,
10.10 ఉ. ఎం.ఎస్.పి. క్రింద రూ. 46.44 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసింది. అడిషనల్ ప్లాన్ అసిస్టెన్స్ క్రింద అనంతపురం జిల్లాకు రూ. 30 కోట్లు విడుదల చేయడం జరిగింది. కానీ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్ట లేదు. ఎస్టాబ్లిష్‌మెంట్ క్రింద రూ. 5 కోట్లు, ఎన్.ఇ.పి. క్రింద రూ. 5 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం సబ్‌మిట్ చేసిన ప్రాజెక్ట్లను సెంట్రల్ గవర్నమెంట్ పెట్టుబడి పెడుతుంది. కేంద్ర ప్రభుత్వం రూ. 75 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం కోటా క్రింద రూ. 12.50 కోట్లు, మరుగుదొడ్ల క్రింద రూ. 3 కోట్లు మొత్తం రూ. 101.94 కోట్లు విడుదల చేయడం జరిగింది. కానీ 1994–95వ సంవత్సరంలో ఇందులో అనంతపురం జిల్లా క్రింద రూ. 30 కోట్లు ఖర్చు పెట్టలేదు. 1995–96 వ సంవత్సరానికి వచ్చేసరికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్నది కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని అడిగితే రూ. 60.27 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దాని క్రింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 133.7 కోట్లు విడుదల చేయడం జరిగింది. ఇదీ గాక అనంత పురం జిల్లాకు విడుదల అయిన రూ. 30 కోట్లు కూడా అదనంగా ఈ సంవత్సరం ఖర్చు పెట్టబోతున్నాము. ఎన్ని స్కీమ్స్ టేకప్ అయ్యాయి, ఎన్ని స్కీమ్స్ మంజూరు అయ్యాయని అన్నారు. 1983 నుంచి 1989, 1989 నుంచి 1994వ సంవత్సరంవరకు, తరువాత బ్రేకప్ అన్నారు. ఆ వివరణ ఇప్పుడు నా దగ్గర లేదు. ఎందుకంటే ఇప్పుడు క్వశ్చన్స్‌లో అది లేదు. తరువాత ఇస్తాను. ఇవాళ 11,563 స్కీములు శాంక్షన్ అయ్యాయి. ఇందులో 2,712 స్కీములు పూర్తి అయ్యాయి. ఇక 8,851 స్కీములు బ్యాలెన్స్ వున్నాయి. వాటికి ఇవాళ ఖర్చుపెట్టవలసి వున్నది.

(ఈ సందర్భంలో శ్రీ పి. చంద్రశేఖర్, శ్రీ డి. ప్రణయ్‌భాస్కర్ మరి కొంతమంది తెలుగుదేశం పార్టీ సభ్యులు నోటికి నల్ల బట్టలు కట్టుకుని సభలోకి ప్రవేశించారు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి. ఇంటి గొడవను ఇంటిలోనే చక్కబెట్టుకోమనండి.

శ్రీ కె. బాపిరాజు:– ఇది ఏమిటండి? ఒక రోజు నల్ల చొక్కాలు, ఒక రోజు నోటికి గుడ్డలు, ఇది శాసనసభేనా అనే అనుమానం కలుగుతున్నది.

**Mr. Speaker:- Please take your seats, let the Minister give his reply.**

శ్రీ పి. నాగేశ్వరరావు:– నోటికి గుడ్డ కట్టుకొని వస్తే ఇక్కడ మనకు ఏమిని పిస్తున్నదంటే – ఎవ్వరికయినా ఆపరేషన్ చేయాలంటే డాక్టర్లు వైట్ క్లాత్ నోటికి కట్టు కుంటారు. ఇక్కడ వీళ్లు బ్లాక్ క్లాత్ కట్టుకుని వచ్చారు. మరి వారు మాకు ఎవ్వరి కయినా ఆపరేషన్ చేస్తారేమో అనే అనుమానం వున్నది.

మిస్టర్ స్పీకర్:- పంచాయతీ రాజ్ మంత్రిగారు మాట్లాడండి·

శ్రీ కె· విద్యాధరరావు:- ఇప్పటివరకు రూ· 81·63 కోట్లు విడుదల చేయడం జరిగింది· జిల్లాల్లోని వర్క్ లోడ్‌ను బట్టి, అక్కడున్న ఎక్స్‌పెండిచర్‌ను బట్టి డబ్బు రిలీజ్ చేయడం జరుగుతుంది· ఎక్స్‌పెండిచర్ సక్రమంగా లేదని చెప్పాము· మంత్లీ టార్గెట్ పెట్టి, మా టార్గెట్ ఎక్స్‌పెండిచర్ ఇంకర్ చేయాలని చెప్పి గత రెండు మాసాలుగా మేము మానిటర్ చేయడం జరుగుతున్నది· ఇప్పుడు వర్క్ సీజన్ మొదలు అయింది కాబట్టి వర్క్ కూడా స్పీడప్ అవుతున్నది· మేము ఎలకేషన్ చేసిన డబ్బు మొత్తం ఖర్చు పెడతామని సభా ముఖంగా మనవిచేస్తున్నాను·

Sri K.R. Suresh Reddy:- Speaker Sir, the Hon'ble Minister, with his wide experience, has clearly managed to mislead the House. He says_ that they are no villages where P.W.S. schemes are not completed. I would like to draw the attention of the Hon'ble Minister taht till today there are no P.W.S. schemes. మంచి నీటి సరఫరా ట్యాంక్స్ అన్నీ పూర్తి అయ్యాయి· పైప్‌లైన్స్ లేక టెస్టింగ్ చేయని పరిస్థితిలో పి·డబ్ల్యు·ఎస్· స్కీములు వున్నాయి· అవి ప్రభుత్వ దృష్టికి వచ్చాయా? వస్తే ఇలాంటి స్కీమ్స్ ఎన్ని వున్నాయి? వాటికి ఎంత డబ్బు కావాలి? ఏమి చర్యతీసుకుంటున్నారు? 1995-96 వరకు సుమారు ఈ 8 మాసాలలో మంచినీటి సరఫరాకొరకు ఎంత డబ్బు ఖర్చు పెట్టారు? ఎంత డబ్బు ఎలకేట్ చేశారు? ఖర్చు చేసిన డబ్బులలో కేంద్ర ప్రభుత్వపు షేర్ ఎంత, రాష్ట్ర ప్రభుత్వపు షేర్ ఎంత వున్నది· ఎలకేట్ చేసిన డబ్బులలో కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంత వున్నది? ఈ రోజు రాష్ట్రంలో పవర్ క్రైసిస్ వలన మంచినీటి సరఫరా ట్యాంక్స్ నిండే పరిస్థితి లేదు· అందుచేత దానికి·అడిషనల్ సోర్సెస్ క్రియేట్ చేసే ప్రపోజల్స్ ప్రభుత్వం దగ్గర ఏమయినా వున్నాయా? ఈ రాష్ట్రంలో ఫ్లోరైడ్ ఎఫెక్టెడ్ ఏరియాస్‌లో పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో శాంక్షన్ అయిన స్కీమ్స్ ఏమయినా వున్నాయా? అలాంటి స్కీమ్స్ ఎన్ని వున్నాయి? ఎన్ని గ్రౌండ్ అయ్యాయి? ఆ గ్రౌండ్ అయినవి పూర్తిగా కంప్లీట్ అవడానికి ఎంత సమయం పడుతుంది? ఎందుకంటే ఆ స్కీమ్స్ గ్రౌండ్ చేయడంలో చాలా నిర్లక్ష్యం జరుగుతున్నది· 1990-91 వ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మారు మూల ప్రాంత అభివృద్ధి పథకం క్రింద కొన్ని పి·డబ్ల్యు·ఎస్· స్కీమ్స్‌ను శాంక్షన్ చేయడం జరిగింది· అవి శాంక్షన్ వరకే పరిమితం అయ్యాయి· గ్రౌండ్ మాత్రం కాలేదు ఆ సమాచారం ప్రభుత్వం దగ్గర వుంటే వాటిని పూర్తి చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారు, నేను నా ఎక్స్‌పీరియన్స్‌తో తప్పుతోవ పట్టిస్తున్నాను అన్నారు· The question is very clear. "Whether it is a fact that protected water scheme has not been properly implemented in many of the villages of the State due to lack of funds?" I said there is no paucity of funds.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- నేను ఎగ్జాంపుల్ ఇచ్చాను. ఫండ్స్‌వున్నాడి పి. డబ్ల్యు. ఎస్. స్కీమ్స్ శాంక్షన్ అయ్యాయి కానీ, గ్రౌండ్ మాత్రం కాలేదు. ఆ లిస్టు కావాలంటే మంత్రిగారికి ఇవ్వడానికి నేను సిద్ధంగావున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- రెండవది ఎలకేషన్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ గురించి అడిగారు నేను మొట్టమొదటనే స్పష్టంగా చెప్పాను.

(అంతరాయం)

శ్రీ కె. బాపిరాజు:- మొదటి వ్యవహారాన్ని సాటిస్‌ఫై చేయకుండా రెండవదని అంటారేమిటండీ.

శ్రీ కె. విద్యాధరరావు:- సురేష్‌రెడ్డిగారు కావాలన్న సమాచారం ఇస్తాను. I said there is no paucity of funds. ఎక్స్‌పెండిచర్ ఎలకేషన్ గురించి అడిగారు. ఆ విషయం కూడా స్పష్టంగా చెప్పాను. రూ. 81.63 కోట్లు రిలీజ్ చేశామని కూడా చెప్పాను. ఎక్స్‌పెండిచర్ సాటిస్‌ఫ్యాక్టరీగా లేదని చెప్పాను.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎంత ఖర్చు పెట్టారో చెప్పమనండి.

Sri K. Vidyadhara Rao:- There is nothing to hide here. Let them have patience. If they want, I will place the details on the Table of the House. ఇప్పుడు ఎక్స్‌పెండిచర్ రూ. 36.37 కోట్లు అయింది. అధిక వర్షాలవలన, వర్కింగ్ సీజన్ స్టార్ట్ అవ్వడం మూలాన మేము ఖర్చు పెట్టలేకపోయాము. అందువలన ఎక్స్‌పెండిచర్ సాటిస్‌ఫ్యాక్టరీగా లేదన్నాను. మంత్లీ టార్గెట్ డిస్ట్రిక్ట్‌వైజ్ ఇచ్చి వుయ్ ఆర్ షఫిలింగ్ ద ఎక్స్‌పెండిచర్ అని స్పష్టంగా చెప్పాను. నేను ఏమీ దాచలేదు. ప్రెఫరెన్స్ అన్నారు. Till now, it has been the customary practice to sanction a scheme. ప్రతి విలేజీలో ఎక్కడయితే ఒ. హెచ్. ట్యాంక్స్ శాంక్షన్ అయ్యాయో అక్కడ ప్రొటెక్టివ్ వాటర్ సప్లయ్ స్కీమ్ క్రింద ఆ గవర్నమెంట్ క్రింద కాని, మరో గవర్నమెంట్ క్రింద కానీ ఒకే అయిటం క్రింద కవర్ చేసిన సందర్భం లేదు. అయిటం వారీగా చేయడం జరుగుతున్నది. Depending upon the allocation of the district funds, we have stepped up the allocation in 1995-96. Within this expenditure, we are prepared and we will extend the pipelines in different categories. అది స్పష్టంగా చెప్పాను. Regarding the submersion projects, it is in the ration of 75:25. వారు వంద శాతం అని చెప్పారు. ఇది 75:25 సబ్‌మిషన్

ప్రాజెక్ట్స్. ఆర్.డి.ఎస్., 1992-93వ సంవత్సరంలో 8 ప్రాజెక్ట్స్ తీసుకున్నారు. 1993-94వ సంవత్సరంలో 12 ప్రాజెక్టులు, 1994-95వ సంవత్సరంలో 4 ప్రాజెక్టులు ఇవన్నీ ఆ ప్రభుత్వ హయాంలో జరిగాయి. అప్పుడు ఆరు ప్రాజెక్టులు పూర్తిచేశారు. అదే విధంగా ఇప్పుడు నాలుగు ప్రాజెక్టులు శాంక్షన్ అయ్యాయి. కృష్ణా జిల్లాలోని నందిగామ, చిత్తూరు జిల్లాలోని తంబళ్ళపల్లి, మెదక్, నంద్యాల ఈ నాలుగు ప్రాజెక్టులకు రూ. 130.96 కోట్లు శాంక్షన్ చేయడం జరిగింది. అందుచేతనే సబ్‌మిషన్ ప్రాజెక్టులు 75:25 అని చెప్పాను. ఇప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం వేస్తుందని నేను ఎక్కడ చెప్పలేదు. 75:25 అని స్పష్టంగా చెప్పాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు):- అధ్యక్షా, అధ్యక్షా, ....

శ్రీ కె. విద్యాధరరావు:- లక్ష్మీనారాయణగారు గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకుంటున్నారు. 1994-95 కేటాయింపులకు 1995-96వ సంవత్సరం కేటాయింపులకు....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- భుజాలు తడుముకోవడం ఏమిటి? 25 శాతం మ్యాచింగ్ గ్రాంట్ మీరు ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్:- రిప్లయ్ అవనియ్యండి.

10.20 ఉ. **Sri K. Vidyadhara Rao:- The State has allocated matching Grant. We have stepped up the allocation for drinking water. There is nothing to hide in this regard.**

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- గుమ్మడికాయల దొంగ అని అనడం బాగాలేదు.

మిస్టర్ స్పీకర్:- దివాకరరెడ్డిగారు మాట్లాడండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎన్ని రక్షిత మంచినీటి పథకాలు వున్నాయి? ఇవాళ ఎన్ని పని చేస్తున్నాయి? 1995-96వ సంవత్సరంలో ప్రభుత్వం ఖర్చు పెట్టినది ఎంత? దీనిలో రాష్ట్ర ప్రభుత్వం రిలీజ్ చేసింది ఎంత? కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసనది ఎంత? రెండవది సత్యసాయిబాబాగారు అనంతపురం జిల్లాలో రూ. 250 కోట్లతో రక్షిత మంచినీటి పథకాలను ప్రారంభం చెశారు. పనులు కూడా జరుగుతున్నాయి. వాటి మెయిన్‌టెనెన్స్ బాధ్యతను ఎవరు తీసుకుంటున్నారు? ఇప్పటికి చాలా గ్రామాలలో పంచాయతీలు మెయిన్‌టెనెన్స్ చేయకపోవడం వలన అవి చాలావరకు శిథిలమయ్యాయి. వాటిని రిపేర్ చేయడం కోసం సపరేట్‌గా ఏజెన్సీని క్రియేట్ చేసే అవకాశం వున్నది. కేవలం దానికి తగినన్ని నిధులు ప్లస్ స్టాఫ్ ఇచ్చే ప్రతిపాదన ఏమయినా ప్రభుత్వం దగ్గర వున్నదా?

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు రూ· 30 కోట్లు అనంతపురం జిల్లాలోనే ఖర్చు పెడతారా? లేకపోతే ఎక్కడయినా ప్రక్కన వున్న జిల్లాలకు ఏమయినా శాంక్షన్ చేసే ప్రతిపాదన వున్నదా? ఈ అపోహ ప్రజలలో వున్నది కాబట్టి దానిని కూడా క్లియర్ చేయవలసిన అవసరం వున్నది·

శ్రీ కె· విద్యాధరరావు:– నేను ఇందాకే స్పష్టంగా చెప్పాను· మరల చెబుతున్నాను· రూ· 81·63 కోట్లు రిలీజ్ చేశాము· రూ· 36·37 కోట్లు ఖర్చు పెట్టాము· దీనితో మేము తృప్తి చెందలేదు· గతరెండు నెలలుగా నెల వారీ టార్గెట్ పెట్టి చేస్తున్నాము· నేను ఏమీ దాయలేదు· ఎ·ఆర్·డబ్ల్యు·ఎస్· క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ· 60 కోట్లు ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరు చేసింది· రాష్ట్ర ప్రభుత్వం తన వంతు ఎం·ఎన్·పి· క్రింద రూ· 133 కోట్లు కేటాయించింది· మొత్తం డబ్బు కేంద్ర ప్రభుత్వంనుంచి రెండు ఐటం క్రింద వచ్చింది· ఇంకా రావలసి వున్నది· రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మ్యాచింగ్ గ్రాంట్ కూడా ఇవ్వడం జరుగుతున్నది· **Both Central Fund as well as State Fund are released simultaneously. You are also aware of that.** ఇకపోతే అనంతపురం జిల్లాలో సత్యసాయిబాబాగారు రక్షిత మంచినీటి పథకం మొదలుపెట్టారు· ఆరు నెలలు వారు దానిని మెయిన్‌టెనెన్స్ చేశాక మొదటి సంవత్సరంవరకు ఎల్· అండ్ టి· వారి ద్వారా మెయిన్‌టెనెన్స్ చేశాక, **State Government is prepared to take up. The Hon'ble Chief Minister is also thinking of establishing a Rural Water Development Board.** హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ లాగా రూరల్ వాటర్ వర్క్స్ అని పెట్టి దానిద్వారా మేజర్ స్కీమ్స్ అన్నీ కూడా మెయిన్‌టెనెన్స్ చేయాలనే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి వున్నది·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– అధ్యక్షా, ····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:– మేము అడిగిన దానికి రిప్లయ్ రాలేదు· డబ్బులు అన్నీ డైవర్ట్ అవుతున్నాయి·

(అంతరాయం)

శ్రీ కె· విద్యాధరరావు:– దివాకరరెడ్డిగారు అడిగిన ఇష్యూ వున్నది· అనంతపురంకు కేటాయించిన రూ· 30 కోట్లు డైవర్ట్ చేస్తున్నారనే ఆందోళన వున్నదన్నారు· డైవర్ట్ చేసే ప్రసక్తి లేదు· కనిగిరి ఆ ప్రాంతాలలోనే ఖర్చు పెట్టబోతున్నాము·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– కృతజ్ఞతలు·

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- కేంద్ర ప్రభుత్వం వారు ప్రాబ్లమ్ విలేజెస్ పేరుతో మూడుసార్లుగా సర్వే జరిపిన ప్రాబ్లమ్ విలేజెస్ ఏమిటి? వాటిని ఫైనలైజ్ చేసిన మాట వాస్తవమేనా? అలాంటి ప్రాబ్లమ్ విలేజెస్‌లో కేంద్ర ప్రభుత్వమే తనకు తానుగా తన నిధుల తోటి ఈ మంచి నీటి పథకాలను అమలుపరుస్తామని ప్రకటించిన మాట వాస్తవమేనా? డబ్బులు లేవనే పేరుతో మధ్యలో వాటిని ఆపు చేసిన మాట వాస్తవమేనా? అదే విధంగా ఫ్లోరైడ్ వున్న గ్రామాలకు టాప్ ప్రయారిటీ ఇస్తామని చెప్పి కూడా ఇవ్వకుండా వుండిన మాట నిజమేనా? కేంద్ర ప్రభుత్వంమధ్యలో ఎన్ని స్కీమ్స్ ఆపు చేశారు? ఎన్ని పూర్తి చేశారు? ఇవాళ అనేక గ్రామాలు ఫ్లోరైడ్ కంటెంట్‌తో బాధపడుతున్నాయి. ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రాబ్లమ్ విలేజెస్ అని ఒన్ టు త్రీ అని కేంద్ర ప్రభుత్వం ఐడెంటిఫై చేసిన మాట వాస్తవమే. దురదృష్టమేమో కానీ ఆ సర్వేలో కొన్ని విలేజెస్ మిస్ అయ్యాయి. కారణం ప్రకృతివల్ల రెయిన్ ఫాల్ షార్టేజ్‌వలన కొన్ని ప్రాబ్లమ్స్ ఆ రోజు సర్వే చేసినప్పుడు లేవు. తదుపరి గ్రౌండ్ వాటర్ లేని కారణంగా కొన్ని క్రొత్త విలేజెస్ ఐడెంటిఫై అవుతున్నాయి. నాట్ కవర్డ్, పార్షియల్లీ కవర్డ్ విలేజెస్ క్రింద రాష్ట్ర ప్రభుత్వం కూడా కవర్ చేయాలనే ఆలోచనతో పథకం పెట్టుకున్నాము. చేస్తున్నాము. అదే విధంగా కొన్ని గ్రామాలలో స్కీమ్స్ ఆపుదల చేశారన్నారు. ఫండ్స్ షార్టేజ్ వలన ఆపుచేసిన స్కీమ్స్ నా దృష్టికి రాలేదు. అలాంటివి ఎక్కడయినా వుంటే దయచేసి నా దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను. ఇమీడియేట్‌గా వాటిని రీ యాక్టివేట్ చేసి ఎగ్జిక్యూట్ చేయడానికి సర్వదా కృషిచేస్తాను. డ్రింకింగ్ వాటర్ గురించి ఈ ప్రభుత్వంనుండి ఫండ్స్ షార్టేజ్ అనే ప్రసక్తి లేదు. ఫ్లోరైడ్‌కు సంబంధించి శివారు అయితే ఏమి, నివాస తాండాలు వున్న చోట అయితే ఏమి 7,228 హేబిటేషన్ గ్రామాలలో క్లోరిన్ ఎఫెక్ట్
10.30 ఉ. వున్నవని గుర్తించడం జరిగింది. ఇప్పటికి 2,437 హ్యాబిటేషన్స్ కవర్ అయి నాయి. బ్యాలెన్స్ 4,791 హ్యాబిటేషన్స్ వున్నాయి. ఇందులో 1,532 హ్యాబిటేషన్స్ ఈ సంవత్సరం టార్గెట్‌గా పెట్టుకొని కవర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు పదేపదే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి రూ. 90 కోట్ల రూపాయలతో మంజూరు చేయించుకొని వచ్చారు. కేంద్రం మొత్తంలో 75 శాతం కవరేజ్ యిస్తామని చెప్పి, అందులో కూడా కొంత వ్యత్యాసం చూపి, కొన్నిటికి మాత్రమే యిచ్చారు. కొన్ని భాగాలకు అసిస్టెన్స్ యివ్వలేదు. ఏది ఏమైనప్పటికీ ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆ స్కీమును టేకప్ చేయడంకోసం టెండర్స్ కూడా పిలవబోతున్నది. ప్రకాశం జిల్లాలోని కనిగిరి ప్రాంతానికి రూ. 71 కోట్లతో, ఫ్లోరైడ్ కంటెంట్ వున్న గ్రామాలకు సహాయం చేయడం కోసం ప్రపోజల్ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. మహబూబ్ నగర్ జిల్లాలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా వున్నదని గుర్తించి రూ. 225 కోట్లతో పథకం అమలుజరిపేందుకు ప్రపోజల్‌ను ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వానికి పంపించారు. ఆయొక్క రెండు స్కీములను యిమీడియేట్‌గా శాంక్షన్ చేయించడం కోసం ప్రయత్నం చేయడం జరుగుతోంది. ఇవి కాకుండా కృష్ణా జిల్లా తిరువూరు, నందిగామ, మైలవరం, నూజివీడు ప్రాంతాలలో కూడా ఫ్లోరైడ్ వున్నట్లుగా ఐడెంటిఫై చేయడం

జరిగింది. బ్రాకిష్ వాటర్ వున్నటువంటి కొల్లేరు, కోస్టల్ ప్రాంతాలలో కూడా ఫ్లోరైడ్ కంటెంట్ వున్న గ్రామాలను ఐడెంటిఫై చేసి, ఆ ప్రపోజల్స్ కూడా కేంద్రానికి పంపాలని ఆలోచన చేస్తున్నాము. కడప ప్రాంతంలో ఫ్లోరైడ్ కంటెంట్ ఎక్కువగా ఎక్కడైతే ఉందో అక్కడికి రూ. 30 కోట్లు ప్రైఫర్‌కేట్‌చేసి, అమలుచేయడం కోసం ఆ ప్రపోజల్స్‌ను కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడం జరుగుతుంది.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులనుండి అంతరాయం)

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్:- క్వశ్చన్ అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు. నేను మిమ్మల్ని తరువాత మాట్లాడడానికి అనుమతిస్తాను.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, మా డిఫికల్టీస్ కూడా తమరు వినాలి.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా,

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా,....

Mr. Speaker:- I called Vidyasagara Rao.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇదంతా ఏమిటి సార్? సి.పి.ఐ. వాళ్ళు టైమ్ వేస్టు చేస్తున్నారు. ఇది ప్రజా ప్రాముఖ్యతగల అంశం. వారికి ఆ ప్రాముఖ్యత తెలియదు.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I will permit all of you.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ఇది చాలా అన్యాయం.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా,....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా,....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- Since it is an important question, I want to permit all the Members to speak. చాలా ప్రధాన సమస్య యిది·

Sri P. Nageswara Rao:- I take objection to his statement. He cannot say like that.

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇదంతా ఏమిటి? మేము లేవనెత్తిన ప్రశ్న ప్రజలకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన ప్రశ్న· వారికి ఆ ప్రాముఖ్యత తెలియదు·

Sri P. Nageswara Rao:- It is not the correct tactics. We can also stall the proceedings.

Mr. Speaker:- This is a very important question. That's why I want to allw as many Members as possible.

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, రేషనల్‌గా ఆలోచించాలి· మేము కూడా 19 మందిమి వున్నాము· వ్యూ షుడ్ బీ ప్రొటెక్టెడ్·

Mr. Speaker:- I will allow.

Sri P. Nageswara Rao:- Question Hour time should be given to all equally. He cannot comment upon it.

Mr. Speaker:- I will give opportunity equally to all.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా,····

శ్రీ పి· జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారన్నది బాగుందా?

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, మాట్లాడండి·

Sri P. Nageswara Rao:- We have got equal strength. We should also be given opportunity.

Mr. Speaker:- There are several other important questions. Let Sri Vidyasagar Rao Speak. I will give equal opportunity to all of you.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వారు, సి.పి.ఐ. పార్టీ వారు, మాకు కూడా కొన్ని హక్కులు వున్నాయని గుర్తించవలసిన అవసరం ఉంది. మేము మాట్లాడుతూ వుంటే, మాట్లాడనివ్వడం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్):- అధ్యక్షా, మాకు కూడా సమాన హక్కులు కావాలనేదే తప్ప, యితరత్రా మేము ఏమీ అనలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ ఎలకేషన్ ఎంత? కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఎంత యిచ్చింది అనేది నిధుల విషయంలో కొంత కన్ఫ్యూజింగ్‌గా వుంది. ఈ విషయంలో వివరణ యివ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. రక్షిత మంచినీటి పథకంకొరకు కేంద్ర ప్రభుత్వ నిధులు వేరే ఎకౌంట్, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వేరే ఎకౌంట్, ఈ విధంగా వేరేగా విభజించి త్రాగునీరు కూడా వేరే వేరేగా విభజించి యిస్తారా అనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను. నిధుల కొరత లేదు అని మంత్రిగారు అన్నారు. ట్యాంక్ రాష్ట్రానిది, నల్లా కేంద్రానిదా? విద్యుత్ తరువాత మారుమూల గ్రామాలలో రక్షిత మంచినీటి పథకానికి ప్రాముఖ్యత వుంది. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు యివ్వడం కోసం ప్రభుత్వం దగ్గర పథకం వుందా? ఎన్ని నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామానికి మంచినీరు యివ్వబోతున్నారు? గౌరవసభ్యులు శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు చెప్పినట్లుగా ఫ్లోరైడ్ కంటెంట్ వున్న గ్రామాలను కానివ్వండి, ప్రాబ్లమ్ విలేజెస్‌ను కానివ్వండి కేంద్రం ఒకసారి ఐడెంటిఫై చేయడం జరిగింది. మరొకసారి కూడా ఆ రకంగా రాష్ట్రంలో ఐడెంటిఫై చేయడం జరిగిందని అంటున్నారు. కానీ గ్రామాలవారీగా సర్వే చేయించడం జరుగలేదు. మేము ఇండివిడ్యువల్‌గా డిమాండ్ చేస్తే దాన్ని ట్రీట్ చేస్తున్నాను. ప్రభుత్వం ఒక పథకం ప్రకారం రాష్ట్రంలోని మారుమూల గ్రామాలలో ఫ్లోరైడ్ కంటెంట్ వున్న గ్రామాలను, ప్రాబ్లం విలేజెస్‌ను సర్వే చేయించడం ఎప్పటికి పూర్తి చేస్తుంది? గ్రామాలలో వోవర్‌హెడ్ ట్యాంక్స్ నిర్మాణం జరగడం లేదు. కాంట్రాక్టర్లకు గిట్టుబాటు ధర రాకపోవడం వల్ల వారు నిర్మించడానికి ముందుకు రావడం లేదు. నేను ఎన్నో సందర్భాలలో ఈ విషయం ప్రస్తావించాను. పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో రక్షిత మంచినీటి పథకాల శాఖను వుండేలా విభజిస్తే ఈ కార్యక్రమం చక్కగా జరిగే అవకాశం వుంది. ఆ విధంగా ఆ విభాగాన్ని విడదీసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? గ్రామ పంచాయతీలలో మెయింటెనెన్స్ కొరకు ఆర్డర్స్‌ను ఎక్కడెక్కడో యిస్తున్నారు. ఒక పద్ధతి ప్రకారం వుండడం లేదు. గ్రామ పంచాయతీలలో మెయిన్‌లెన్స్ కొనడానికి వాటి నిర్వహణకు అధికారాలను గ్రామపంచాయతీలకు అప్పగిస్తారా?

శ్రీ ఎం. శశిధరరెడ్డి:- అధ్యక్షా,....

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నన్ను సమాధానం చెప్పనీయండి.

Mr. Speaker:- I am coming to you please.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- క్లారిఫై కాకపోతే మరలా అడగవచ్చు. ముందు సభ్యులందరూ అడిగిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో హ్యాబిటేషన్స్‌లో అమలుజరపడంకోసం పథకం విద్యాసాగరరావుగారి దగ్గర వున్నదా? నేను వారి సమర్థతను ప్రశ్నించడం లేదు. వారు పూర్తి అవగాహన వున్న వ్యక్తి. నేను మనవి చేసేది ఏమంటే నాట్ కవర్డ్ విలేజెస్‌ను, పార్షియల్లీ కవర్డ్ విలేజెస్‌ను ప్రభుత్వం గుర్తించడం జరిగింది శ్రీ టి. వెంకటేశ్వరావుగారు చెప్పినట్లుగా. ఎక్కడయితే స్కీమ్స్
10.40 ఉ. మంజూరు అయ్యాయో, నాట్ కవర్డ్ ప్రాబ్లమాటిక్ అండ్ పార్టలీ కవర్డ్ విలేజెస్ ఏవయితే మిగిలిపోయి ఉన్నాయో, వాటి అన్నింటిని టేకప్ చేయడం జరిగింది అక్కడ మంచి నీళ్లు ఇవ్వడం కోసం. ఓ.హెచ్.ఎస్. ద్వారా కానివ్వండి, మినీ పి.డబ్ల్యు.ఎస్. ద్వారా కానివ్వండి, బోర్స్ ద్వారా కానివ్వండి వాటర్ సప్లయి చేయడానికి అక్కడ కొన్ని కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దానికి నిధుల కొరతలేదని చెప్పడం జరిగింది. రెండవది, ఎస్.ఆర్. రేట్స్ గురించి చెప్పారు. ఎస్.ఆర్. రేట్స్ గురించి పంచాయతీరాజ్‌ను, ఆర్.డబ్ల్యు.ఎస్.ను విభజన చేసి, ఆర్.డబ్ల్యు.ఎస్.లో ప్రత్యేకంగా ఎస్.ఆర్. రేట్లు పెట్టాలని ఆలోచిస్తున్నాం. వారితో నేను కొంతవరకు ఈ విషయంలో ఏకీభవిస్తున్నాను. ఈనాడు ఎస్.ఆర్. రేట్స్ అప్ టు డేట్ లేకపోవడం వల్ల, బిల్డింగ్ మెటీరియల్ రేట్స్ పెరిగిపోవడం వల్ల, కంట్రాక్టర్లు పాతరేట్లతో టేకప్ చేసిన పనులను ఇన్‌కంప్లీట్‌గా మిగిల్చివేస్తున్నారు. ఎక్కడయితే వర్క్స్ స్లో డౌన్ అయ్యాయో, దానికి సంబంధించిన కంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చి, వారికిచ్చిన కంట్రాక్టులను రీకాల్ చేసి, తిరిగి టెండర్లు పిలవడానికి ప్రయత్నం చేస్తున్నాం. తప్పకుండా ఎస్.ఆర్. రేట్స్ గురించి పరిశీలన చేస్తాం.

ఇకపోతే ఫ్లోరిన్ కంటెంట్ గల విలేజెస్‌ను సక్రమంగా సర్వే జరిపించలేదని వారు చెప్పారు. ఈనాడు ఫ్లోరిన్ కంటెంట్ గల 7200 గ్రామాలను గుర్తించడం జరిగింది. అయితే ఇంకా కొన్ని గ్రామాలున్నాయని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఫ్లోరిన్ కంటెంట్ గల అన్ని విలేజెస్‌ను ప్రభుత్వం ఐడెంటిఫై చేసే పరిస్థితిలో లేదు. ఎందుకంటే, ప్రభుత్వం యొక్క లిమిటేషన్స్ గురించి వారికి తెలుసు. తప్పకుండా సభ్యులు ఇచ్చిన సూచనలను, సలహాలను దృష్టిలోపెట్టుకొని, ఇప్పుడు గుర్తించిన గ్రామాలకు దగ్గరగా ఉండే గ్రామాల విషయంపై రీ-సర్వే జరిపించి, గుర్తించకుండా మిగిలిపోయిన గ్రామాల గురించి రీ-ఎగ్జామిన్ చేయిస్తామని తమరిద్వారా వారికి మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, గతంలో 1990-91 సంవత్సరంలో శాంక్షన్ అయి ఉండి, స్టార్ట్ కాని వాటర్ సప్లయి స్కీమ్స్‌ను ఆపుచేయవలసిందిగా ఆనాటి

ప్రభుత్వం క్లియర్‌గా ఆదేశాలివ్వడం జరిగింది. వాటి విషయంలో రూల్స్ రిలాక్స్ చేసి, అవి గ్రౌండ్ అయ్యే విధంగా మంత్రిగారు ఆర్డర్స్ ఇప్పిస్తారా?

శ్రీ కె విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు వెంకటేశ్వరరావుగారు లేవనెత్తిన మాట వాస్తవం. ఆమాట అంటే మా మిత్రులు రాజకీయం చేస్తున్నాను అని అంటారు. రాజకీయం చేశానని బాధపడతారని చెప్పి, మిత్రులు జనార్ధన్‌రెడ్డిగారు నాకు ప్రశ్న వేసినా, సమాధానం చెప్పకుండా దాటవేశాను. కాని మిత్రులు వెంకటేశ్వరరావుగారు అడిగారు కాబట్టి చెపుతున్నాను. 1990-91 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో వాటర్ సప్లయ్ స్కీమ్స్‌ను ఆపుచేయమని ఆదేశాలివ్వడం జరిగింది. దానిని మేము ఇంత వరకు రివోక్ చేయలేదు. ఎందుకంటే, ఎక్కడయితే అవసరం ఉందని చెప్పి, నాట్ కవర్డ్, పార్షియల్ కవర్డ్ విలేజెస్ గురించి రిప్రజెంటేషన్స్ వస్తున్నాయో, వాటన్నింటిని కవర్ చేయాలని చెప్పి ఈ సంవత్సరం ప్లాన్ వేసుకొని, టేకప్ చేస్తున్నాం. కాబట్టి లెఫ్ట్ ఓవర్ స్కీమ్స్ అన్నింటిని ఎగ్జిక్యూట్ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ కె రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, మేము ఎలక్షన్స్‌లో గెలిచినప్పటి నుండి చెబుతున్నారు - సత్యసాయిబాబా ఎక్స్‌టెన్షన్ స్కీమ్ క్రింద సెంట్రల్ గవర్నమెంట్ 30 కోట్ల రూపాయలు ఇచ్చిందని. మరి మేము గెలిచి కూడ సంవత్సరం దాటిపోయినప్పటికీ, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడ ఖర్చుపెట్టలేదు. ఇటీవల ముఖ్యమంత్రిగారు అనంత పురం వచ్చినపుడు చెప్పారు మొత్తం అక్కడే ఖర్చుపెడతామని సత్యసాయిబాబాగారు ఒక సంవత్సరంలో నీరు అందించడానికిగాను 150 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టినప్పటికీ, ఈ ప్రభుత్వం 30 కోట్ల రూపాయల్లో ఒక్క రూపాయి కూడ ఖర్చుపెట్టలేకపోయింది కనీసం ఈ ఆరు నెలల్లో అయినా ఖర్చు పెడతారా? అది ఒకటి రెండవది, సత్యసాయిబాబా ఎక్స్‌టెన్షన్ స్కీమ్ క్రింద పైప్‌లైన్స్ వేస్తున్నప్పుడు, అనంతపురం సమీపంలో బత్తనపల్లి, ములకాల మొదలైన గ్రామాల వద్ద పైప్‌లైన్స్‌ను దొంగలించుకొనిపోయిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? మూడవది, కొత్తగా ఇళ్ల కాలనీలు వెలుస్తున్నాయి. అక్కడ ప్రభుత్వం ఎటువంటి బోర్స్ వేయడం లేదు. వాటికొరకు ప్రభుత్వం ఏమైనా టేకప్ చేస్తుందా?

శ్రీ కె విద్యాధరరావు:- అధ్యక్షా, సభ్యులు మాట్లాడుతూ, 30 కోట్ల రూపాయలు కేటాయించారు గాని, ఖర్చుచేయలేదని చెప్పారు. నేను మీ దగ్గర దాపరికం చేయవలసింది ఏమీ లేదు. 1994-95 లో 30 కోట్ల రూపాయలు కేటాయించారే గాని, ఇంతవరకు ఖర్చు పెట్టలేదన్నారు. ఇప్పుడు మేము ఖర్చుపెట్టబోతున్నాం. ఏయే ప్రాంతాల్లో ఖర్చు పెట్టాలనే విషయం ఇంతకుముందే, కనిగిరి మొదలైన పరిసర ప్రాంతాల్లో ఖర్చు పెట్టడం జరుగు తుందని, చెప్పడం జరిగింది. రెండవది, సత్యసాయిబాబా వాటర్ సప్లయ్ స్కీమ్ విషయం గురించి చెప్పారు. ఇంప్లిమెంటేషన్ వారిదైనప్పటికీ, మేయిన్‌టెనెన్స్ బాధ్యత మనదే

కాబట్టి, వారికి గైడ్ చేయడానికి కొండలరావ్ అనే ఇంజనీర్‌ను వేయడం జరిగింది. మెయిన్ టెయిన్ చేయడానికి గాను ఇప్పటినుండే కొంతమంది డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను ఐడెంటిఫై చేసి, వారు ఏ విధంగా పైపులు వేస్తున్నదీ, ఏ విధంగా ఎగ్జిక్యూటివ్ చేస్తున్నదీ laying of the pipelines on the system. వాటిని అబ్జర్వ్ చేయడానికి, అవగాహన చేసుకోవడానికి గాను కేటాయించబోతున్నాం. మూడవది, పైప్‌లైన్స్ వేసే దగ్గర పైపులు దొంగలించుకొనిపోయారని రామకృష్ణగారు చెప్పారు. సత్యసాయిబాబా ట్రస్టు వారు ఎల్. అండ్ టి. వారికి కాంట్రాక్ట్ ఇవ్వడం, వారు తిరిగి సబ్–కాంట్రాక్ట్ ఇచ్చిన సంగతి మీకు తెలుసు. అయితే పైపులు దొంగలించినట్లుగా మా దృష్టికి రాలేదు. అటువంటిది ఏదైనా జరిగి ఉంటే, పోలీసు స్టేషన్‌కు రిఫర్‌చేసి ఉంటారు. దాని ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇకపోతే కొత్తగా వస్తున్న హ్యాబిటేషన్స్‌లో వాటర్ సప్లయ్ గురించి రామకృష్ణగారు అడిగారు. కొత్త కాలనీలో బోర్స్ వేసేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారం ఉంది. అటువంటి ప్రాంతాలో వాటర్ సప్లయ్‌కొరకు సమ్మర్‌లో ఫండ్స్ ఇవ్వడం జరుగుతుంది. ఈ గవర్నమెంట్ నిధుల విడుదల విషయంలో ఎంత ఉదారంగా వ్యవహరిస్తుందో తెలుసుకోవడానికి ఈమధ్య వరదలు వచ్చినప్పుడు తక్షణంచర్యలు చేపట్టేందుకు గాను కలెక్టర్లకు ఆదేశాలిచ్చిన విషయం ~~మీ దృష్టికి తెస్తున్నాను~~ అదే విధంగా కొత్త కాలనీలో హ్యాండ్ బోర్స్‌వేసేందుకు కలెక్టర్లకు ఆదేశాలివ్వడం జరిగింది.

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపూర్):– అధ్యక్షా, ఫ్లోరీన్, బ్రాకిష్ వాటర్, అండ్ స్కేర్‌సిటీ ఆఫ్ వాటర్ క్రింద రూ. 32 కోట్ల 62 లక్షల రూపాయల అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారుచేసి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించింది. దానిపైన మీరు తీసుకొన్న తదుపరి చర్యలేమిటి? ఎంతకాలంలో మొదలుపెడతారో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:– బ్రాకిష్ వాటర్ స్కీమ్ గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పోస్టు చేశాం. వాళ్ళ క్లియరెన్స్ ఇస్తే తప్ప, మనం టేకప్ చేసే పరిస్థితి లేదు. ఇందులో దాచేది ఏమీ లేదు. ప్రకాశం జిల్లా కనిగిరి, దాని చుట్టుప్రక్కల ప్రాంతాలో ఈ స్కీమ్ బాగా ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు చాల పట్టుదలతో ఉన్నారు. ఈ 70 కోట్ల రూపాయల ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రిగారు చాల సిన్సియర్‌గా పర్స్యూ చేస్తున్నారు. But only when the Government of India clears, we can take up. Without the clearance, we are not in a position to take up.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):– ప్రకాశం జిల్లా కనిగిరి చుట్టుప్రక్కల ప్రాంతాలో ఫ్లోరిన్ కంటెంట్ ఉందని చెప్పి, రక్షిత మంచి నీటి పథకం మంజూరు చేయవలసిందిగా 1985 సంవత్సరంనుండి నేను ప్రయత్నం చేస్తున్నాను. 85 కోట్ల రూపాయల అంచనాతో 237 గ్రామాలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకుగాను 1988 సంవత్సరంలో ఒక ప్రతిపాదన తయారుచేసి, సెంట్రల్ గవర్నమెంట్‌కు పంపిస్తే, అది వెనక్కి వచ్చింది. ఇప్పటి

ముఖ్యమంత్రి ఈ విషయమ్మై పట్టుదలతో స్కీమ్‌ను మంజూరు చేయవలసిందిగా తిరిగి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినందుకు ధన్యవాదాలు· రెండవది, ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం, అవి వెనక్కి రావడం జరుగుతున్నది పన్నుల రూపంలో మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎన్నో నిధులను సమకూరుస్తున్నది దానికి ప్రపోర్షనేట్‌గా వాళ్ళు మనకు నిధుల కేటాయిస్తున్నారా? లేదా? లేకపోతే బిచ్చగాడికి ఇస్తున్నట్లు ఇస్తున్నారా? దాని మీద వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఒకటి· చాలమందికి అనుమానాలున్నాయి· నాకు స్లిప్స్ కూడ వస్తున్నాయి· సెంట్రల్, స్టేట్ ఫండ్స్ కలిపి ఖర్చుపెడుతున్నారా లేక విడివిడిగా ఖర్చు పెడుతున్నారా అని· మన మ్యాచింగ్ గ్రాంట్స్ రిలీజ్ చేస్తేనే, సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ రిలీజ్ చేస్తుంది· గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో తయారయిన ఓ·హెచ్ టి· నుండి నీళ్లను, దానికి సంబంధించిన వాళ్ళే, త్రాగాలని ఎక్కడా ముద్రవేసి ఉండదు· There is no such thing - Centre and State separately. ఎం·ఎం·పి· అండ్·ఏ·ఆర్·పి· అనే రెండు స్కీమ్స్ ఉన్నాయి· ఏ·ఆర్·పి· స్కీమ్ క్రింద సెంట్రల్ గవర్నమెంట్ ఫండ్స్ రిలీజ్ చేస్తుంది· ఎం·ఎం·పి· క్రింద స్టేట్ గవర్నమెంట్ ఫండ్స్ రిలీజ్ చేస్తుంది· మనం ఎంత ఫండ్స్ రిలీజ్ చేస్తామో, అంతే సెంట్రల్ గవర్నమెంట్ రిలీజ్ చేస్తుంది· మనం చేయకపోతే, వాళ్ళు ఎలోకేషన్స్ తగ్గిస్తారు· ఎప్పుడూ కూడ రాష్ట్ర ప్రభుత్వమే ఎక్కువగా కేటాయించడానికి ముందుకు వచ్చింది· కేటాయిస్తున్నాం కూడ· రిలీజ్ చేశాం కూడ· తరువాత మా కాశిరెడ్డిగారు అడిగిన దానికి, ప్రకాశం జిల్లాలో ఈ స్కీమ్ చేపట్టాలని ముఖ్యమంత్రిగారు చాల పట్టుదలతో ఉండటం వల్ల ఇప్పటికే రెండు పర్యాయాలు ఢిల్లీకి వెళ్లడం, ప్రధానమంత్రితోనూ, సంబంధిత మంత్రులతోనూ చర్చలు జరిపి, ఒత్తిడి తీసుకొని రావడం జరిగింది· We are expecting that it will be completed as early as possible. The Hon'ble Chief Minister is also pursuing it and he is putting his maximum efforts towards solving the problem of floride content in water and giving drinking water to the people. అది అయిన వెంటనే, మేము టేకప్ చేస్తాం·

అధ్యక్షా, ఇందాక నేను మరచిపోయాను· ఎస్·ఏ·పి· (నెదర్లాండ్స్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్) క్రింద నల్గొండ జిల్లాలో ఫ్లోరిన్ కంటెంట్ ప్రాబ్లమ్ సాల్వ్ చేయడానికి, మంచి నీటిని సప్లయ్ చేయడానికి గాను 270 కోట్ల రూపాయలతో 1, 2 మరియు 3 స్కీమ్స్ టేకప్ చేయడం జరిగింది·

10·50 ఉ· శ్రీ ఎన్· రాఘువరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానంలో రూ· 60 కోట్లకు పైగా కేంద్ర ప్రభుత్వం, రూ· 130 కోట్లవరకూ రాష్ట్ర

ప్రభుత్వం ఇవ్వగా మొత్తం రూ. 190 కోట్లలో ఇప్పటివరకు రూ. 31 కోట్లవరకూ ఖర్చుపెట్టారు. కాని యింకా ఖర్చు పెట్టాల్సింది ఉంది.

శ్రీ కె. విద్యాధరరావు:– సబ్‌మెర్సిబుల్ ప్రాజెక్ట్స్ క్రింద కొంతవరకూ నిధులు ఖర్చు అయినాయి. వారు పి.డబ్ల్యు. స్కీమ్స్ అన్నారు కాబట్టి రూ. 31 కోట్లు ఖర్చయ్యిందన్నాను. ఇదేకాక సబ్‌మెర్సిబుల్ స్కీమ్సుకు అదనంగా ఖర్చయ్యింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎంత ఖర్చయినా రూ. 40 లేక 45 కోట్లు కంటే ఎక్కువ కాలేదు. దాని ప్రకారం చూసినా యింకా 2 వంతుల పైన ఖర్చు కావాల్సి ఉంది. ఇంకా మూడు మాసాలే వ్యవధి వుంది. ఇంజనీర్లను ప్రజలవద్దకు పరిపాలనలో నోడల్ ఆఫీసర్స్ పేరు మీద వేస్తే దాదాపు పని ఆగిపోయింది. కాబట్టి ప్రజలవద్దకు పరిపాలనలో ఇంజనీర్లను నోడల్ ఆఫీసర్లుగా పెట్టకుండా మంచినీళ్ల పని మీద పెట్టడానికి ఆదేశాలు యిస్తారా?

ఇక రెండవది, నల్గొండ జిల్లాలో నెదర్లాండు స్కీము క్రింద 500 గ్రామాలకు ఫ్లోరిన్ తొలగించి మంచినీళ్లు యిస్తామన్నారు. నాకు యిది మూడవ టెరమ్. అప్పట్లో కరణం రామచంద్రరావుగారు మీ జిల్లాకు వస్తోందన్నారు. మధ్య మళ్లీ మరో ప్రభుత్వం 5 ఏళ్లు గడిపింది. మళ్లీ మీరొచ్చి ఏడాదయింది. మా ఫ్లోరిన్ మాత్రం మా దగ్గరే మిగిలిపోయింది. అందుకని, నేనడిగేది, నెదర్లాండు స్కీము ఎప్పుడు ప్రారంభమవుతుంది? 500 గ్రామాలవారు ఈ నీళ్లు తాగుతున్నారు. మేమెప్పుడు మంచినీళ్లు తాగేము? దయచేసి చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:– పెద్దలు రాఘవరెడ్డిగారు చెప్పారు ఆందోళన చెందుతున్నామని. ఇది వాస్తవం. ఎన్.ఏ.పి. పథకం క్రింద రూ. 250కోట్లు నల్గొండ జిల్లాకు మంజూరు చేయడం, అది యింతవరకూ ప్రారంభం కాకపోవడం వాస్తవం. మొదటి దశలో 353 గ్రామాలకు నెదర్లాండు ప్రభుత్వం క్లియరెన్సు యివ్వాల్సి వుంది. త్వరలోనే ఆ క్లియరెన్సు వస్తుందని ఆశిస్తున్నాం. అది రాగానే ప్రారంభిస్తామని మనవి చేస్తున్నాను. అది రాకుండా, రేపే ప్రారంభం చేస్తామని ఈ పరిస్థితులో చెప్పలేదు. At the same time we are pursuing with the Netherland's Government by deploying special teams to get it cleared at an early stage. త్వరలోనే పని మొదలుపెడతామని మాత్రం యీ దశలో ఏమీ యిస్తున్నాను మేము ప్రొటెక్టివ్ వాటర్ స్కీముకు డబ్బు ఖర్చుపెట్టడం జరిగింది. అదే కాకుండా ఫ్లోరిన్ కంటెంట్ వున్న చోట్ల రూ. 55 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది అంటే ఈ సంవత్సరం మొత్తం రూ 91 కోట్లు డ్రింకింగ్ వాటర్ మీద ఖర్చు చేయడం జరిగింది తదుపరి, రాఘవరెడ్డిగారు ఒక సూచన చేసి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు అది మంచి సూచన, చాలా సంతోషం మా డిపార్టుమెంటుకు సంబంధించి అధికారులు చేపట్టాల్సిన కార్యక్రమం గురించి చెప్పారు. రాబోయే వేసవి కాలానికి యిప్పటినుంచే కాన్‌సెంట్రేషన్ చేయాల్సిన అవసరం వుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి,

రిక్వెస్టు చేస్తాం ప్రజలవద్దకు పాలనలో నోడల్ ఆఫీసర్లుగా ఇంజనీర్లను వేయకుండా, వారిని తప్పించడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను

శ్రీ పి కేశవ్ (ఉరవకొండ):– అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం రూ 30 కోట్లు అనంతపురం జిల్లాలో ఖర్చుపెట్టాల్సిందిగా కేటాయించిందన్నారు· దానిని కదిరి ప్రాంతంలో ఖర్చుపెట్టడం జరిగిందని పదేపదే సభలో చెప్పడం జరిగింది ఆ కేటాయించిన మొత్తం ఒక్క కదిరి ప్రాంతానికేనా లేక మొత్తం అనంతపురం జిల్లాకు కేటాయించారా తెలియచేయాలని కోరుతున్నాను·

శ్రీ కె విద్యాధరరావు:– అధ్యక్షా, సత్యసాయి ట్రస్టు వారు కొంత ప్రాంతానికి ఖర్చు పడతామని అన్నారు మిగిలిన ప్రాంతం ఏదయితే ఉన్నదో దానికి ఈ కేటాయించిన మొత్తాన్ని ఖర్చు చేయడం జరుగుతుంది అంతేకాని మొత్తం అనంతపురం జిల్లాకు కాదు·

శ్రీ ఎం టి· చౌహాన్ (దేవరకొండ):– అధ్యక్షా, అధ్యక్షా, ··

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, అధ్యక్షా,·

Mr. Speaker.- Let all Members ask first. This question has already taken one hour. one supplementary by one person only.

శ్రీ కె· సుబ్బారాయుడు (నరసాపురం):– అధ్యక్షా, ఈ రక్షిత మంచినీటి పథకాలు కరెక్టుగా అమలుజరపడానికి చెరువులు రిపేరు చేయాల్సిన అవసరం వుంది· ముఖ్యంగా మా కోస్తా ప్రాంతంలో మొన్న వచ్చిన భారీ వర్షాల కారణంగా చెరువులన్నీ పూడుకుపోయాయి· వాటివల్ల ఈ రక్షిత మంచి నీటి పథకాలకు సరిగ్గా నీరు యుటిలైజ్ కావడం లేదు· కాబట్టి మా నియోజకవర్గంలో చెరువుల పూడిక తీయడానికి నిధులు మంజూరుచేయాలని కోరుతున్నాను· గతంలో వరల్డు బ్యాంకు వారు యిచ్చిన రూ· 2 కోట్లతో ఒక రక్షిత మంచి నీటి పథకాన్ని ఏర్పాటుచేశారు· అప్పటి బ్యాలెన్సు వర్కులు కొద్దిగా వున్నాయి· వాటిని కూడా పూర్తిచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను· ఇప్పుడు చిన్న చిన్న గ్రామాలకు రక్షిత మంచినీటి పథకాలు రావడం, పంచాయతీలలో నిధులు లేని కారణంగా అవి సరిగ్గా అమలుజరగకపోవడం అవుతోంది· కాబట్టి కాంప్రెహెన్సివ్‌గా స్కీమ్సు చేపట్టి ప్రభుత్వపరంగా వాటిని మెయిన్‌టెయిన్ చేయడానికి చర్యలు తీసుకుంటుందా?

శ్రీ పి నాగేశ్వరరావు:– సార్ ఒక గంట అయినప్పటికీ యిది తేలేట్లు లేదు

Mr. Speaker:- Last supplementary by Mr. Sivaram.

(Interruptions)

I have already permitted. The entire question hour as taken by this man. Please take your seat.

Sri Vanka Satyanarayana:- Sir, Point of Order.

Mr. Speaker:- There will not be Point of Order during question hour. I have called Mr. Gade Venkat Reddy to speak.

Sri Gade Venkat Reddy:- Sir, let me say. My name is included in the list. I am not disputing that. But the previous practice which you were adopting in the House has been completely deviated now. Alright, it is left to the convenience and discretion of the Hon'ble Speaker. I am not objecting it.

Mr. Speaker:- How?

Sri Gade Venkat Reddy:- Sir, Previously, you used to allow every one whoever was in the list. But, now despite our names being in the list, you are permitting Members from the other parties to raise the questions. Some kind of common procedure should be adopted and that procedure should not be deviated.

Mr. Speaker:- I am not deviating. Suppose, one party has given 50 names. Is it possible for me to allow everybody to speak on the same question? At the very outset, I have already asked three Members to speak from this group.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అందరికీ అవకాశం యివ్వాలి. నేను దానికి అభ్యంతరం చెప్పేవాడిని కాను. కాని యిదివరలో పేరున్న వారందరికీ ఛాన్సు యిచ్చి తర్వాతి వాళ్లకు అవకాశం యిచ్చేవారు.

Mr. Speaker:- That is why, I have asked three Members first.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అది మంచి పద్ధతి. నాది ఒక ప్రశ్న. ఎన్ని స్కీమ్సు రాష్ట్రంలో అమలులో వున్నాయి? ఎన్ని, ఎక్కడ డిఫంక్టు అయ్యాయి? నాకు తెలిసినంత వరకూ రాజీవ్‌గాంధీ టెక్నలాజికల్ మిషన్ ద్వారా యిటువంటి డీఫంక్టు అయినచోట ఎక్కడైతే ఇన్‌కంప్లీట్‌గా వున్నాయో వాటికి దాదాపు రూ. 26 కోట్లు మంజూరైన మాట వాస్తవమా?

11·00 ఉ· రెండవది మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించినంతవరకు గ్రామపంచాయతీలకు డబ్బు లేదు· చాలా గ్రామపంచాయతీలు మెయిన్‌టెయిన్ చేయనందున, డీఫంక్ట్ అయిన వాటిమీద కాన్‌సన్‌ట్రేట్ చేసి ఈ స్కీము అమలుపరచడానికి ప్రయత్నం చేస్తారా? మూడవది ఇందాక వెంకటేశ్వరరావుగారికి సమాధానం చెబుతూ 1990–91లో మా గవర్నమెంట్ ఒక జీ·వో· ఇష్యూచేసింది అని చెప్పారు· ప్రభుత్వం ఉంది ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం మీద అవాకులు చెవాకులు వేయడానికి కాదు· అసలు ఈ స్కీము····

(అంతరాయం)

Let me complete the question. There is a common procedure that is adopted everywhere. Are you relaxing the G.O. or is that order still in force? అది కూడా మీ గవర్నమెంట్‌లో ఉంది· తెలుగుదేశం, కాంగ్రెస్ అని కాకుండా అది కామన్ ప్రొసీజర్·

(అంతరాయం)

ఇంకొక మాట కూడా మనవిచేస్తున్నాను· క్వశ్చన్ వేస్తున్నప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే హౌస్ నడవదు· కాబట్టిముందు హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టాలి·

శ్రీ సి· జనార్ధన్‌రెడ్డి:– ఇది అసెంబ్లీనా? దయచేసి హౌస్‌ను ఆర్డర్‌లోకి తేవాలని కోరుతున్నాను·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, గాదె వెంకటరెడ్డిగారు, వారు చేసిన పొరబాటుకు సంబంధించినంతవరకు కామన్ ప్రాక్టీస్ అని సమర్థించుకొంటుంటే, చచ్చిన పామును పదే పదే కొట్టడం భావ్యంకాదని ఊరుకోవలసి వస్తున్నది·

శ్రీ సి· జనార్ధన్‌రెడ్డి:– మీ అసమర్థతవలన ఆ జీ·ఓ· ఇంప్లిమెంట్ చేయలేదు·

(అంతరాయం)

అధ్యక్షా, ఇప్పటికి ఒక గంట అయింది· మినిస్టరుగారి వద్దనుండి జవాబు రావడం లేదు· ఇది మినిష్టరుగారి అసమర్థతకు నిదర్శనం·

శ్రీ కె· విద్యాధరరావు:– నేను సూటిగా సమాధానం చెబుతున్నాను· మొదలుపెట్టిన స్కీములు ఏదయితే నిలుపుదల చేయమని ఆదేశాలు ఉన్నాయో, అవి ఈ ప్రభుత్వం ఇవ్వ లేదు· కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చారు· నేను ఇది రాజకీయం చేయడం లేదు· జనార్ధన్‌రెడ్డిగారు అడిగిన మాటకు సమాధానంగా నేను చెప్పేది ఏమిటంటే, ఇందాక వెంకటేశ్వరరావుగారు అడిగినదానికి విధిలేక సమాధానం చెప్పవలసి వచ్చింది·

ఇప్పుడు వెంకటరెడ్డిగారు అడిగారు. డీఫంక్ట్ స్కీమ్స్ ఎన్నివున్నాయి అని అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను. డ్రౌట్ ఫండ్స్ ద్వారాగానీ, ఎడిషనల్ స్కీమ్స్‌ద్వారా గానీ 725 డీఫంక్ట్ స్కీములను రివైవ్ చేయడం జరిగింది. ఇవి కాక 11,563 స్కీమ్స్ కొత్తవి మంజూరు అయినాయి. ఇందులో 2712 కంప్లీట్ చేశారు. 8850 స్కీములు పెండింగ్‌లో వున్నాయి. ఇక పంచాయతీలకు మెయిన్‌టెనెన్స్ లేదు. చేయడానికి నిధులు లేవు అన్నారు. నేను దీనిని గురించి ఇదివరకే మనవిచేశాను. సిటీలలో మెట్రోవాటర్ వర్క్స్ లాగా 'రూరల్ వాటర్ డెవలప్‌మెంట్ బోర్డు' అని ఒక....

(అంతరాయం)

జనార్ధన్‌రెడ్డిగారికి వినడానికి ఓపికలేకపోతే ఎలా? వారు అలజడి చేసినంతమాత్రాన వాస్తవాలు మారవు. ప్రజలు వున్నారు. తొందరపడకండి. మెట్రో వాటర్‌లాగా 'ప్రొటెక్టెడ్ రూరల్ వాటర్ డెవలప్‌మెంట్ బోర్డు'ను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తున్నారు.

సుబ్బారాయుడుగారు డెల్టా ప్రాంతాల గురించి అడిగిన దానికి సమాధానంగా మొట్ట మొదటిసారిగా, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో ఈ ప్రభుత్వం 4 కోట్ల 51 లక్షల 323 రూపాయలు చెరువుల మరమ్మత్తులకు విడుదల చేసింది. నీరు పూర్తిగా పసరు ఎక్కి పోయి, త్రాగడానికి వీలులేని పరిస్థితి ఉన్న ఈ చెరువులకు పూడికలు తీయడానికి, అవుట్ లెట్ చేయడానికి ఈ డబ్బు రిలీజ్ చేసింది. ఇంకా కొన్ని విషయాలు కూడా వారు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. వాటిని కూడా మార్చి తరువాత సెకండ్ ఫేజ్ క్రింద అమలుచేయడానికి ప్రయత్నిస్తున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి – ఈ క్వశ్చన్‌ను మేము ప్రొటెస్ట్ చేస్తున్నాము.

(Interruptions)

Mr. Speaker:- I am not allowing anybody. What is your protest?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి.– అధ్యక్షా, ఈ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీమ్ చాలా ముఖ్యమయింది. దీనిపైన మంత్రిగారివద్దనుండి సరైన సమాధానం రావడం లేదు.

(అంతరాయం)

1995-96 లో సెంట్రల్ గవర్నమెంట్ ఎంత ఎమవుంట్ రిలీజ్ చేసింది అంటే 60 కోట్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చుపెట్టింది అంటే చెప్పలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. మేము అడిగింది ఏమిటంటే ప్రభుత్వం తీసుకున్న ఈ స్కీమ్సులో ఎన్ని

ఇన్‌కంప్లీట్ ఉన్నాయి అంటే చెప్పలేదు· వాటిని ఈ ప్రభుత్వం చేపట్టడం లేదు· మా ప్రభుత్వం వున్నప్పుడు ఉన్న పనులు కంప్లీట్ చేసిన తరువాత కొత్తపనులు తీసుకోవాలి అనే ఉద్దేశ్యంతో చెప్పాము· పాతపనులు చేయకుండా కొత్తపనులు తీసుకుంటే ఎట్లా? దీనికి మంత్రిగారి వద్దనుండి సమాధానం రాలేదు· కొత్త కొత్త స్కీముల పేరుచెప్పి, సమీక్షల పేరుచెప్పి ఈ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు·

(అంతరాయం)

పెట్టుబడి లేని ప్రచారం చేసుకుంటున్నారు· ప్రజలు మంచినీరు లేక ఎంతో బాధపడుతున్నారు· ఎన్నో గ్రామాలలో నీరులేక నానా ఇబ్బందులు పడుతున్నారు· ప్రభుత్వాన్ని అడిగినా సరైన సమాధానం రావడం లేదు· గ్రామాలలో ప్రజలు మంచినీటికి తహతహలాడుతున్నారు· ఈ ప్రశ్నకు సమాధానం రానందుకు ప్రొటెస్టు చేస్తూ, వాకౌట్ చేస్తున్నాము·

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీ దృష్టికి తెచ్చే విషయం ఏమిటంటే, ఎన్నో సమావేశాలకు వచ్చాను కానీ ఇటువంటి రోజు ఎప్పుడూ చూడలేదు· ఒక గంటనుండి అందరూ మాట్లాడుతున్నారు కానీ, సమాధానం ఏమిటో తెలియని పరిస్థితి ఉంది· హౌస్ ఆర్డర్‌లో లేదు·· నల్లబట్టలు కట్టుకొన్నవారు తప్ప అందరూ మాట్లాడుతున్నారు· రక్షిత మంచినీటి పథకం క్రింద ఉన్న కుళాయిల వద్ద నీటికోసం వచ్చే మహిళల దురవస్థ గురించి ఆలోచించండి· అక్కడ ఎంత అల్లరి అవుతుందో ఇక్కడ అంతకంటే ఎక్కువ అల్లరి అవుతోంది· కాంగ్రెస్‌పార్టీ వారు ఎందుకు వాకౌట్ చేశారో తెలియని పరిస్థితి ఉంది· అసలు సమాధానం రప్పించుకొని, రాష్ట్రంలో వున్న పేదప్రజానీకం ప్రయోజనాల కోసం సరైన సమాధానం ఇవ్వండి· సత్యసాయిబాబాగారు ఈ స్కీమ్‌కు 1 కోటి రూపాయలు ఇచ్చారు· సంతోషం· వారికి ఈ సభాముఖంగా ధన్యవాదాలు ~~తెలియచేస్తున్నాను~~ ~~రాష్ట్ర~~
11·10 ఉ· వ్యాప్తంగా మారుమూల ప్రాంతాలను గుర్తించి అదనంగా డబ్బులు ఇచ్చేటట్లు మీరు ప్రయత్నం చేయండని నేను మనవిచేస్తున్నాను·

(శ్రీ కె· విద్యాధరరావు లేచి నిలుచుని మాట్లాడడానికి ప్రయత్నించారు)

Mr. Speaker:- They have not made any allegation.

Sri K. Vidyadhara Rao:- He made an allegation inspite of my answers. ఆయనకు నేను క్యాటగిరికల్‌గా చెప్పాను· కేంద్ర ప్రభుత్వం రూ· 60·00 కోట్లు విడుదల చేసినా, ఈ ప్రభుత్వం డబ్బు ఖర్చు పెట్టలేదని చెప్పాను· నేను స్పష్టంగా చెప్పాను· రూ· 36·00 కోట్లు ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి ప్రాజెక్టు క్రింద, ఒ·హెచ్·ఎస్·ఆర్· కొరకన్నె మేము ఖర్చు పెట్టాము· సబ్‌మెర్షన్ ప్రాజక్టుల క్రింద

రూ. 55.00 కోట్లు ఖర్చు పెట్టాము. ఇప్పటికి మేము రూ. 91.00 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని చెప్పాను. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రూ. 60.00 కోట్లు ఇచ్చింది. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ క్రింద రూ. 30.00కోట్లు ఇచ్చింది. తరువాత 2వ ఇన్‌స్టాల్ మెంట్ క్రింద రూ. 30.00 కోట్లు ఇచ్చింది. ఎక్కడైతే స్కీములు మంజూరు అయి, పనులు స్టార్ట్ చేయలేదో, వాటిని ఆపుచేయమని స్పష్టంగా అన్ని జిల్లాలకు ఆదేశాలు ఇచ్చారు. క్రొత్త స్కీములు స్టార్ట్ చేయడానికి వీలులేదని చెప్పారు. జనార్ధన్‌రెడ్డిగారు మరిచిపోయారేమో? రోశయ్యగారు సమాధానం చెప్పారు. పాప్యులేషన్ గ్రోత్, ఆంధ్ర రాష్ట్రంలో భారతదేశ నేషనల్ యావరేజ్ కంటె కూడా ఎక్కువగా ఉందని రోశయ్యగారు ఫైనాన్స్ మినిస్టర్‌గా వున్నపుడు సమాధానం చెప్పారు. పాప్యులేషన్ పెరుగుతున్నప్పటికీ, క్రొత్త హాబిటేషన్స్ వస్తున్నప్పటికీ కూడా క్రొత్త స్కీములు స్టార్ట్ చేయడానికి వీలులేదనే దౌర్భాగ్యమైన ఆర్డర్స్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది కాని, తెలుగుదేశం ప్రభుత్వం కాదు. అన్ కవర్డ్ విలేజెస్ కాని, పార్ట్‌లీ కవర్డ్ విలేజెస్ కానీ, ఎక్కడైతే క్రొత్త హాబి టేషన్స్ ఉన్నాయో అక్కడ స్కీములను తెలుగుదేశం ప్రభుత్వం ఈనాడు టేకప్ చేసిందని మనవిచేస్తున్నాను.

## మెదక్ జిల్లాలో గృహనిర్మాణ పథకమునందు నిధుల దుర్వినియోగం

12–

*1354–(ఆర్)– సర్వశ్రీ సి. ముత్యంరెడ్డి (దోమాట్), ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి):– గృహనిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ జిల్లాలో గృహనిర్మాణ సంస్థ జరిపిన ఇండ్ల నిర్మాణంలో నిధుల దుర్వినియోగం జరిగిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఏ ఏ మండలాలలో ఎంతెంత మొత్తాల దుర్వినియోగం జరిగినది,

(ఇ) దానికి బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్యఏమి?

గృహనిర్మాణ శాఖామాత్యులు (శ్రీ కె. జయరాం).– (అ) అవునండి. జిల్లాలో రూ. 10,31,151.75 ల మొత్తం వ్యయంతో గృహాల నిర్మాణం నిమిత్తం ఆ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లకు విడుదల చేసిన నగదు రూపేణా లేదా వస్తు రూపేణా నిధులు దుర్వినియోగం జరిగినట్లు కొన్ని కేసులు ఆరోపించబడ్డాయి.

(ఆ) 1. జహీరాబాద్ విభాగంలోని మండలాలు:

| | | రూపాయలు |
|---|---|---|
| 1. | న్యాల్‌కల్ | – 2,91,660/– |
| 2. | రాయికోట | – 1,37,312/– |

రూపాయలు

3. జారనంగం - 10,000/-
4. కోహీర్ - 2,45,930/-
5. జహీరాబాద్ - 1,87,753/-

శ్రీ రణధీర్‌రెడ్డిని సస్పెండ్ చేయడం జరిగింది. కోర్టు ఆర్డర్స్ వల్ల ఆయనను రీ-ఇన్‌స్టేట్ చేయడం జరిగింది. కోర్టు డీనోవా ఎంక్వైరీ చేయమని ఆదేశించడం జరిగింది. ఎంక్వరీ జరుగుతోంది.

II. సిద్దిపేట విభాగంలోని మండలాలు:

రూపాయలు

1. సిద్దిపేట - 35,225/-
~~2. చిన్నకోడూరు - 39,590/-~~
3. కొండపాక - 58,141/-

రూపాయలు

III. దుబ్బాక విభాగం 15,000/-

IV. పటాన్ చెరు విభాగం 10,540.75

సిద్దిపేట మండలంలో నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కేసులు పెట్టడం, సస్పెండ్ చేయడం జరిగింది. కలెక్టర్ ఆర్డర్స్‌పైన రీఇన్‌స్టేట్ చేశారు. ఎంక్వైరీ జరుగుతోంది.

పటాన్‌చెరు విభాగంలో వేణుగోపాలరావు, ఎ.ఇ.ని సస్పెండ్ చేయడం జరిగింది. సస్పెన్షన్ కొనసాగుతోంది. ఎంక్వైరీ ప్రోగ్రెస్‌లో ఉంది.

(ఇ) నిధుల దుర్వినియోగానికి బాధ్యులైన సంబంధిత వ్యక్తులను సస్పెన్షన్‌లో ఉండడం జరిగింది. విచారణలు వివిధ దశలలో కొనసాగుతున్నాయి.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- అధ్యక్షా, మీరు మంచి పని చేశారు. ఇ.టి.వి.లలో అందరమూ రావాలని, మనం అందరం మాట్లాడాలనే ఉద్దేశ్యంతోనే ఇ.టి.వి. పెట్టారు.

దయచేసి ఆ ఇ.టీ.వీ.నీ తీసెయ్యండి. వారు బాగా మాట్లాడడానికి అవకాశం ఉంది. జనార్ధన్‌రెడ్డిగారికి మరీ మరీ అవకాశం ఇస్తే మేము సభలోకి రాము.

(అంతరాయం)

శ్రీ పి. జనర్ధాన్‌రెడ్డి:-మీకు ధైర్యం ఉంటే, ఇ.టీ.వీ. తీసెయ్యండి. మిమ్మల్ని చూపించాలని, ముఖ్యమంత్రిని చూపించాలనే ఇది పెట్టారు.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- నువ్వేమిటయ్యా ఎవరినీ మాట్లాడనివ్వవు? నువ్వు ఇ.టీ.వీ.లో కనపడాలనే ఇదంతా చేస్తున్నావు. ఎవరినీ మాట్లాడనివ్వవెందుకు? అందుకే ఇది తీసివేయాలని చెబుతున్నాను.

Mr. Speaker:- Please come to the point.

శ్రీ సి. ముత్యంరెడ్డి:- అధ్యక్షా, ఇది గత ప్రభుత్వంలో జరిగింది. మంత్రిగారు సరియైన సమాధానం ఇవ్వడం జరగలేదు. వారు డిపార్టుమెంటు వారిచేత ఎంక్వైరీ చేయిస్తున్నామని అన్నారు. కోట్ల రూపాయలలో దుర్వినియోగం జరిగితే, లక్షల రూపాయలలో చూపించడం జరిగింది. దళిత, పీడిత వర్గాలకు గృహనిర్మాణం చేపడితే, కంచే చేను మేసినట్లు అధికారులే దుర్వినియోగం చేయడం జరిగింది. వేరే డిపార్టుమెంటుతో రీ-ఎంక్వైరీ చేయిస్తారా? సస్పెన్షను చేసినప్పటికీ, అధికారులు కోర్టు స్టేలతో ఉద్యోగాలు చేయడం జరుగుతుంది. మరి ప్రజల యొక్క పోయిన డబ్బును వసూలుచేయడానికి చర్యలు తీసుకుంటున్నారా? ఎంక్వైరీ చేయిస్తారా? వేరే డిపార్టుమెంటు చేత ఎంక్వైరీ చేయించి, నిధులు దుర్వినియోగం చేయకుండా తగిన చర్యలు తీసుకుని, రాష్ట్రంలో ఉండే దళిత, పీడిత వర్గాల ప్రజలకు గృహనిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటారా? బెనిఫిషియరీ పేరు కూడా లేకుండా డబ్బులు డ్రా చేయడం జరిగింది. దుర్వినియోగం కోట్లలో ఉంటే, లక్షలలో చూపించడం జరిగింది. కనుక వేరే డిపార్టుమెంటుతో ఎంక్వైరీ చేయించండి. అధికారులు కొందరినే సస్పెండ్ చేయడం జరిగింది. బాధ్యులైన అందరు అధికారులను సస్పెండు చేసి, వారిదగ్గరనుంచి నిధులను రికవర్‌చేయడానికి చర్యలు మీరు తీసుకుంటారా? అని నేను గౌరవ మంత్రిగారిని మీద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. జయరాం:- అధ్యక్షా, నేను ముందుగానే చెప్పడం జరిగింది. ఎంక్వైరీలు వివిధ దశలలో వున్నాయి. ఎంక్వైరీ రిపోర్టులు వచ్చిన తరువాత వాటినిబట్టి, సభ్యుల సూచనలు దృష్టిలో ఉంచుకుని తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- I will allow only two supplementaries. We have spent lot of time on the first question.

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, రూ·12·00 లక్షలు దుర్వినియోగం చేయడం జరిగింది· కాని అక్కడ గృహాలులేవు· డబ్బులు మాత్రం మింగేసారు· హౌస్ కమిటీ వేయడానికి మీరు సిద్ధంగా వున్నారా? వెంటనే సి·బి·సి·ఐ·డి· చేత ఎంక్వైరీ చేయించి, అవినీతి పరులను జైలులో పెట్టడానికి చర్యలు తీసుకుంటారా? అక్కడ గృహ నిర్మాణమే లేకుండా రూ· 13·00 లక్షలు కాజేశారు· ఇది చాలా తీవ్రమైన విషయం· కాబట్టి హౌస్ కమిటీ వేయడానికి ఒప్పుకోండి, సి·బి·సి·ఐ·డి· చేత విచారణ చేయించడానికి ఒప్పుకోండి· వారిని అరెస్టుచేసి జైలులో పెట్టించడానికి ఏమి చర్యలుతీసుకుంటారో చెప్పండి·

శ్రీ కె· జయరాం:- అధ్యక్షా, మిస్-ఎప్రాప్రియేషన్ చేయడం జరిగిందని నేను ఒప్పుకోవడం జరిగింది· ఎక్కడెక్కడ జరిగిందో ఆ డీటైల్స్ కూడా ఇవ్వడం జరిగింది· హౌస్ కమిటీ వేసినా బైటకు వచ్చేది ఇంతే· హౌస్ కమిటీ వేయడంవల్ల ఎంత ఉపయోగం ఉంటుంది అనేది·····

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:-ఆ గ్రామాలలోకి వెళ్లి గృహాలు నిర్మాణం చేశారా లేదా అని చూడడానికి అవకాశం ఉంటుందా? అసలు గృహాలే లేకపోతే ఎట్లా?

(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ కె· జయరాం:- విఠల్‌రెడ్డిగారూ, నన్ను చెప్పనివ్వండి· నాకు ఇచ్చిన సమాచారం ప్రకారం, ఈ 4, 5 కేసులలో···· ఒక్కచోట హౌస్ శాంక్షన్ కాకముందే సిమెంటు ఇవ్వడం జరిగిందని తెలిసింది· దుబ్బాక మండలంలో రూ· 15,000/- విలువైన సిమెంటు ఇవ్వడం జరిగింది· వేరే చోట్ల ఇటువంటివి నా దృష్టికి రాలేదు· మిగతా వివరాలన్నీ నేను చెప్పడం జరిగింది· కాబట్టి ప్రకారం వారిమైన మేము చర్యలు తీసుకోవడం జరుగుతోంది· కోర్టు స్టే ఆర్డర్స్ ఇచ్చినందువల్ల వారిమైన చర్యలు తీసుకోవడానికి ముందుకు వెళ్లడానికి వీలులేని పరిస్థితి ఉన్నది· విషయం కోర్టు ముందు ఉన్నపుడు హౌస్ కమిటీ వేసినా, ఇంకొకటి వేసినా, చర్యతీసుకోవడానికి వీలులేదని సభ్యులందరికీ కూడా తెలుసు· ఎంక్వైరీలు అయిన తరువాత, కోర్టు ఇచ్చిన స్టేలు వెకేట్ అయిన తరువాత తప్పకుండా వారిమైన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను·

11·20 ఉ· శ్రీ ఆర్· చంద్రశేఖర్‌రెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, ఈ బలహీనవర్గాల గృహ నిర్మాణ విషయానికి సంబంధించి 90 శాతం లబ్ధిదారులు నిరక్షరాస్యులు· వీరిని ఆధారం చేసుకొని ఊళ్లలో ఉండే పైరవీకారులు, క్రింది స్థాయిలో ఉన్న కొంతమంది అధికారులు లబ్ధిదారులకు డబ్బు ముట్టినట్లుగా వేలిముద్రలు తీసుకుంటున్నారు· కాని అసలు డబ్బు ముట్టడం లేదు· కాబట్టి దీనికి నేను ఒక సూచనను ఇవ్వదలచాను· టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి సంబంధిత సూపర్‌వైజర్‌కి అంటే ఎవరికయితే ఈ బాధ్యతను అప్ప చెపుతారో వారి మీద అకౌంటబిలిటీ ఫిక్స్ చేయాలి· పూర్తిగా ఆయనకు ఇచ్చిన ఇళ్లు పూర్తి అయిన తరువాతనే ఫర్‌దర్‌గా ఆయనకు వర్క్ ఎన్‌ట్రస్ట్ చేయాలి· స్ట్రింజెంట్ యాక్షన్ వారి మీద పెడితేనే తప్ప ఈ బలహీనవర్గాల గృహనిర్మాణ కార్యక్రమం విజయవంతం కాదు·

చాలామంది లబ్ధిదారులు నిరక్షరాస్యతవల్ల మోసపోతున్నారు రికార్డు ప్రకారం చూస్తే ఇళ్ళు పూర్తి అవుతున్నాయి. కాని ప్రాక్టికల్‌గా చూస్తే అవన్నీ బేస్‌మెంట్ లెవెల్‌లోనే ఆగి పోతున్నాయి. మధ్యవర్తులు దోచుకుంటున్నారు. కావున టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ ఫిక్స్ చేయాలి, వారికి అకౌంటబిలిటీ అనేది ఉండాలని తమద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రశ్న సంగతి ఏమిటి? 13 లక్షల రూపాయలు కాజేయడం జరిగింది....

శ్రీ ఎన్. ఆంజనేయులు:- అధ్యక్షా, కోట్లాది రూపాయలు దుర్వినియోగం 10 మండలాలలో జరిగితే ఒకేఒక అసిస్టెంట్ ఇంజనీర్‌ను సస్పెండ్ చేశారు. మిగతా ఇద్దరిని రీ-ఇన్‌స్టేట్ చేయడం జరుగుతుందని చెబుతున్నారు. ఈ విధంగా ఒకసారి నేరం చేసినవారు డిపార్ట్‌మెంట్‌లో ఉంటే ఎంక్వయిరీ జరగదు. కాబట్టి వారిని మళ్ళీ సస్పెండ్ చేయమనండి. బాధ్యులయిన వారి మీద చీటింగ్ కేసు పెట్టి ప్రాసిక్యూట్ చేయాలని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- కనీసం సి.బి.సి.ఐ.డి. విచారణ అయినా చేయించమనండి. వారిమీద చర్యలు తీసుకోమనండి.

శ్రీ కె. జయరాం:- కొంతమంది మీద ఎంక్వయిరీ పూర్తి అయ్యింది. నలుగురిని సస్పెండ్ చేయడం జరిగింది. కోర్టు ఆర్డర్ ద్వారా వారిని రీ-ఇన్‌స్టేట్ చేయడం జరిగింది. కోర్టులో ఇంకా కేసులు పెండింగులో ఉన్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సస్పెండ్ చేయడానికి పెండింగ్ ఉండదు.

శ్రీ కె. జయరాం:- హైకోర్టులో రిట్ వేసి స్టే ఆర్డర్స్ తెచ్చారు.

(అంతరాయం)

ఎంక్వయిరీ రిపోర్టు వచ్చిన తరువాత దాని సీరియస్‌నెస్‌బట్టి విఠల్‌రెడ్డిగారు చెప్పిన సలహాను తప్పకుండా అమలుపరచడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీకి ఒప్పుకున్నారా?

శ్రీ కె. జయరాం:– ఒప్పుకోవడం లేదు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హౌజ్ కమిటీకి గాని, సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీకిగాని ఒప్పుకుంటారా?

శ్రీ కె. జయరాం:–ఒక సలహా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం ఎంక్వయిరీ చేస్తున్న అధికారులను మార్చివేసి హైయ్యర్‌గ్రేడ్ అధికారులతో ఎంక్వయిరీ చేయిస్తాము.

శ్రీ డి.కె. భరతసింహారెడ్డి (గద్వాల్):– అధ్యక్షా, గద్వాల్‌కి సంబంధించి నేను కంప్లయింట్ చేశాను.

శ్రీ కె. జయరాం:– వారి జిల్లా గురించి ఏమయినా ఉంటే నాకు ఇవ్వమనండి. తరువాత చూస్తాము. కాని ఇప్పుడు చెప్పబోయేది మెదక్ జిల్లాకు సంబంధించినది.

శ్రీ పి. రామస్వామి:– దుర్వినియోగం జరిగిందని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. స్టే ఆర్డర్స్ గురించి చెప్పమనండి.

శ్రీ కె. జయరాం:– హైకోర్ట్‌నుండి ఆర్డర్ ఎప్పుడు వస్తుందని చెప్పడం నాకు సాధ్యమయ్యేది కాదు. హైకోర్టునుండి వచ్చిన తరువాత ఎంక్వయిరీ కంటిన్యూ చేయిస్తాము.

(అంతరాయం)

శ్రీ పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):– స్టే ఆర్డర్ ఎప్పుడు వచ్చింది, ఎప్పటివరకు ఉంటుంది, ఆ వివరాలు చెప్పమనండి

(అంతరాయం)

హౌజ్ కమిటీని వేయమనండి.

శ్రీ కె. జయరాం:– ఒక కేసు ఆర్.డి.వో. ఎంక్వయిరీ చేస్తున్నారు. రణధీర్ రెడ్డి కేసుకి సంబంధించి కోర్ట్ ఆర్డర్ వచ్చింది. స్టే తెచ్చారు. వారిని రీ–ఇన్‌స్టేట్ చేయడం జరిగింది.. దానిని జాయింట్ కలెక్టర్ ఎంక్వయిరీ చేస్తున్నారు. ప్రస్తుతం వారు ట్రైనింగ్‌కి వెళ్లారు. ఆయన వచ్చిన తరువాత ఎంక్వయిరీ కంటిన్యూ చేయడం జరుగుతుంది. ప్రదీప్‌కుమార్ కేసు మీద పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో ఎంక్వయిరీ చేయడం జరిగింది. అందులో లొసుగులు ఉన్నాయని రీ–ఎంక్వరీకి ఆర్డర్ చేయడం జరిగింది. ఒక వేళ సభ్యులకు అనుమానం ఉంటే హైయ్యర్‌గ్రేడ్ ఆఫీసర్ చేత ఎంక్వయిరీ చేయించడానికి

ప్రభుత్వానికి ఎటువంటి అనుమానం లేదు. కష్టము కాదు. దుబ్బాక విభాగానికి సంబంధించి రూ. 15,000/– శాంక్షన్‌కాని కాలనీకి సిమెంట్ ఇచ్చారు. కోర్ట్ ఆర్డర్ వచ్చిన తరువాత రికవరీకి ప్రయత్నం చేస్తాము. పటాన్‌చెరువులో ఒక వాహనం సొంత బంధువులది ప్యార్‌కి తీసుకొని దానిని అఫీషియల్ యూజ్‌కి తీసుకున్నామని చెప్పడం జరిగింది. దానిని డిపార్ట్‌మెంట్ వారు నమ్మడం లేదు లాగ్‌బుక్ కూడా లేదు దాని వివరాలు లేవు. ఆ మొత్తం రికవరీ చేయడానికి ఎంతవరకు వీలు ఉంటుందో చూసి దానిని ఎంక్వయిరీ చేయడం జరుగుతుంది. ప్రభుత్వానికి అటువంటి వారిని రక్షించవలసిన అవసరం లేదు ఉన్న సమాచారం అంతా సభముందు పెట్టడం జరిగింది. సభ్యులు చెప్పినట్లుగా ఏదయినా సభా సంఘం అటువంటిది వేసినట్లయితే సబ్–జ్యుడీస్ అవుతుంది కాబట్టి ఎంక్వయిరీ రిపోర్ట్సు వచ్చిన తరువాత దాని సీరియస్‌నెస్‌నిబట్టిఏ విధంగా చర్యతీసుకోవాలో ఆ విధంగా తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

## తెలుపు మరియు గులాబీ రంగు రేషన్ కార్డులు

13–

*1491–సర్వశ్రీ వంకా సత్యనారాయణ, కె, సుబ్బరాజు (విజయవాడ–పడమర), కె. రామకృష్ణ, శ్రీమతి పి. అరుణ (గజపతినగరం), సర్వశ్రీ సి జనార్ధన్‌రెడ్డి, ఎం కోదండరెడ్డి, జె.సి. దివాకరరెడ్డి, కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్), కె.ఆర్. సురేష్‌రెడ్డి, ఇ. ప్రతాపరెడ్డి, సి.కె. జయచంద్రారెడ్డి (చిత్తూరు), ఎం. శశిధర్‌రెడ్డి, సి. రాజశేఖరం (ఉనుకూరు):– పౌరసరఫరాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం జిల్లావారీగా ఎన్ని తెలుపు, గులాబీరంగు కార్డులున్నవి;

(ఆ) అక్రమ కార్డులను రద్దుచేయుటకు, అర్హులైన వారికి కార్డులు మంజూరు చేయుటకు తీసికొన్న చర్యలేవి,

(ఇ) ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేయుటకు ప్రభుత్వం తీసికొనదలచిన చర్యలెవ్వి?

పౌరసరఫరాల శాఖమంత్రి (శ్రీ గొట్టిపాటి హనుమంతరావు):– (అ) కార్డు వివరాలను తెలియచేసే వివరణను జతచేయడమయింది.

(ఆ) చౌకధరల దుకాణాలను తనిఖీ చేయడమవుతున్నది. బోగస్, మరియు నకలీ కార్డులను ఏరివేయడమవుతున్నది. ప్రధాన రిజిస్టరు ప్రతులను, శాసనసభ్యులకు, పార్లమెంటు సభ్యులకు, జిల్లా ప్రజాపరిషత్తు ప్రెసిడెంట్లకు, జిల్లాపరిషత్తు ప్రాదేశిక

నియోజకవర్గం, మండల పరిషత్తు, ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులకు, గ్రామ పంచాయతీ సభ్యులకు, ఆహార సలహా సంఘాల సభ్యులకు సరఫరా చేయడం జరుగుతున్నది· ఆ ప్రతులను చౌకధరల దుకాణాలలో స్పష్టంగా కన్పించే స్థలాల్లోను, సంబంధిత గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులలోకూడా ప్రదర్శించడమవుతున్నది· ఇండ్లను సందర్శించడం ద్వారా పంపిణీ రిజిస్టరులో నమోదులను కూడ సరిచూడడం జరుగుతున్నది· ఈ విధానంలో, రిజిస్టరులో సూచించిన చిరునామాలలో కార్డుదార్లు నివసించనట్లయితే, వారిని గమనించి ఇరుగు పొరుగు వారు ఏమీ చెప్పినట్లయితే తనిఖీ చేసిన తరువాత అట్టి కార్డులను రద్దు చేయడం జరుగుతున్నది·

(ఇ) ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టవంతం చేసేందుకు ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరుగుతున్నది:-

(ఎ) చౌకధరల దుకాణాలకు కేటాయించే నిత్యావసర సరకుల గురించి పత్రికలు, దూరదర్శన్, రేడియోలద్వారా ప్రచారం చేయడం జరుగుతున్నది·

(బి) అధికారులు స్వయంగా చౌకధరలు దుకాణడీలర్లను సందర్శించిన తరువాత మిగిలిన నిల్వలను సేకరించి, వాటిని తరువాత నెల కేటాయింపునుండి తగ్గించడం జరుగుతున్నది·

(సి) పత్రికా విలేఖర్లుకూడా పాల్గొనే విధంగా ఆహార సలహా సంఘం సమావేశాలను నిర్వహించడం జరుగుతున్నది·

(డి) అధికార్లు చౌకధరల దుకాణాలను ఈ క్రింది విధంగా తనిఖీ చేస్తున్నారు:

| అధికారి హోదా | నెలకు తనిఖీ చేయవలసిన కనీస చౌకధరల దుకాణాల సంఖ్య |
|---|---|
| కలెక్టరు | 5 |
| జాయింట్ కలెక్టరు/ప్రధాన రేషనింగ్ అధికారి, హైదరాబాదు· | 7 |
| జిల్లా సరఫరా అధికారి/గ్రెయిన్ పర్చేజింగ్ అధికారి· | 10 |
| రెవిన్యూ డివిజనల్ అధికారి | 10 |
| మండల రెవిన్యూ అధికారి/సహాయ సరఫరా అధికారి· | 10 |

(ఇ) నిఘా విభాగాల అధికార్లచే నిరంతరం తనిఖీ చేయడం జరుగుతున్నది. ఎవ్వైన అక్రమ పద్ధతులను కనుగొన్నట్లయితే, అట్టి చౌకధరల దుకాణ డీలర్లపై చర్యతీసుకోవడం అయింది.

(ఎఫ్) చౌకధరల దుకాణాలను సస్పెండు చేసినప్పుడు లేదా చౌకధరల దుకాణదారులు నిల్వలను తీసుకువెళ్ళనప్పుడు, అవసర వస్తువును, అంతరాయం లేకుండా కార్డుదార్లకు అందజేసేందుకు శాఖపరంగా నిల్వలను తీసుకొని కార్డుదార్లకు అందచేయడం జరుగు తున్నది.

కార్డుల వివరాలు

| వరుస సంఖ్య | జిల్లా | మొత్తం తెల్ల కార్డులు | మొత్తం గులాబీ రంగు కార్డులు | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | శ్రీకాకుళం | 3,93,526 | 92,553 | 4,86,079 |
| 2. | విజయనగరం | 3,71,652 | 82,230 | 4,53,882 |
| 3. | విశాఖపట్నం | 5,15,480 | 2,20,962 | 7,36,450 |
| 4. | తూర్పుగోదావరి | 6,74,576 | 3,40,894 | 10,15,470 |
| 5. | పశ్చిమగోదావరి | 5,78,482 | 2,52,771 | 8,31,253 |
| 6. | కృష్ణా | 5,29,828 | 2,69,322 | 7,99,150 |
| 7. | గుంటూరు | 6,02,039 | 3,08,321 | 9,10,360 |
| 8. | ప్రకాశం | 4,38,603 | 1,76,217 | 6,14,820 |
| 9. | నెల్లూరు | 4,36,725 | 1,41,474 | 5,78,199 |
| 10. | కర్నూలు | 4,41,038 | 1,51,872 | 5,92,910 |
| 11. | అనంతపురం | 5,13,774 | 1,33,583 | 6,47,357 |
| 12. | కడప | 3,77,216 | 88,658 | 4,65,874 |
| 13. | చిత్తూరు | 4,83,314 | 1,88,523 | 6,71,837 |
| 14. | రంగారెడ్డి | 3,67,763 | 1,84,900 | 5,52,663 |
| 15. | హైదరాబాదు | 2,07,944 | 4,35,820 | 6,43,764 |
| 16. | నిజామాబాదు | 2,64,028 | 1,49,464 | 4,13,492 |
| 17. | మెదక్ | 2,85,119 | 1,08,558 | 3,93,677 |
| 18. | మహబూబ్‌నగర్ | 4,39,006 | 1,28,244 | 5,67,250 |
| 19. | నల్గొండ | 3,86,233 | 1,36,682 | 5,22,915 |
| 20. | వరంగల్లు | 4,51,155 | 1,41,455 | 5,92,610 |
| 21. | ఖమ్మం | 3,24,365 | 1,24,667 | 4,49,032 |

| వరుస సంఖ్య | జిల్లా | మొత్తం తెల్ల కార్డులు | మొత్తం గులాబీ రంగు కార్డులు | మొత్తం |
|---|---|---|---|---|
| 22. | కరీంనగర్ | 5,08,953 | 2,98,613 | 8,07,566 |
| 23. | అదిలాబాద్ | 3,35,074 | 92,373 | 4,27,447 |
| | మొత్తం: | 99,25,901 | 42,48,156 | 1,41,057 |

11.30 ఉ. శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, బోగసు కార్డులను రద్దుచేసేందుకు, అర్హులైన వ్యక్తులకు కార్డులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం తీసుకొన్న చర్యలేమి అని అడుగగా, సమాధానం సంతృప్తిగా ఇవ్వలేదు. క్రొత్త కార్డులు ఇస్తామని మంత్రులందరూ తలకొక ప్రకటన చేస్తున్నారు. ప్రజలవద్దకు పాలన కార్యక్రమం తీసుకొన్న తరువాత ఎన్ని దొంగ కార్డులను కనుగొన్నారు? దాని స్థానంలో ఎంతమందికి క్రొత్త కార్డులు ఇచ్చారు? అర్హులైన వారికి కార్డులు ఇవ్వడానికి ఏమైనా ప్రత్యేక స్కీమ్ ఉందా? ఉంటే అది ప్రకటన చేస్తారా? జిల్లాలవారీగా కార్డులు జారీ చేయడంలో చాలా వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. వాటిని స్టడీచేసి తప్పుచేసిన వారిని విచారణ చేసి శిక్షించడానికి సిద్ధంగా వున్నారా? లేరా? ప్రభుత్వం వారు క్రొత్త కార్డుల జారీ విషయంలో ఏమి చేయబోతున్నారు? ఎంతమంది అర్హులని తేలింది? ఎన్ని కార్డులు ఇవ్వ బోతున్నారు? ఈ విషయాలన్నీ వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. హనుమంతరావు:– అధ్యక్షా, గతంలో దాదాపు 8 లక్షల తెల్ల కార్డుల అప్లికేషన్స్ మరియు రెండు లక్షల పింక్ కార్డుల అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజలవద్దకు పాలన కార్యక్రమంలో ఇంకా చాలా కార్డులు కావాలని పిటిషన్స్ అందాయి. వీటి సంఖ్య ఇంకా నిర్ధారణకాలేదు. క్రాస్ వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. మొదట జారీ చేశారా? లేదా? తెలుసుకోవాల్సి ఉంది. త్వరలో లెక్కలు ఫైనలైజ్ చేసి, ఎంతమంది అర్హులైన వారు కోరుతున్నారో తెలుసుకొని, బినామీ మరియు బోగస్ కార్డులను ఏరి వేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. క్రాస్ వెరిఫికేషన్ కంప్లీట్ చేసి అర్హులైన వారందరికీ వీలైనంత త్వరలో క్రొత్త కార్డులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బరాజు:– అధ్యక్షా, తెల్లకార్డులకు సంబంధించి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉంటే ఉండవచ్చు. పింక్ కార్డుల సరఫరా గురించి దరఖాస్తు చేసుకొన్న

వారికోసం ఏ రకమైన చర్యలు గైకొన్నారు? ఈ పింక్ కార్డులు ఇవ్వడానికి ఏ రకమైన ఇబ్బందులు లేవు. వీటి గురించి కొన్ని లక్షల అప్లికేషన్లు పెండింగ్‌లో వున్నాయి. వాటిని జారీచేయడానికి ఏమైనా చర్యలు తీసుకొంటారా? ఈ కార్డులు లేని వారి గురించి కిరోసిన్ మొదలైన నిత్యావసర వస్తువులు సరఫరా చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ డి. హనుమంతరావు:- నెల రోజులలోనే పింక్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెపుతూ రాష్ట్రంలో మొత్తం తెల్ల కార్డులు 99,25,901 ఉన్నాయనీ, గులాబీ రంగు కార్డులు 42,48,156 ఉన్నాయన్నారు. ఈ పింక్ కార్డుపై పామోలీవు ఆయిల్, గోధుమలు తదితర వస్తువులు కేంద్ర ప్రభుత్వం వారు పంపించితే వాటిని అమ్మడం జరుగుతోంది. ఈ మధ్య పార్లమెంటులో శ్రీ అజీత్‌సింగ్‌గారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చక్కెర, పామోలీవు ఆయిల్ తదితర వస్తువులను కేటాయించినా తీసుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో గులాబీరంగు కార్డులుకావాలనీ ప్రజలు కోరుతున్నారు. చక్కెర, గోధుమలు, పామోలీవు ఆయిల్ వగైరా కేంద్ర ప్రభుత్వంనుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోకుండా, రాష్ట్రంలో ఉండే వారికి పింక్ కార్డులను ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందంటే, ప్రభుత్వం ఏ విధంగా నడుస్తోందో, ఎంత అసమర్థతగా ఉందో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. రెండు రూపాయల కిలో బియ్యం కేవలం వైట్ కార్డ్ హోల్డర్స్‌కే కదా ఇచ్చేది. పింక్ కార్డు వారికి కేంద్ర ప్రభుత్వం సరఫరాచేసే వస్తువులను, మీరు ఎందుకు తీసుకోవడం లేదని అడుగుతున్నాను.

శ్రీ డి. హనుమంతరావు:- కేంద్ర ప్రభుత్వంనుంచి మీరు ఎంత ఇప్పిస్తే అంతా మేము తీసుకోవడానికి సిద్ధంగా వున్నాము. 5 లక్షల టన్నులు ఇప్పించండి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. బొంబాయిలో తీసుకోండి అని అంటే ఎవరు తెస్తారు అదే విశాఖ పట్టణంకు తీసుకువచ్చి ఇవ్వండి మేము తీసుకొంటాము.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కేంద్ర ప్రభుత్వం ఇస్తానంటున్న కోటాని ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేని పరిస్థితిలో ఉంది. కేంద్ర మంత్రిగారు పార్లమెంటులో జవాబు ఇచ్చారు. ఆ విషయంలో పేపర్‌లో వచ్చింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కూర్చోండి.

శ్రీ డి. హనుమంతరావు:- అధ్యక్షా, కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ బూటాసింగ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశములో మన రాష్ట్ర పంపిణీ వ్యవస్థ, దేశం మొత్తం పైన (ఎక్కువగా యుటిలైజేషన్‌లో కానియండీ, డిస్ట్రిబ్యూషన్‌లో కానియండీ), మిగతా రాష్ట్రాల కంటే ఆదర్శంగా ఉందని కొనియాడారు. అది మిత్రులకు తెలియదు. దీనిని ఇంకా

అభివృద్ధి చేయడానికి మన వంతు ప్రయత్నం చేద్దాము. బోగస్ కార్డులను ఏరివేసి అర్హులైన వారికి క్రొత్త కార్డులు ఇవ్వడం జరుగుతుంది. కిరోసిన్ లీటరు 3 రూపాయలకు, పక్కెర కిలో 9 రూపాయలుగా ఒక యూనిఫాం రేటుని ఫిక్స్ చేయాలని నిన్న జరిగిన ఒక సమావేశములో ముఖ్యమంత్రిగారు డెసిషన్ తీసుకొన్నారు. అది వచ్చే నెల నుంచి అమలు జరుగుతుంది. ఈ క్రొత్త కార్డుల విషయంలో కూడా క్రాస్ వెరిఫికేషన్ చేసి, బోగస్ కార్డులను ఏరివేసిన తరువాత కార్డులు తప్పకుండా ఇవ్వడం జరుగుతుంది.

11.40 ఉ.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, పాయింటాఫ్ క్లారిఫికేషనండి.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, దయచేసి వినండి. ఇది ప్రధానమైన సమస్యండి. ఇందులో మీరు యిచ్చిన జవాబు చదివి నాకు క్లారిఫికేషను యివ్వమనండి ఇప్పుడు వంకా సత్యనారాయణరావు అడిగిన ప్రశ్న ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రధానమైన సమస్య. దీని వల్ల 1200 కోట్ల రూపాయలు రాష్ట్రానికి నష్టం జరుగుతోంది. మంత్రిగారి సమాధానంలో 99 లక్షలకు పైగా కార్డులు వున్నాయన్నారు. మంత్రిగారు తమ సమాధానం రెండులో 2 లక్షలు ఫేర్ ప్రైస్ షాప్స్ అన్నారు. బోగస్ కార్డులు ఘోస్టు కార్డులు Fairprice shops are being checked and bogus and ghost cards are being weeded out. అంటే దయ్యాలకు కూడా కార్డులు యిచ్చారా? ఒక్కొక్క కార్డుపైన ఐదుగురు ఆరుగురు సభ్యులు వుంటారు. మీరు చెప్పిన ప్రకారం మనం అందరం కూడా పైటు కార్డు హోల్డర్స్‌మేనా? టిలో పావర్టీ లైన్ 450 కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వుంది. మిగిలిన 800 కోట్ల రూపాయలు కేవలం దయ్యాలకు యిచ్చిన కార్డులకు ఖర్చుపెడుతున్నారు. అంటే 800 కోట్ల రూపాయలు ఈ దయ్యాలకు యిచ్చిన కార్డులకు ఖర్చు చేయడం జరుగుతోందని, అయితే ఆ కార్డుల కొరకు ఒక డిపార్టుమెంటు వుందా? దానిని ఎంత మంది అధికారులు చూస్తున్నారు? What is this? He must clarify it. అసలు పేదలెందరుండి వున్నారన్నది గుర్తించారా? ఈ పేదలకు యివ్వవలసిన ధనాన్ని ఘోస్టు కార్డులు అంటూ 800 కోట్ల రూపాయలను డిపార్టుమెంటు అధికారులు తదితరులందరూ తింటున్నారు. ఈ విషయంలో మీరసలు ఎంక్వయిరీ చేశారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దయ్యాల కార్డులు కాదు. నకిలు కార్డులు. ఇందులో బోగస్ కార్డులు అని వుంది. ఏది ఏమైనా ఈ బోగసు కార్డులు ఎన్ని అన్నవి తేలితేనే గాని కొత్తవి యివ్వమంటున్నారు. అసలు బోగసు కార్డులను ఏరివేశారా? నిన్న ప్రజల వద్దకు పాలనలో బోగసు కార్డులను తేల్చి ఎక్కడికక్కడ కొత్తకార్డులను యిస్తాం అన్నారు. మరి యిప్పటి వరకూ బోగసు కార్డులు తేల్చకపోతే, బోగసు కార్డులు ఎన్ని? నకలు కార్డులు

ఎన్ని అన్నవి ఎప్పుడు తేలుస్తారు? పింకు కార్డులను ఎప్పుడు యిస్తారు? అసలు యిస్తారా? ఇప్పుడు నిత్యావసర వస్తువైన ఉల్లిపాయ ఖరీదు 10 రూపాయలుగా వుంది. మరి ప్రభుత్వం కనీసం నిత్యావసర వస్తువులనైనా చౌక ధరల దుకాణాల ద్వారా ప్రజలకు సరఫరా చేస్తారా?

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన జవాబు అవాస్తవికమైనది. Copies of Key Registers have been supplied to MLAs, MPs, Presidents of ZPPs, MPPs, etc. అందరికీ యిచ్చాం అంటున్నారు. నా నియోజకవర్గంలో లిస్టు రాలేదు. నా ప్రక్కనున్న బోడేపూడి వేంకటేశ్వరరావుగారి నడిగాను వారికీ రాలేదన్నారు. మరి ఫ్లోర్ లీడర్స్ సంగతే యిలా వుంటే మరి ఎం.ఎల్.ఏ.ల పరిస్థితి ఎలా వుంటుందో వూహించండి. రెండు నెలల నుంచీ ఎం.ఎల్.ఏ.లకు లిస్టు యిస్తామని చెపుతున్నారు. ఇంతవరకూ లిస్టు యివ్వలేదు. Please verify it.స్పాట్ చెక్ కానీ చోట్ల డిపార్టుమెంట్ పరంగా చేశామంటున్నారు. మా వద్ద ఈ విధానం అమలు పరచలేదు. కనుక రెండు, మూడు నెలలలోపు వీటిని చెక్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఎక్కడైనా చేసిన దాఖాలాలుంటే మాకు తెలుపండి. అంతేకాకుండా ఈ స్టేట్ మెంట్ అవాస్తవికంగా వుంది. మీరు సరైన జవాబు యివ్వక పోయినట్లయితే మేము ప్రొటెస్టు చేయవలసి వుంటుంది. ఇక పింక్ కార్డుల గూర్చి అడిగితే, చంద్రబాబు గారితోబాటు, మంత్రులందరూ కూడా ప్రజలకు పింకు కార్డులు యిస్తాం అని చెపు తున్నారు. అదీ ఒక నెలలోపుగా అంటున్నారు. వైట్ కార్డులు జనవరిలో యిస్తాం అంటున్నారు. మంత్రులు కూడా ఈ విషయాన్ని చెపుతున్నారు. నేను కూడా వినడం జరిగింది. కరెక్టు చేసుకోదలచుకుంటే చేసుకోండి. వైటు కార్డులు .... Then, you cannot make a policy statement if you want to come to an understanding.ముఖ్యమంత్రిగారినీ అడిగి సమాధానం చెప్పండి. ముఖ్యమంత్రిగారు జనవరిలో కార్డులు యిస్తాం అంటున్నారు అసలు పొజిషను ఏమిటి? ఎప్పటికి కొత్త కార్డులు యిస్తారు?

శ్రీ జి. హనుమంతరావు:- అధ్యక్షా, ఈ విషయమై సర్క్యులర్ ఒకటి యివ్వడం జరిగింది. ఎం.ఎల్.ఏ.లకు, ఎం.పి.లకు, కలెక్టర్లకు, ఇతర అధికారులకు కూడా పంపడం జరుగుతోంది. ఎక్కడైనా ఏమైనా మాల్ ప్రాక్టీస్ జరిగినట్లయితే వెంటనే యాక్షన్ తీసుకోవలసిందిగా అధికారులకు ఆదేశాలు యివ్వడం జరిగింది. తప్పకుండా మేము వెంటనే తగు చర్యలు చేపడతాము.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, Why should I write a letter when I am making a statement here?

శ్రీ జి. హనుమంతరావు:– తరువాత బోగసు కార్డులను ఐడింటిఫ్వై చేసే కార్య క్రమాన్ని మొదలుపెట్టడం జరిగింది. వీటి వెరిఫికేషను లేకుండా మనం ఏమీ చేయలేము. ఎంత తొందరగా అయితే అంత తొందరగా ఈ బోగసు కార్డులు వీడౌట్ చేసే ప్రయత్నాలు సాగుతున్నాయి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, నాకు సమాధానం రాలేదు. టిలో పావర్టీ....

(అంతరాయం)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, నేను క్యాటగారికల్‌గా అడిగాను. నాకు సమాధానం రాలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– మేము ప్రొటెస్టు చేస్తామండీ.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, సి.యం.గారు వచ్చారండీ.

11.50 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మొన్న జరిగిన ప్రజల వద్దకు పాలన కార్యక్రమంలో పింక్ కార్డులు అన్నీ ఇవ్వమని క్లియర్‌గా చెప్పాము. పింక్ కార్డ్సు కావలసిన వాళ్ళు లెటర్సు వ్రాస్తే అడ్రసులు తీసుకొని వెంటనే పింక్ కార్డ్సు ఇవ్వమని ఆదేశాలు ఇస్తాము. పింక్ కార్డ్సు గురించి ఏమీ ప్రాబ్లమ్ లేదు. తెల్ల కార్డులు ఎన్ని ఉన్నాయో వెరిఫై చేయమన్నాము. ఎందుకంటే కొంతమంది ఆ గ్రామాలు విడిచిపెట్టి వేరే గ్రామాలకు వెళ్ళిపోయినారు. చనిపోయిన వారి పేర్లతో, బినామీ పేర్లతో అవి అన్నీ చౌకధర దుకాణదార్ల దగ్గర ఉన్నాయి. వారు ఎంజాయి చేస్తున్నారు. ఒక సారి మొత్తం లిస్టు చదివి ఎవరెవరున్నది ఐడింటిఫై చేయమని అన్నాము. కొన్ని ఏరియాల్లో ఐడింటిఫై చేశారు, కొన్ని ఏరియాల్లో ప్రజల నుంచి అనుకొన్నంత సహకారం రాలేదు. ఆ సమస్య కూడా ఉంది. ఏది ఏమి అయినప్పటికి జెన్యుయన్‌గా ఎవర్నైతే ఉన్నారో వాళ్ళ పేర్లతో ఇస్తాము. ఇంతకుముందే గ్రామాలో కొన్ని అప్లికేషన్లు వచ్చాయి. అవి అన్నీ తీసుకొని మళ్ళీ ఒకసారి వెరిఫైచేసి ఇవ్వవలసిన అవసరం ఉంది. వచ్చే నెలలో ప్రజల వద్దకు పాలన గురించి పోయినప్పుడు ఇస్తామని హామీ ఇవ్వడం కూడా జరిగింది. అర్హులైన అందరికి కూడా తెల్లకార్డులు ఇవ్వడం జరుగుతుందని మీకు తెలియ చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నటువంటి వాళ్ళు 32 శాతమో, 35 శాతమో ఉన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన అంటే ఒక సంవత్సరంపాటు రెండు పూటల తినేవారు రెండు జతల బట్టలు తొడుక్కొనేవారు. ఇవ్వాళ రెండు రూపాయలకు కిలో బియ్యం కార్డులు ఇవ్వాలంటే 400 కోట్ల రూపాయలు కంటే

ఖర్చు కాదు. ఈనాడు 800 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. వందల కోట్ల రూపాయలు డిపార్టుమెంటుకు సంబంధించిన వాళ్లు కానీయండి చౌకధర దుకాణాల డీలర్లు కానీయండి దుర్వినియోగం చేస్తున్నారు. కోట్లాది రూపాయలు దెయ్యాల మీదనే ఖర్చు పెడుతున్నాము. What is the concrete plan? వందల కోట్ల రూపాయలు పోతున్నాయి. దీనిని గురించి, మీరు కేవలం ఓట్ల కోసమో, ప్రజల వద్దకు పాలన కోసమో కాదు, ఒక స్పష్టమైన ప్రకటన చేయండి.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— అధ్యక్షా, ఈ తెల్లకార్డుల సమస్య, బినామీ కార్డులు, దొంగకార్డులు, తప్పుడు కార్డులు, అర్హత లేని వాళ్ల కార్డులు చాలా ఉన్నాయి. చిక్కులతో కూడు కొన్నటువంటి సమస్య. మొన్న ప్రజల వద్దకు పాలన కార్యక్రమంలో ప్రజలను ఎన్నిసార్లు అడిగినా వాళ్లు చెప్పడానికి ఎలాంటి బాధ్యతలు తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారు నేను స్వయంగా చూశాము. ఈ సమస్యపైన ఇప్పుడు విద్యాసాగరరావుగారు చెప్పినట్లు న్యాయంగా అర్హులైన అందరికి కార్డులు ఇచ్చినట్లయితే ఇంకా అనేక లక్షల కార్డులు పేద వాళ్లకు ఇచ్చే అవకాశం ఉంది, అవసరం ఉంది. అనర్హులైన వాళ్ల కార్డులు తగ్గించడానికి కూడా ఆస్కారం ఉంది. ఇలాంటి సమస్యలు చర్చించడానికి సాధ్యమైనంత త్వరలో సభాపక్ష నాయకులే కాకుండా అన్ని రాజకీయ పార్టీల యొక్క సమిష్టి సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని కోరుతున్నాను. ఒక విధాన నిర్ణయాన్ని చేస్తే జనవరిలో మనం ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించగలం. దయచేసి ముఖ్యమంత్రిగారు ఆలోచిస్తారా? సరైన సమాధానం చెబుతారా?

శ్రీ సి. జనార్ధనరెడ్డి:— అధ్యక్షా, మీరు పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారు.

(అంతరాయం)

న్యాయం చేయమని కోరుతున్నాము. ఇప్పుడు తెల్ల కార్డులు లేనివాళ్లు, గులాబి రంగు కార్డులు లేనివాళ్లు తరచు కార్డులు కావాలని కోరడం జరుగుతున్నది. ఇప్పుడు చాలా మంది ప్రజల వద్దకు పాలన పోలేదు. ఎందుకంటే చాలా మంది కూలి నాలి చేసుకొని బ్రతికే వాళ్లు. ప్రజల వద్దకు పాలనకు వచ్చే వాళ్లకే కార్డులు ఇస్తామంటే అది న్యాయం కాదు. ఇప్పుడు తెల్లకార్డులు లేని వారు ఎవరు ఉన్నారో తాజా సమాచారం సేకరించి తెల్ల కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను. ఇప్పుడు తెల్ల కార్డుల మీద రెండు రూపాయలకు కిలో బియ్యం సరఫరా చేయడం జరుగుతున్నది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఇచ్చే సబ్సిడీపైన గోధుమలు, చక్కెర, కిరోసిన్ సరఫరా చేస్తున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం గులాబి రంగు కార్డులు ఉన్నవారికి ఇవ్వరు. నిత్యావసర వస్తువులకు సెంట్రల్
12.00 గవర్నమెంటు స్టేటు గవర్నమెంటు సబ్సిడి ఇస్తుంది. గులాబి కార్డుల మీద
మ. సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే నిత్యావసర వస్తువులు పామోలిన్ ఆయల్, కిరోసిన్, చక్కెర, గోధుమలు ఏవైతే వున్నాయో....

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రపురం):– గత 5 సంవత్సరాలలో మీరెందుకు గులాబీ కార్డులు ఇవ్వలేదు?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– తెల్ల కార్డుల మీద, పింక్ కార్డుల మీద ఇచ్చే గోధుమలు, చక్కెర, పామోలిన్ ఆయిల్ మరియు కిరోసిన్, వీటి మీద సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే సబ్సిడీ రేటు పైన మరల ఒక రూపాయి అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెన్స్ వేసుకొని ఆ ధరకు రాష్ట్ర ప్రభుత్వము అమ్ముతున్నది. ఈ మధ్యనే పార్లమెంటులో అగ్రికల్చర్ మినిస్టరు, అజిత్ సింగ్‌గారు చెప్పారు; రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించిన కోటా కొన్ని వందల కోట్ల విలువచేసే గోధుమలు, బియ్యం, చక్కెర, కిరోసిన్, పామోలిన్ ఆయిల్‌ను రాష్ట్ర ప్రభుత్వము లిఫ్ట్ చేయలేదు. ఆ కోటా కనుక ఈ ప్రభుత్వము లిఫ్ట్‌చేసి వుంటే, ఈ రోజు ఒక్కొక్కరికి అదనంగా 2 కేజీల చక్కెర, 3 కేజీలు గోధుమలు, 5 లీటర్స్ కిరోసిన్, 2 కె.జి.లు పామోలిన్ ఆయిల్ దొరికి వుండేది. ఈరోజు మంచి నూనె ధర కే.జి. 40 నుంచి 45 రూపాయలు వరకుంది. పామోలిన్ ఆయిల్ రూ. 28.30 లు వుంది. రాష్ట్ర ప్రభుత్వానికి పేద ప్రజలను ఆదుకొనే ఆలోచన వున్నట్లు లేదు. ఇప్పుడు ఏవైతే పింక్ కార్డులున్నాయో, అవి ఇంకా ఎక్కువ కావచ్చు. ఇప్పటికే డిలే అయింది. రాష్ట్ర ప్రభుత్వము తరఫునుండి ఏ సబ్సిడీ లేదు. ఇప్పుడిస్తున్నది మొత్తం సబ్సిడీ కేంద్ర ప్రభుత్వానిదే. తెల్ల కార్డులను అర్హులైన వారికి అందచేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ చెప్పారు. వెంటనే మేము తెల్ల కార్డులు ఇవ్వాలని అనుకొంటున్నాము. ఒక ప్రొసీజరు ప్రకారం చేసుకొంటూ పోతున్నాము. జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా ఎవరయితే జెన్యూన్ పర్సన్స్ వున్నారో వారిని ఎస్టాబ్లిష్ చేయవలసిన అవసరముంది. ఇప్పటికే మీరు చెప్పినట్లు వైట్ కార్డులు డీలర్స్ దగ్గర వున్నాయని అందరూ ఒప్పుకుంటున్నారు. కార్డు హోల్డర్స్ పేర్లను గ్రామాల్లో చదివినపుడు, ~~కొన్ని గ్రామాల్లో ప్రజలు~~ ముందుకు వచ్చారు చెప్పటానికి. దానివల్ల 90 నుండి 100 వరకు బోగస్ కార్డులు బయట పడ్డాయని తెలియ చేస్తున్నాను. ఆ విధంగా ఒక ఎక్సర్‌సైజ్ జరిగింది. జనార్ధన్‌రెడ్డిగారు అభిప్రాయపడి నట్లుగా, 'ప్రజలు వద్దకు పాలన' కార్యక్రమానికి వచ్చిన ప్రజలేకాకుండా, వూరిలో వుండే అర్హులైన వారందరికీ తెల్లకార్డులు ఇవ్వాలని మేము అనుకొంటున్నాము. అన్ని లిస్టులు తీసుకొంటున్నాము. బోగస్ కార్డులు ఎన్ని వున్నాయో వాటిని లెక్కవేస్తున్నాము. ఎడిషనల్ కార్డులు ఎన్ని కావాలో వాటిని ఎన్యూమరేట్ చేసి, నోటిఫయిచేసి, ఎలిజిబుల్ ఎందరున్నారో ఫయినలైజ్ చేస్తామని తెలియచేస్తున్నాను. రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా, వైట్ కార్డులు గురించి ఇంకేమైనా సలహాలిస్తే స్వీకరించటానికి ప్రభుత్వము తయారుగా వుంది. తప్పకుండా ఫ్లోర్‌లీడర్స్‌ని పిలిచి మాట్లాడతాను. లేదా మీరు వ్రాతమూలకంగా ఇచ్చినా ఫర్వాలేదు. ఓరల్‌గా ప్రొసీజరు చెబుతాను. దానిపైన మీరు సూచనలిస్తే తీసు కొంటాను. పింక్ కార్డులు గురించి జనార్ధన్‌రెడ్డిగారు చెబుతూ, కేంద్ర ప్రభుత్వము

ఇస్తున్న కోటాను రాష్ట్ర ప్రభుత్వము డ్రా చేయడం లేదని అన్నారు. మీరు 5 సంవత్సరాలున్నారు. పింక్ కార్డు ఒకటి కూడా ఆ రోజు ఇవ్వలేదు. మీరు చెప్పిన ఉద్దేశమే వాస్తవమైతే, ఆ రోజు పింక్ కార్డు ఒకటి కూడా మీరు సప్లయి చేయలేదు. ఈనాడు అవసరమున్న వారందరకూ కూడా పింక్ కార్డ్స్ ఇస్తామని, ఇచ్చితీరుతామని తెలియ చేస్తున్నాను. ఆ ఎక్సర్సైజ్ కూడా స్టార్ట్ అయింది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచిరి)

రైస్, కిరోసిన్, గోధుమలు, చక్కెర, పామోలిన్ ఆయిల్ కోటాను రాష్ట్ర ప్రభుత్వము లిఫ్ట్ చేయలేదని అన్నారు. అది వాస్తవము కాదు. నేను కేంద్ర ప్రభుత్వముతో మాట్లాడి సుగర్ ఇంకా ఎక్కువ చేయమని అడిగాను. ఎక్కువ కోటా ఎలాట్ చేసుకొని, డిస్ట్రిబ్యూట్ కూడా చేయడం జరిగింది.

వీట్ డిమాండ్ కొన్ని ఏరియాస్‌లో తగ్గింది. అందువల్ల ఎక్కువ డిస్ట్రిబ్యూట్ చేయలేదు. పామోలిన్ ఆయిల్ విషయంలో కొంత ప్రాబ్లం వచ్చింది. ఆయిల్ ట్యాంకర్స్ తగిన సంఖ్యలో లేకపోవడంవల్ల పామోలిన్ ఆయిల్ డిమాండ్‌కు తగ్గట్టు సప్లయి చేయలేక పోయాము. ఒక్కొక్కసారి సప్లయి కూడా సరిగ్గా రావడం లేదు. ఆ డిఫికల్టీలవల్ల కూడా మొత్తం ఆయిల్ డిస్ట్రిబ్యూట్ చేయలేకపోతున్నాము. ఈ సమస్య ఇప్పటిది కాదు. మొదటి నుండే ఈ సమస్య వుంది. మీ ప్రభుత్వములో కూడా జరిగింది. ఇప్పుడూ అదే విధంగా జరుగుచున్నది. అదే విధంగా రేట్స్‌లో యూనిఫార్మిటీ లేనందువల్ల, కొన్ని ప్రాబ్లమ్స్ వచ్చాయి. సుగర్ ప్రయిస్ కే.జి. రూ. 9.05 వుంటే, ఛేంజ్ లేదని చెప్పి, రూ. 9.25 లకు, రూ. 9.50 లకు, ఇంకా ఎక్కువకు అమ్ముతున్న సందర్భాలున్నాయి. అందువల్ల నేను కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తున్నాను. ఏమని అంటే, అవసరమైతే 5 పైసలు రాష్ట్ర ప్రభుత్వమే భరించి రూ. 9.00 లకే యూనిఫారం రేటుకు సుగర్ ఇస్తామని తెలియ చేస్తున్నాను. అదే విధంగా కిరోసిన్ ధర దూరాన్ని బట్టి లీటరు రూ. 2.95, రూ. 2.85, రూ. 3.10, రూ. 3.15 ల ప్రకారం చేస్తున్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని రూ. 3.50 లకు లీటర్ కిరోసిన్ అమ్ముతున్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వము కిరోసిన్ లీటరు రూ. 3.00 లకే ఇవ్వాలని డెసిషన్ తీసుకొన్నదని తెలియచేస్తున్నాను. దీనివల్ల, సుగర్ కే.జి. 9.00 లకు, కిరోసిన్ లీటరు రూ. 3.00 లకు అమ్మడం జరుగుతుంది. అంతే కాకుండా, ఇదివరలో బియ్యం సప్లయి చేసేటప్పుడు కొన్ని సమస్యలు వచ్చాయి. ఇచ్చే కోటాలో తరుగువచ్చిందని 2—5 కే.జి.లు బియ్యం తక్కువ సప్లయి చేస్తున్నారు. నేను చెప్పింది ఏమంటే, లారీలోనే ఒక వెయ్యింగ్ స్కేలు పెట్టుకొని, డీలర్ పాయింట్‌లోనే వెయ్ చేసి అప్పచెప్పమని అంటున్నాము. ఆ విధంగా చేసినట్లయితే, వంద కేజీలకు వందకేజీలు కరెక్టుగా తీసుకొమ్మని మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. దీనివల్ల తక్కువ క్వాంటిటీ రాదు. సబ్సిడీ అంతా కేంద్రమే ఇస్తున్నది. మీరు ఏమీ ఇవ్వడం లేదని అంటున్నారు. ఐదు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీపాలనలో ఒక తెల్ల కార్డుకూడా ఇవ్వలేదని తెలియ చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

ఇవ్వలేదు, ఇవ్వలేదు, రికార్డులో వుంది. ఇచ్చామని చెప్పమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— హౌస్ కమిటీని వేయమనండి, మేము ప్రూవ్ చేస్తాము. అందుకు మేము తయారుగా వున్నాము. ముఖ్యమంత్రిగారిని హౌస్ కమిటీని వేయమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— హౌస్ కమిటీనా....

(నవ్వులు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— సెంట్రల్ గవర్నమెంటు రాష్ట్ర ప్రభుత్వానికి నిత్యావసర వస్తువులు ఏ రేటుకు ఇస్తున్నదో చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— జనార్ధన్‌రెడ్డిగారు చెప్పిన దానిలో....

(ఇంటరప్షన్స్)

చెన్నారెడ్డిగారి హయాంలో కొన్ని కార్డులను తీసివేయడం జరిగింది. అప్పుడు ప్రజలు ఏజిటేషన్ చేయడం జరిగింది. తిరిగి ఆ కార్డులే ఇచ్చారు. కొత్త కార్డులు ఇవ్వలేదు. అది కూడా తగ్గించి ఇచ్చారు. ఇది వాస్తవము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మాకు సమర్థత వుంది. ఏవి ఇవ్వాలో, ఏవి ఇవ్వకూడదో మాకు తెలుసు. మీకు చేతకాదు. ముఖ్యమంత్రిగారిని, 'మేము ఇవ్వలేదు' అని చెప్ప మనండి. చేతగాని మాటలు మాట్లాడారు, సరియైన ఇన్‌ఫర్మేషన్ తీసుకొని మాట్లాడ మనండి

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ఆ విధంగా మాట్లాడ్డం సభ్యతకాదు. హౌస్‌లో మాట్లాడుటకు కొన్ని సంప్రదాయాలున్నాయి. ముఖ్యమంత్రి లేచి మాట్లాడుతున్నప్పుడు, అపోజిషన్ లీడరుగా ఆ విధంగా మాట్లాడటం బాగులేదు; సభ్యత కాదు. ఇక మీరు మాట్లాడితే, నేను కూర్చుంటాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ఐదు సంవత్సరాల కాలములో కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందని అంటే, హౌస్ కమిటీని వేయమని అంటున్నాను. దానికి....

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు చాలా వివరాలు చెప్పారు. తెల్లకార్డులు ఫయినలైజ్ చేసేముందు, దయచేసి మా విజ్ఞప్తి ఏమిటంటే, గతములో

మీరు తెల్ల కార్డులు ఇచ్చిన సమయంలో ఆదాయ పరిమితిని పెట్టారు. ఆనాటికి, ఈనాటికి ఆదాయంలో వ్యత్యాసము చాలా పెరిగింది. ఆనాటి రూపాయి విలువకు, ఈనాటి రూపాయి విలువకు తేడా బాగా వుంది. రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో, ఫ్లోర్ లీడర్స్‌ను పిలిపించి గైడ్‌లైన్స్ తయారుచేయండి. ఆ పద్ధతిలో తయారు చేయటానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా? రాఘవరెడ్డిగారు ఒక సూచన చేశారు.
12.10 మ. ఆ సూచన ఏమిటంటే ఉల్లిగడ్డలు కొనేటప్పుడు మామూలుగా రూ. 1.25 లకు కాని ఈ వేళ రూ. 10.00 లకు అమ్ముతున్నారు. అలాంటి వస్తువులను మార్కెట్లో పర్చేజ్ చేసి ఆ నిత్యావసర వస్తువులను చౌక ధరల దుకాణాల ద్వారా అమ్మిస్తారా అని వారు ప్రశ్న వేశారు. ఇది కొంచెము సమాధానం చెపితే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ముఖ్యమంత్రిగారు పూర్తిగా సమాధానం ఇవ్వకుండా కూర్చున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సి.ఎమ్.గారు క్లియర్‌గా చెప్పారు.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి వి. రత్నకుమారి (విజయవాడ-తూర్పు):- ఈ కార్డ్స్ మీద ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు పాలసీ మేటర్‌గాన మరి పెద్ద పెద్ద నాయకులు, ఫ్రంట్ బెంచెస్‌లో ఉన్నవారందరు కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటారు. కానీ మరి లాస్ట్ మంత్ కానీ, మొన్న ప్రజల వద్దకు పాలనలో కాని మేము అటెండ్ అయినప్పుడు సహజముగా మాకు వినపడ్డది మామూలు కారణాలు ఇప్పుడు - కేన్సిల్ అయిపోయిన కార్డ్స్, అది వేరే - జనరల్‌గా ఇప్పుడు డెలివరీ కోసం 4, 5 నెలలు వెళ్ళిన వారిని మేము వెరిఫికేషన్‌కి వచ్చి నప్పుడు మీరు లేదు, 4, 5 నెలలు మీరు రేషన్ తీసుకోలేదు కాబట్టి కార్డ్స్ కేన్సిల్ చేస్తామని, కేన్సిల్ చేశారు. అలాగే ఇళ్ళు కాళీపోయినా, లేకపోతే వారు ఒక రెండు మూడు నెలలు రేషన్ తీసుకోకపోయినా, కార్డ్స్ పోయినా మేము కార్డ్స్ ఇవ్వము ఈ విధంగా అయినా కొంత కార్డ్స్ తగ్గించే దానికి మాకు ప్రభుత్వంనుంచి ఆదేశాలు ఉన్నాయని చెప్పి డైరెక్ట్‌గా ఆఫీసర్స్ ప్రజలవద్దకు పాలనలో చెప్పడం జరిగింది. మరి అటువంటి కార్డ్స్ అన్నీ కూడా రెస్టోర్ చేస్తారా, లేదా? మాకు అర్బన్‌కి వచ్చేటప్పటికి శ్రీకాకుళంనుంచి విజయవాడ ప్రాంతాలకు వలస వచ్చి 4, 5 సంవత్సరాలు ఉండి ఒక ఐదారు నెలలు మళ్లీ వెనక్కి శ్రీకాకుళం వెళ్లి మళ్లీ వచ్చి ఇక్కడ ఉండడం జరుగు తుంది. ఈ నాలుగైదు నెలలు మీరు లేరు కాబట్టి మీ కార్డ్స్ కేన్సిల్ చేశామంటున్నారు. ఆ విధంగా కేన్సిల్ చేసినవి కొన్ని వేల కార్డ్స్ ఉన్నాయి. కొత్త కార్డ్స్ గురించి అందరు కలిసి నిర్ణయం తీసుకుంటారు. కాని, ఇలాగ కేన్సిల్ అయిన కార్డ్స్ గురించి వాటిని ఇమ్మీడియెట్‌గా రెస్టోర్ చేయవలసిన పరిస్థితి మాత్రం ఎంతయినా ఉంది. ఇకపోతే మాకు

విజయవాడకు సంబంధించి 1993 లో రెడ్‌హాండెడ్‌గా 16 మంది డీలర్స్‌ను మంగళగిరిలో కొన్ని వందల టన్నుల రైస్‌ను దొడ్డిదారిన రవాణా చేస్తూ ఉంటే గుంటూరు కలక్టర్‌గారు పట్టుకోవడం అది గుంటూరు కలక్టర్ కోర్టులో ప్రూవ్ అయింది. రెండు సంవత్సరాల నుంచి కూడా తాత్కాలికంగా టెంపరరీ బేసిస్ మీద ఈ 16 డిపోస్‌ను కూడా వేరే వారికి ఇవ్వడం జరిగింది. 16 మంది మెంబర్స్‌లో ఇద్దరు నక్సలైట్స్ కూడా ఉన్నారు. ఈ మధ్య కాలంలో నాలుగైదు మంత్స్ బేక్ ఎటువంటిది లేకుండా ప్రూవ్ అయిన వారికి కూడా మేము వారికే ఇస్తున్నామని చెప్పి కృష్ణా జిల్లాలోను, విజయవాడలోను 8 మందికి రెస్టోర్ చేశారు. ప్రూవ్ అయిన ఆ డిపోస్‌కి మళ్ళీ ఇవ్వడం జరిగింది. మళ్ళీ మిగతా 8 మందికి కూడా త్వరలో ఇవ్వబోతున్నామని జాయింట్ కలక్టర్‌గారు డిక్లేర్ చేయడం జరిగింది. ఇటువంటివి జరుగుతూ ఉంటే ప్రూవ్ అయినవి ఉంటే అధికారులు ఈరకమైన నిర్ణయాలు తీసుకుంటూ ఉంటే అసలు ప్రజలకు ఏవిధమైన అపోహకలుగుతుంది ప్రభుత్వం మీద కాని, అధికారుల మీద కాని, ప్రజాప్రతినిధుల మీద కాని ఒకసారి ఆలోచించవలసిందిగా ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను. ఇటువంటివి తప్పకుండా చూడవలసిన బాధ్యత మీ మీద ఉంది. అలాగే ఇటువంటి కార్డ్సని రెస్టోర్ చేయడానికి ఆర్డర్స్ ఇవ్వమని మీ ద్వారా ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ గాదె వెంకటరెడ్డి:- నగ్నసత్యం ఏమిటంటే ఆంధ్ర రాష్ట్రములో ఫెయిర్ ప్రైయిస్ డీలర్స్ దగ్గర బోగస్ కార్డ్స్ ఉన్నాయనేది. ఆ మాట వాస్తవం. రెండవది, చాలామంది అర్హులైనవారికి కార్డ్స్ లేని మాట కూడా వాస్తవం. దానిని సర్వే చేయవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను. ఒకటి మాత్రం మనవిచేయబోతున్నాను చంద్రబాబునాయుడుగారికి. ఇది కాంట్రవర్సీ తీసుకురావద్దు ఏ సమస్య మీద కూడా. పోయిన గవర్నమెంటు ఇవ్వలేదనే పాయింట్ కాదు. లాస్ట్‌టైమ్ కూడా బోగస్ కార్డ్స్ కొన్ని తీసివేసి అర్హులైన కొంతమందికి ఇచ్చారు. రాష్ట్రం మొత్తంమీద సర్వే జరిపించి అర్హులైన వారికి కార్డ్స్ ఇచ్చి బోగస్ కార్డ్స్ ఏరివేయండి. కనీసం మీరు ధైర్యంగా ముందుకు వచ్చినందుకు మేము అభినందిస్తున్నాము. ఈ బోగస్ కార్డ్స్ తీసివేసే కార్యక్రమంలో నిబంధనలకు లోబడి చేయ వలసిందిగా మిమ్మలను కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- తమద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. మన ఆర్థిక పరిమితి - పావర్టీ లైన్ రూ. 6 వేల నుంచి రూ. 12 వేలకు చేయడానికి ప్రతిపాదన ఏమైనా మీ దృష్టిలో ఉందా? ఉంటే సుమారుగా ఎంతవరకు చేయగలుగుతారు. జనవరి ఫస్ట్‌కి ఎనౌన్స్ చేయగలుగుతారా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రెండు మూడు ఇష్యూస్....

(ఇంటరప్షన్స్)

విద్యాసాగరరావుగారు ఎబౌ పావర్టీ లైన్. మీవరకు బాధలేదు. అదే మాదిరిగా మా మాధవ రెడ్డిగారు చెప్పినట్లు టి.డి.పి. పార్టీ కూడా ఎబౌ పావర్టీ లైన్. కాబట్టి మీకు ఏమీ బాధలేదు. రెండు మూడు ఇస్యూస్ ఉన్నాయి. ఇన్‌కమ్ రెయిజ్ చేయాలనేది ఒకటి. వెంక టేశ్వరరావుగారు, బాపిరాజుగారు, రాజేశ్వరరావుగారు చెప్పారు. ఇప్పుడు ఓవరాల్‌గా మొత్తం ఇన్‌కమ్ రెయిజ్ చేసి ఇవన్నీ ఎక్సర్‌సైజ్ చేస్తే చాలా ఎలాబరేట్ ఎక్సర్‌సైజ్ అవుతుంది. నా ఉద్దేశం ఆరు వేల రూపాయల ఇన్‌కమ్ రయిజ్ చేస్తే ఎవరెవరి దగ్గర కార్డ్స్ తీసివేయాలనేది, ఇదంతా చాలా ఎక్సర్‌సైజ్, ఇప్పుడు అయ్యే పని కాదు. నా ఉద్దేశం ఏమిటంటే ఎవరైతే చనిపోయిన వారు, ఊరిలో లేని వారు, బోగస్ పేరుతో ఉంటే అటువంటి వారి కార్డ్స్ తీసివేసి ఇమ్మీడియెట్‌గా ఎవరైతే జెన్యుయన్ ఉన్నారో అది ఇది నోటిఫై చేసి మళ్లీ అబ్జెక్షన్స్ ఒకసారి స్టడీ చేసుకొని వీలైనంతవరకు ఫుల్ ప్రూఫ్‌గా కార్డ్స్‌కొత్తవి ఇవ్వాలని ఆలోచిస్తున్నాము. ఇమ్మీడియెట్‌గా ఇప్పిస్తామని మీకు తెలియ చేసుకుంటున్నాను. అదేమాదిరిగా, రత్నకుమారిగారు చెప్పినట్లు ఎవరైతే నాలుగైదు నెలలు లేని వారు, ఫైర్ ఏక్సిడెంట్‌లో పోగొట్టుకున్న వారు, ఎవరైతే బయటకు పోయి మళ్లీ వచ్చిన వారు అటువంటి వారు కార్డ్స్ తీసివేయడం జరుగుతోందని చెప్పారు. ఆ కార్డ్స్ కనుక చూపిస్తే డూప్లికేట్ కార్డ్స్ ఇమ్మీడియెట్‌గా ఇస్తున్నాము. ఏది ఏమైనప్పటికి ఇవన్నీ దృష్టికి తెస్తే వారందరికి డూప్లికేట్ కార్డ్స్ ఇస్తామని మీకు నేను తెలియచేసు కుంటున్నాను. 16 డిపోల వారి మీద ఎవరి మీద ఎలిగేషన్స్ ప్రూవ్ అయినాయో తిరిగి వారికే ఇచ్చారని వారు చెప్పడం జరిగింది. ఇమ్మీడియెట్‌గా ఇనస్ట్రక్షన్స్ ఇచ్చి తప్పకుండా ఏక్షన్ తీసుకుంటానని మీకు తెలియచేసుకుంటున్నాను. జనార్ధన్‌రెడ్డిగారు ఏమైనా అంటే బాధపడతారని చెప్పడం లేదు కాని....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎందుకంటె వాస్తవాలు కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది. మీ పీరేడ్‌లో 12 లక్షలు కార్డ్స్ వేడవుట్ చేసి 8 లక్షలు తెల్ల కార్డులు ఇచ్చారు. 4 లక్షల కార్డులు తగ్గించారు. అదే మాదిరిగా బియ్యం ధర రూ. 2 నుంచి రూ. 3.50 చేశారు....

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– హుందాతనం అవసరం సార్....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఏదయినా మాట్లాడితే సరయిన ఇన్ఫర్‌మేషన్ తీసుకొని మాట్లాడాలి. ఇన్ఫర్‌మేషన్ లేకుండా మాట్లాడకూడదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గౌరవ సభ్యులు ఎలా మాట్లాడుతున్నారో, జనార్ధన్‌రెడ్డిగారు ఎలా మాట్లాడుతున్నారో ఆంధ్ర రాష్ట్రం అంతా తెలుసు. ఎందుకంటె

మీరు మాట్లాడినప్పుడు మేము వింటున్నాము. కనీసం ముఖ్యమంత్రి లేచి మాట్లాడేటప్పుడు అయినా వినే ఓపిక ఉండాలి. మరి అది వదిలేసి సభ్యత లేకుండా ఏదో అడ్డదిడ్డంగా మాట్లాడితే దీనిని ప్రజలు అప్రిషియేట్ చేయరు.. ..

(ఇంటరప్షన్స్)

అది హుందాతనం. నీకు హుందాతనం తెలియకపోతే నేను ఏమి చేస్తాను. హుందాతనం తెలియకపోతే ఎవరు ఏమీ హెల్ప్ చేయలేరు. దేవుడు కూడా సేవ్ చేయలేడు, నేనే కాదు...

(ఇంటరప్షన్స్)

వాటీజ్ దిస్....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా హుందాతనం మాకు తెలుసు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పద్ధతి హుందాతనం ఉండాలి సార్ మనుష్యులకు....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (శ్రీ పి. జనార్ధన్‌రెడ్డిని ఉద్దేశించి) దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను దీనికంటె ఎక్కువ మాట్లాడలేను సార్....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:-***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా పర్మిషన్ లేకుండా మాట్లాడితే రికార్డులలోకి పోదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ***

12.20 మ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండి జనార్ధన్‌రెడ్డిగారూ, నా పర్మిషన్ లేందే ఏం మాట్లాడినా రికార్డులోకి పోదు....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మనం చేసే పనులను రాష్ట్రంలో అందరూ చూస్తున్నారు, దాని గురించి సందేహించవలసిన అవసరం లేదు. మీరు చేసేది హుందాగా వుందని మీ పార్టీ అనుకొంటే, మీ సభ్యులు అనుకొంటే మీరు అదేమాదిరిగా చేయండి, నాకేమీ అబ్జక్షన్ లేదు, బాధలేదు....

***Expunged as ordered by the Chair.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మీ అబ్జక్షన్‌ను బట్టి నడుస్తామా, మా ఇష్టంమీద నడుస్తాం...

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు:– మీ సభ్యతకే వదిలిపెడుతున్నాను. కాంగ్రెస్ పార్టీ వున్నప్పుడు 12 లక్షల కార్డ్సు తీసివేసి 8 లక్షల కార్డ్సు ఇచ్చారు. అదేమాదిరిగా రెండు రూపాయలకు కె.జి. బియ్యం ధరను మూడున్నర రూపాయలకు పెంచారు....

(షేమ్ షేమ్ అని అధికారపక్ష సభ్యులనుంచి కేకలు)

ఈరోజు ఏదో ఎన్నికల కోసం మాట్లాడుతున్నారు తప్ప ఇంకేమీ కాదు. ఏదిఏమైనా ఈ ప్రభుత్వం డిటర్మైండ్‌గా ఉంది, అర్హులైన వారందరికీ కార్డ్సు ఇప్పిస్తాం ....

(అధికారపక్ష సభ్యులనుంచి చప్పట్లు)

అదేమాదిరిగా పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్‌ను స్ట్రీమ్‌లైన్ చేస్తూ, పింక్ కార్డ్సును కూడా ఇమ్మీడియట్‌గా ఇవ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నెక్స్టు క్వశ్చన్....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి రాఘవరెడ్డిగారూ....

**షెల్టర్ బెల్ట్‌లో సరివి, యూకలిప్టస్ తోటలను నరికివేయుటకు టెండర్లు**

14–

*547–(పి)– సర్వశ్రీ బి. వెంకటేశ్వరరావు, పి. నాగేశ్వరరావు, డి.ఎల్. రవీంద్రా రెడ్డి (మైదుకూరు), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), వంకా సత్యనారాయణ:– ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంనుండి నెల్లూరు జిల్లాలోని తడవరకు వున్న కోస్తాతీరంలో గల 2500 ఎకరాల విస్తీర్ణపు షెల్టర్ బెల్టులో ఉన్నట్టి సరివి, యూకలిప్టస్ చెట్లను నరికివేయుటకు సంబంధించి కోట్లాది రూపాయల కాంట్రాక్టు విషయంలో ప్రధాన అటవీ సంరక్షణాధికారి నిబంధనలకు వ్యతిరేకంగా 4.2.95 న ప్రైవేటు వ్యక్తులనుండి టెండర్లను ఆహ్వానించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు కాంట్రాక్టు ఇయిచ్చినటువంటి వ్యక్తుల పేర్లేవి; ఎంత భూమి ఇచ్చినారు. మొత్తానికి ఇచ్చినారు?

ముఖ్యమంత్రి తరఫున సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కె. శ్రీహరి):- (అ) అవునండీ. మరింత ఆదాయాన్ని పొందడానికీ, సిబ్బందిపై పని భారాన్ని తగ్గించడానికీ వేలుగా, కోస్తా జిల్లాలయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, నెల్లూరులలో బాగముదిరిపోయిన యూకలిప్టస్ చెట్లను, వపుకు మ్రానులను విక్రయించడం కోసం 4.2.95 తేదీన సీల్డు టెండర్లను కోరడం జరిగింది.

(ఆ) 31.5.95 తేదీగల మెమో.నెం.6914/అడవులు. 11/95-1లో ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువులననుసరించి, టెండర్లను రద్దుచేసి, వాటిని సంబంధిత వ్యక్తులకు తిప్పిపంపడం జరిగింది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- రామారావుగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకానికి చందాలు అడిగారు. దానికి స్పందించి అప్పటి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరుగారు తన సహచరులనుంచి చందాలు వసూలుచేసి దానిని విరాళంగా ఇచ్చారు....

(అంతరాయం)

అందుకు ప్రతిఫలంగా వారికి ప్రిన్సిపల్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పోస్టు ఇచ్చారు. ఆ పోస్టును అడ్డుపెట్టుకుని, మంత్రిగారు చెప్పినట్టుగా అక్రమంగా టెండర్లను పిలిచారు, అక్రమంగా రంగురాళ్ల త్రవ్వకానికి పర్మిషన్ ఇచ్చారు. సామిల్స్‌ను ఏర్పాటు చేయడానికి కూడా అక్రమంగా పర్మిషన్ ఇచ్చారు. అలాంటి అధికారి మీద ఈ ప్రభుత్వం ఏం విచారణ జరిపింది? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఏం విచారణ జరిపారు, ఏం చర్యలు తీసుకొన్నారని అడుగుతున్నాను మీరు చేసిన విచారణ ఏమిటి? విచారణలో తేలిన అంశాలు ఏమిటి? దానిపై తీసుకొన్న చర్య ఏమిటి?

శ్రీ కె. శ్రీహరి:- రంగురాళ్లు నా పరిధిలోకి రావు. ఇక ఫారెస్ట్ విషయానికి సంబంధించినంతవరకూ 1995 ఫిబ్రవరి 4న టెండర్స్ ఇన్వైట్ చేశారు. ఆనాడు ప్రభుత్వ విధానాలను పాటించకుండా టెండర్స్‌ను పిలిచారన్న ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను పురస్కరించుకొని టెండర్స్‌ను రద్దుచేస్తూ 1995 మే 31 న ఉత్తరువులు జారీచేయడం జరిగింది. అవి సీల్డ్ టెండర్స్, వాటిని ఓపెన్ చేయలేదు. అందువల్ల ప్రైవేటు వ్యక్తులు ఎవరు పాల్గొన్నారో, ఎంతకు పాల్గొన్నారో తెలియదు. మొత్తం టెండర్స్‌ను రద్దుచేశాము. ఆ తరువాత ఆయనను డిపార్ట్‌మెంట్‌నుంచి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అతనిపై వచ్చిన ఆరోపణలపై విచారణా బాధ్యతను ఏ.సి.బి.కి అప్పగించాం. ఏ.సి.బి. రిపోర్టును సబ్మిట్ చేసింది. ఆ రిపోర్టు గవర్నమెంట్ ఎగ్జామినేషన్‌లో ఉంది. అతి త్వరలోనే చర్యతీసుకోవడం జరుగుతుంది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో గవర్నమెంట్‌కు ఏ.సి.బి. రిపోర్టు సబ్మిట్ చేసిందన్నారు. ఆ రిపోర్టుపై మీరు తీసుకొన్న చర్య ఏమిటి? ఈ అధికారిని ఇంకా ఎంతకాలంపాటు సర్వీసులో కొనసాగిస్తారు?

Sri K. Srihari:- It is under examination. Government will definitely take action. We are not going to shield any officer.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నెక్స్టు క్వశ్చన్....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఇది మా క్వశ్చన్, మాకు అవకాశం ఇవ్వండి....

శ్రీ నేరెళ్ల ఆంజనేయులు:– రంగురాళ్ల వ్యవహారంలో సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేయిస్తారా?....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఫారెస్టు డిపార్ట్‌మెంట్‌లో కుంభకోణాలు జరిగాయి. అప్పట్లో వున్నటువంటి అధికారి తన అధికారాలను అతిక్రమించి టెండర్లను పిలిస్తే ఆ టెండర్లలో పాల్గొన్నవారి పేర్లు ఏమిటని మేము అడిగితే ఒక్క పేరును కూడా మంత్రిగారు చెప్పలేకపోయారు. పదిసార్లు జవాబు చెప్పినా ఒక్క పేరు కూడా చెప్పలేదు. ఇది సమంజసమా అని అడుగుతున్నాను. ఇక రెండవది ఏమిటంటే టెండర్స్‌ను కేన్సిల్ చేశాక ఏ.సి.బి.కి ఇచ్చారు అక్రమాలకు పాల్పడిన ఆ అధికారిపై ఏమి చర్య తీసుకొన్నారు? టెండర్లలో పాల్గొన్న కాంట్రాక్టర్లు ఎవరు? పూర్తి వివరాలు తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. శ్రీహరి:– అవి సీల్డ్ టెండర్స్. వాటిని ఓపెన్ చేయలేదు కాబట్టి ఆ వ్యక్తులు ఎవరు, టెండర్లలో పేర్కొన్న మొత్తం ఎంత మొదలైన వివరాలు బయటపడే అవకాశం లేదు....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఏజెన్సీ పేరు వుంటుంది కదా? పేర్లు చెప్పడానికి అభ్యంతరం ఎందుకు?.....

శ్రీ కె. శ్రీహరి:– ఇక ప్రిన్సిపల్ సి.సి.ఎఫ్. పై వచ్చిన ఆరోపణలపై ఏ.సి.బి. విచారణ జరిపి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది. ఆ రిపోర్టు గవర్నమెంట్ ఎగ్జామినేషన్‌లో ఉంది. త్వరలోనే చర్య తీసుకోవడం జరుగుతుంది.....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– ఏ.సి.బి. రిపోర్టు ఎప్పుడు వచ్చింది. దానిపై ఎప్పుడు చర్యతీసుకొంటారు?

శ్రీ కె. శ్రీహరి:– ఈ నెలలోనే రిపోర్ట్ సబ్మిట్ చేశారు. దానిపై త్వరలోనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నెక్స్టు క్వశ్చన్ తీసుకొంటున్నాను.....

శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):– మాకు అవకాశం ఇవ్వండి···· మా క్వశ్చన్ ఏమైంది?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ అవర్‌తోనే సరిపోతోంది. వెంకటేశ్వరరావుగారు లేరు····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ఇదెక్కడి అన్యాయం. మొదటి పేరు మాదే. మాకు అవకాశం ఇవ్వలేదు····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ అవర్‌తోనే టైం పోతోంది. క్వశ్చన్స్‌కే మొత్తం టైంను గడిపేద్దామంటే నాకేం అభ్యంతరం లేదు····

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, through you I want to make an appal to this House. Sir, we are on the third question itself. The Question Hour should be for one hour. Normal practice is after one hour, single supplementary should be there. If we go on like this, then we will have to suspend the Question Hour. That way we deprive ourselves of the opportunity of information, Sir. Government is not hiding anything. There is no reason for the Government to hide anything. I request the Hon'ble Members to kindly cooperate, so that we can finish the business according to the practices.

(ఈ సందర్భంలో సి·పి·ఎం·కు చెందిన గౌరవ సభ్యులు శ్రీ ఎన్· రాఘవరెడ్డి, శ్రీ ఎం· ఏ· గఫూర్, శ్రీ జక్కా వెంకయ్య మొదలైనవారంతా ఒక్కుమ్మడిగా లేచి నిలుచున్నారు)

శ్రీ ఎం·ఏ· గఫూర్:– వెంకటేశ్వరరావుగారి పేరు ఉంది. ఆయనను పిలవరా? మేము ఇక్కడ వున్నాం· ఆయన హౌస్ కమిటీ మీటింగ్‌కు వెళ్ళారు····

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రవీంద్రారెడ్డిగారిని పిలిచాను. ఆయన కూడా సిగ్నేటరీనే· టైంనంతా కేవలం క్వశ్చన్స్‌కే సరిపుచ్చుకొందామంటే నాకేం అభ్యంతరం లేదు· గఫూర్‌గారూ, కోఆపరేట్ చేయండి····

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– ప్రశ్న మొదట వేసింది మేము, మాకు అవకాశం ఇవ్వలేదు, వేరే వారికి ఇచ్చారు·

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– రవీంద్రారెడ్డిగారి పేరు ఉంది కాబట్టి వారికి అవకాశం ఇచ్చాను, క్వశ్చన్లకే మొత్తం టైంను గడుపుదామంటే నాకేం అభ్యంతరంలేదు, చెప్పండి....

12.30 మ. శ్రీ జక్కా వెంకయ్య:– అధ్యక్షా, మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. కోస్తా ప్రాంతంలో సీ ఫారెస్ట్‌ని, గ్రామాలకు తుఫానువల్ల ప్రమాదం వస్తుందని పెంచుతున్నారు. వాటిని నరికివేసినందున తీర ప్రాంతాలకు నష్టం జరుగుతోంది. తీర ప్రాంతాలకు జరిగే నష్టాన్ని ప్రభుత్వం ఎందుకు పరిగణనలోకి తీసుకోవడం లేదు? బాధ్యులెవ్వరు? చెట్లుపడిపోతే కొట్టరాదనే పాలసీని ప్రభుత్వం ఎందుకు మార్చింది?

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, శ్రీకాకుళంనుంచి నెల్లూరువరకు యూకలిప్టస్, సర్వి చెట్లను అప్పుడు గల ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ ఋణంతో పెంచింది. తుఫాను వల్ల దెబ్బతినకుండా ఈ చెట్లు పెంచడం జరిగింది. 2,500 హెక్టార్లలో ఈ చెట్లను కొట్టేయడానికి చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ శ్రీ సి.ఎన్. రావు ఇల్లీగల్‌గా టెండర్స్ పిలిచారు. టెండర్స్ విషయంలోనే కాదు, రంగు రాళ్ల విషయంలో కూడా ఫారెస్ట్ యాక్ట్ ప్రకారంగా సి.సి.ఎఫ్. జీ.ఓ. ఇవ్వరాదు. అప్పుడు బాధ్యతగల ఎం.ఎల్.ఏగా ఎర్రన్నాయుడుగారు ఉన్నారు. ఇప్పుడున్నారో లేదో తెలేదు....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఉన్నారు. నోటికి నల్లగుడ్డ కట్టుకుని ఇక్కడే ఉన్నారు. ప్లీజ్. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– బయట కూడా చెప్పాము. ఇప్పుడు కూడా చెబుతున్నాను. రంగు రాళ్ల త్రవ్వకాల గురించి సి.సి.ఎఫ్. ఇచ్చిన ఆర్డర్‌ను మీకు ఇస్తాను. అంతే కాకుండా ప్రజయ భాస్కర్ అని అప్పుడున్న మంత్రిగారికి సంబంధం గల వ్యక్తికి గ్రెనైట్‌ను కోట్లాది రూపాయల విలువచేసే దానిని టెక్కలిలో లీజుకు ఇచ్చారు. 12వ తేదీ డిసెంబరు, 1994 అప్పుడు గల సి.ఎం.గారు పదవీ ప్రమాణస్వీకారం చేస్తే, 13వ తేదీన ఈ సి.సి.ఎఫ్‌గారు ఒక సర్క్యులర్ ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే ఎంప్లాయిస్‌కు జారీ చేశారు. సి.ఎం.గారు ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలు చేస్తున్నారు, వారికి సహాయం చెయ్యాలి అని చెప్పి, బలవంతంగా ఆ ఎంప్లాయిస్‌నుండి ఒక రోజు జీతం ఇవ్వాలని వసూలుచేసి ఇచ్చారు. రూ. 2,50,000 ఆ విధంగా ఇచ్చారు. ఎంప్లాయిస్ ఒప్పుకోక పోయినా ఇచ్చారు. యూరియా, ఎరువులు కోట్లాది రూపాయల విలువచేసేవి నకిలీ ఎరువులు కొని, రూ. 3[illegible] లక్షల వరకు ప్రజల డబ్బు వృధా చేశారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్ట్ కూడా దాని మీద ఇచ్చారు. ఆ సి.ఎన్. రావుని వెంటనే సస్పెండ్ చెయ్యాలి. ఆయన 31 జనవరి, 95న రిటైర్.

కాబోతున్నారు. తరువాత చేసేదేం ఉండదు. కనుక ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఆ సి.ఎన్. రావుగారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలని. ఆ కరప్టెడ్ ఆఫీసర్‌ని సస్పెండ్ చెయ్యాలి.

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, సి.పి.ఎం. సభ్యులు జక్కా వెంకయ్యగారు అడిగారు. 1977లో తుఫాను, ఉప్పెన వచ్చాయి. తీరప్రాంత భూసారం దెబ్బతింది. భారీగా ఆస్థి నష్టం, ప్రాణ నష్టం జరిగింది. షెల్టర్ బెల్ట్ డెవలప్ చెయ్యాలనే భావంతో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకూ యూకలిప్టస్ చెట్లను పెంచారు. చెట్ల లైఫ్ 10 సంవత్సరాలు. వాటి లైఫ్ 15 సంవత్సరాలయింది. చాలా దెబ్బతిన్నాయి. వాటిని కట్ చెయ్యవలసిన అవసరముంది. అపుడున్న సి.సి.ఎఫ్. ప్రభుత్వంనుంచి ఉత్తర్వులు లేకుండా, గైడ్‌లైన్స్ ఫాలో కాకుండా టెండర్స్ పిలిచారు. అవి కూడా సరిగ్గా లేవనే ఉద్దేశంతో ఆనాడు ఆరోపణలు వస్తే సేల్స్ టెండర్స్‌ను క్యాన్సిల్ చెయ్యడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

వాటిని విక్రయించాలి. వాటి స్థానంలో షెల్టర్ బెల్ట్ డెవలప్ చెయ్యాలి. మూడు, నాలుగు సంవత్సరాలకు ఒకసారి కట్ చెయ్యాలి. అట్లాగే రంగురాళ్ల విషయంలో ఆరోపణలు చాలా వచ్చాయి. సి.ఎన్. రావు గురించి మాకంటే జనార్ధన్‌రెడ్డిగారికే బాగా పరిచయం. వారే రైడ్ చేశారు. దానిని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం ఈ చర్యతీసుకుంది. ఇష్యూని ఎ.సి.బి.కి ఇచ్చాము. ఆల్ పార్టీ ఎం.ఎల్.ఎలతో కమిటీ అక్కడకు వెళ్ళి వచ్చారు. ఎ.సి.బి. రిపోర్టు సిద్ధంగా ఉంది. ఆల్ పార్టీ రిపోర్టు కూడా ఇస్తే, రెండూ కోఆర్డినేట్ చేసి, వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నెక్స్ట్ క్వశ్చన్.

### జాతీయ రహదారులపై ట్రాఫిక్కుకు అటంకం

16-

*547-(వి)- సర్వశ్రీ ముక్కు కాశిరెడ్డి, సి. రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు), జంకె వెంకటరెడ్డి:- రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) టీ కొట్లు మున్నగునవి పెద్ద ఎత్తున చేసిన ఆక్రమణలవల్ల జాతీయ రహదారులపైన, ఆర్. అండ్ బి. రోడ్ల పైన ట్రాఫిక్కుకు గంటల తరబడి అటంకం కలుగుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ట్రాఫిక్కు సాఫీగా సాగుటకుగాను ఆక్రమణదారులను తొలగించుటకై తీసుకొనదలచిన చర్యఏమి?

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు):— (అ) కాదండీ.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ ఎం. కాశిరెడ్డి:— అధ్యక్షా, మంత్రిగారు చాలా సత్యదూరమైన విషయాన్ని చెప్పారు. ముఖ్యంగా గుంటూరునుంచి ఒంగోలుకు రాత్రి ప్రయాణం వారు చేశారో, లేదో? హైదరాబాదునుంచి నాగార్జునసాగర్, మాచెర్ల, కారంపూడి రోడ్డులో మంత్రుల కార్లే ట్రాఫిక్‌లో గంటల కొద్దీ ఇరుక్కుపోతున్నాయి. కారంపూడి, చిలకలూరిపేట, ఒంగులు మధ్యలో నేషనల్ హైవేలో టీ బంకుల వద్ద ఎన్నో లారీలు నిలబడి, రోడ్డు బ్లాక్ అవుతోంది. లారీలు ఆపుకోడానికి రోడ్డు ప్రక్కన స్థలాన్ని ఏర్పాటుచేసే విషయాన్ని ఆలోచిస్తారా? కమర్షియల్ ట్యాక్స్ చెక్‌పోస్టులవద్ద లారీలు ఆగి, నేషనల్ హైవే మొత్తం బ్లాక్ అవుతోంది. చెక్‌పోస్టుల వద్ద ప్రక్కగా స్థలాన్ని ఏర్పాటుచేసి, లారీలు ఆపే ఏర్పాటు చేస్తారా? చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. దీని మీద ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:— నేను ఎనక్రోచ్‌మెంట్స్ లేవు అని అనలేదు. ఆ దుకాణాల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోందన్నారు. దానివల్ల జామ్ కావడం లేదు. రోడ్డు మీద లారీలు ట్రాఫిక్ సెన్స్ లేకుండా డ్రయివర్స్ ఆపడంవల్ల జరుగుతోంది. ఆర్. అండ్ బికి సంబంధించి స్టేట్ రోడ్స్‌లో 84 వేల కి.మీ. ఆక్రమణలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సంబంధించి 14 వేల కి.మీ. ఆక్రమణలో ఉన్నాయి. టెంపుల్స్, టీ దుకాణాలు, బిల్డింగ్స్ ఉన్నాయి. ఆర్. అండ్ బి.కి వాటిని తొలగించే అధికారం లేదు. దానిపై రెవిన్యూ డిపార్టు మెంట్‌కి వ్రాశాము. తొలగించమని వ్రాశాము. దీనిపై క్రొత్తగా ఒక బిల్లు పెడుతున్నాము. తొలగించే అధికారం ఆర్. అండ్ బి.కి ఇవ్వమని చెప్పాము. సెంట్రల్ గవర్నమెంట్ ఆమోదం కోసం పంపాము. ఆమోదం వచ్చిన తరువాత తొలగించడానికి వెంటనే చర్యలు తీసుకుంటాము.

## ప్రైవేటు నర్సింగ్‌హోంలలో తగిన పరికరాలు

17—

*1607— సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి, పి. జనార్ధన్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి, జె.సి. దివాకరరెడ్డి, ఎం. శశిధర్‌రెడ్డి, డి. నాగేందర్, ఇ. ప్రతాపరెడ్డి, సి.కె. జయ చంద్రారెడ్డి, కె. వెంకటరెడ్డి (దుగ్గిరాల), పి. రాజశేఖరం:— వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో అనేక ప్రైవేటు నర్సింగ్ హోంలలోను, క్లినిక్‌లలోను తగినంత సిబ్బందిని నియమించకపోవడము, పరికరాలవంటి కనీస సౌకర్యాలు కూడా లేవన్న విషయం వాస్తవమేనా;

(అ) ప్రైవేటు నర్సింగ్ హోంలలోను, క్లినిక్‌లలోను కనీస సౌకర్యాలను అందించ కుండా రోగులను దోచుకుంటున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) ప్రైవేటు నర్సింగ్ హోంలను క్లినిక్‌లను నియంత్రించడానికి, క్రమబద్ధం చేయడానికి ప్రస్తుతం చట్టం లేనందున అటువంటి ఒక చట్టం తేవడానికి ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందా;

(ఈ) అయినచో, ఎప్పటిలోగా అటువంటి చట్టాన్ని తేసుకురాగలరు?

ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి (డాక్టర్ మెట్ల సత్యనారాయణ):– (అ) రాష్ట్రంలోని ప్రైవేటు నర్సింగు హోంలు, క్లినిక్కులలో నియమించే సిబ్బంది సంఖ్య లేదా సమకూర్చే సౌకర్యాలకు సంబంధించి చట్టపరంగా నిర్ధిష్టపరచిన ప్రమాణాలు ఏవి ప్రస్తుతం లేవు.

(అ) పై (ఎ) సమాధానం దృష్ట్యా ఈ ప్రశ్నకు స్పష్టంగా సమాధానం ఇవ్వటం కష్టతరమవుతుంది. వివిధ రకాల సేవలకు రేట్లను చట్టపరంగా నిర్ధిష్టపరచనందున స్పష్టమైన సమాధానం ఇవ్వడం కష్టమవుతుంది.

(ఇ), (ఈ) ప్రైవేటు నర్సింగు హోంలు, క్లినిక్కులను నియంత్రించి, క్రమబద్ధీ కరించేందుకు చట్టం చేయటానికి చర్యలు తేసుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కార్పొరేటు ఆసుపత్రులకు సంబంధించి శాసనసభ ఒక సభాసంఘాన్ని కూడా నియమించింది. ఈ విషయానికి సంబంధించి కూడా సభా సంఘం, నివేదిక రూపంలో తమ సలహాలను ఇవ్వాలని ప్రభుత్వం వాంఛిస్తున్నది.

12.40 మ. శ్రీ జె.సి. దివాకరరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ ఈ హాస్పిటల్స్ విషయంలో బిల్ ప్రవేశపెడదాము అంటున్నారు. ఇది వర్గీకరణ ఎప్పుడు చేస్తారు? ఏ రకంగా చేస్తారు? ప్రభుత్వంకొన్ని బెనిఫిట్స్ వాటికి ఇచ్చింది. బెనిఫిట్స్ పొందిన హాస్పిటల్స్‌లో బీదవారికి ఎంతమందికి ఫ్రీగా వైద్యం చేస్తున్నారు? ఆ లెక్కలున్నాయా? ఇవ్వాళ ప్రభుత్వం అన్ని ఫెసిలిటీస్ ఇస్తున్నది. వారు ఏమి చేస్తున్నారన్నది ఎవరయినా చేస్తున్నారా? ప్రతి నెలా ఎకౌంట్సు వస్తున్నాయా?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, తమరి ద్వారా సభ్యులకు తెలియ చేస్తున్నాను. కార్పొరేషన్ హాస్పిటల్స్ పరిశీలించడం కోసం శాసనసభ ఒక సభా సంఘాన్ని నియమించింది. వారు అన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ తిరిగి అక్కడి సమాచారం సేకరిస్తున్నారు. కొన్ని హాస్పిటల్స్ ఇప్పటికే తనిఖీ చేసి సమాచారం సేకరించారు. అదే విధంగా కార్పొరేట్ హాస్పిటల్స్ నియమనిబంధనల ప్రకారం 10 శాతం ఇన్‌పేషెంట్స్‌ను, 40 శాతం ఔట్ పేషెంట్స్‌ను చూడాలని ఉంది. ఆ విధంగా జరిగిందా, లేదా అన్నది హౌస్ కమిటీ వారు వెళ్లి

రికార్డులు పరిశీలించి దాని యొక్క రిపోర్టును వారు తయారుచేయడం జరుగుతోంది ఆ కమిటీ వారు నివేదికను ఇవ్వాలి. సాధ్యమైనంత త్వరలో నివేదిక తెప్పించుకుని గౌరవ సభ్యులకు తెలియచేస్తాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, . . .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దీని పైన హౌస్ కమిటీ ఉంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత చూద్దాము.

డాక్టర్ ఎం శశిధర్‌రెడ్డి:- అధ్యక్షా, నర్సింగ్ హోమ్స్, అదే విధంగా క్లినిక్స్ క్రమబద్ధం చేయడానికి చట్టం ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్న విషయం మంత్రిగారు చెప్పారు. గతంలో ప్రభుత్వం ఒక నిర్ణయంతీసుకుంది 'డిస్పోజల్ ఆఫ్ హాస్పిటల్ వేస్ట్' చేయడానికి కావలసిన రూల్స్ ఫ్రేం చేయడం జరిగింది అది ఎంత వరకూ అమలు జరుగుతోంది? వాటిని అమలుపరచడం ఎంతవరకూ సాధ్యపడుతున్నది? అమలు జరుపుతున్నారా?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- ప్రశ్న మరోసారి అడగండి

డాక్టర్ ఎం. శశిధర్‌రెడ్డి:- డిస్పోజల్ ఆఫ్ హాస్పిటల్ వేస్ట్ చేయడానికి కావలసిన రూల్స్ ఫ్రేం చేయడం జరిగింది ఎంతవరకూ అమలుజరుగుతోంది సర్జరీ చేసినప్పుడు కాని, మిగతా సందర్భాలలో బ్యాండేజెస్ వేసినప్పుడు కాని అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రైవేటు, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో అనేక హాస్పిటల్స్‌లో వాటిని అమలుజరపాలని అన్నాము. ప్రత్యేకంగా ఎయిడ్స్ లాంటి అంటు వ్యాధులు ప్రబలడానికి అవకాశం ఉంది అంటు వ్యాధులను నివారించడానికి గతంలో హాస్పిటల్ వేస్ట్ గురించి రూల్స్ ఫ్రేం చేయడం జరిగింది. ఆ విధంగా అమలు జరుగుతున్నదా?

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:- అధ్యక్షా, తమరిద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను. ఈ డిస్పోజబుల్ మెటీరియల్ ఏదయితే ఉన్నదో దాని ద్వారా కొన్ని వ్యాధులు సంక్రమిస్తున్నాయని గౌరవ సభ్యులు తెలియచేశారు. అటువంటి డిస్పోజబుల్ మెటీరియల్‌ను యూజ్ చేయకుండా డిస్పోజ్ చేయడం జరుగుతోంది

(అంతరాయం)

సెంట్రల్ గవర్నమెంట్ కొన్ని రూల్స్ ఫ్రేం చేయడం జరిగింది దాని ప్రకారం రూల్స్, రెగ్యులేషన్స్ పాటిస్తూ నిబంధనలకు లోబడి ఫ్రేం చేయడం జరుగుతోంది.

(శ్రీ పి. జనార్దన్‌రెడ్డి, డాక్టర్ ఎం. శశిధర్‌రెడ్డి, శ్రీ జె సి. దివాకరరెడ్డి, ఒక్కసారిగా లేచి నిలబడి సరయిన సమాధానం రాలేదని అభ్యంతరం తెలియచేశారు)

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు ఇప్పుడు వేసిన ప్రశ్నకు సంబంధం లేదు· అయినప్పటికీ సమాధానం చెబుతున్నాను· సెంట్రల్ గవర్నమెంట్ గైడ్ లైన్స్ ప్రకారం తప్పకుండా హాస్పిటల్‌లో ఏదయితే డిస్పోజబుల్ మెటీరియల్ ఉందో గైడ్‌లైన్స్ ప్రకారం వాడడం జరుగుతోంది· తప్ప దానిని అతిక్రమించి చేయడం జరగదు· ఒకసారి వాడేసింది డిస్పోజ్ చేయడం జరుగుతోంది తప్పించి దానిని అతిక్రమించి ఏ చర్యలు తీసుకోమని తెలియచేస్తున్నాను·

శ్రీ జె·సి· దివాకరరెడ్డి:– ఏమి సమాధానం సర్ అది?

(అంతతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– క్వశ్చన్ నెం· 934·

(అంతరాయం)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఒక్క విషయం సర్·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దీనికి ఒక పరిమితి ఉంది·

శ్రీ ఇ· ప్రతాపరెడ్డి:– పూర్తిగా గౌరవ సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాదానం రాలేదు సర్· వేరే ప్రశ్న ఎలా తీసుకుంటారు? పూర్తి సమాధానం ఇప్పించండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– సర్· ఈ ప్రశ్నా, జవాబు విన్నాము· మాకేమయినా అనుమానం వస్తే అడగడానికి మీరు అనుమతి ఇవ్వనంటే ఎట్లా? శశిధర్‌రెడ్డిగారు వేసిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం చెప్పారు· డిస్పోజబుల్ నీడిల్స్ కావి, బ్యాండేజెస్ కానీ, ఏదయినా డిస్పోజబుల్ మెటీరియల్‌ను వాడిన తరువాత పారవేయడానికి ఎటువంటి చర్య తీసుకుంటున్నారు అంటే వాటిని ఉపయోగించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాము అంటే ఈ రాష్ట్రంలో హాస్పిటల్స్‌లో పారేయబడ్డ వాటిని మళ్ళీ ఉపయోగిస్తున్నారా? అదేమి జవాబు? మాకు తెలియడం లేదు·

12·50 మ· డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, వారు ప్రశ్న వేసే విధానం నన్ను కొంత కన్‌ఫ్యూజ్ చేసింది· సెంట్రల్ గవర్నమెంట్ డిస్‌పోజబుల్ మెటీరియల్ గురించి కొన్ని గైడ్‌లైన్స్ ఇచ్చింది· ఆ గైడ్ లైన్స్ ప్రకారం వాటిని తిరిగి ఉపయోగించ కుండా డిస్‌పోజ్ చేయడం జరుగుతుంది·

(ఇంటరప్షన్స్)

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాట్లాడడానికి ప్రయత్నంచేసారు)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ప్రశ్న తమరు ఆలకించండి. దయచేసి వినండి. అటువంటి సందర్భములో తమరే అడిగి క్లారిఫై చేస్తే గోల వుండదు. డిస్పోజబుల్ మెటీరియల్‌ను పార వేయడానికి సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ఎందుకు? చెత్తబుట్టలో పడవేయవచ్చుకదా? మీరు క్లారిఫికేషన్ చేయిస్తే యీ సమస్య రాదు.

డాక్టర్ ఎం. శశిధర్‌రెడ్డి:– అధ్యక్షా, నేను గతంలో ఎన్విరాన్‌మెంట్ మంత్రిగా వున్న రోజుల్లో, యిదే హౌసులో ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ, హాస్పిటల్స్‌లో వేస్టు గురించి కొన్ని రూల్స్ ఫ్రేమ్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. హాస్పిటల్ డిస్పోజబుల్స్ గురించి సమగ్రమైన చట్టం ఏదీ లేదని, నియంత్రణ ఏదీ లేదని చెప్పడం జరిగింది. అలాంటప్పుడు క్లినిక్‌లు, నర్సింగ్‌హోంలలో డిస్పోజబుల్ మెటీరియల్ గురించి గతంలో ఫ్రేమ్ చేయబడిన రూల్సును ఏవిధంగా ఉపయోగిస్తున్నారు? 'In what way are you able to control the disposal of hospital waste? 'That is my question, Speaker, Sir.

డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు:– అధ్యక్షా, తమద్వారా ముందు గౌరవ సభ్యులకు తెలియచేశాను. సెంట్రల్ గవర్నమెంటు ఏ విధంగా రూల్సు అండ్ రెగ్యులేషన్స్‌ను ఫ్రేమ్‌చేసిందో దానిని స్టేట్ గవర్నమెంటు అమలుచేస్తుంది. అనుబంధ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– వారు రూల్సు ఫ్రేమ్ చేశారు. ఆ రూల్స్ మంత్రిగారి దగ్గర లేవు. యీ సమస్య పరిష్కారం అయ్యేటట్లు లేదు. కాబట్టి తమద్వారా మంత్రిగారికి చెపుతున్నాను. ఈ పారేసే మెటీరియల్ ఏది అయితే ఉందో దానిని కేంద్రానికి పంపించండి? వారు చూసుకుంటారు.

(ఇంటరప్షన్స్)

### హైదరాబాదు నగరానికి విద్యుత్ ఉత్పాదక ప్లాంటు

18–

*934– సర్వశ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ (చాంద్రాయణగుట్ట), ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకత్‌పురా), డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్), సి. విఠల్‌రెడ్డి, సిహెచ్. రాజేశ్వరరావు, కె. సుబ్బరాజు, వంకా సత్యనారాయణ:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలకు ప్రత్యేక విద్యుదుత్పాదక ప్లాంటును నెలకొల్పుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, ఎప్పటిలోగా పనిని చేపడతారు?

ముఖ్యమంత్రి తరపున చిన్న నీటి వనరుల శాఖమంత్రి (శ్రీ టి. నాగేశ్వరరావు) :– (అ) అవునండీ. హైదరాబాదు మెట్రో ప్రాంతంలో 650 మెగావాట్ల కంబైన్డు సైకిల్ నాఫ్తా ఆధార థర్మల్ విద్యుత్ స్టేషనును ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమయింది.

(ఆ) ఆ విద్యుత్ స్టేషను పనులకు సంబంధించిన ప్రాథమిక పనులు ప్రారంభించడం జరిగినది. జాతీయ థర్మల్ విద్యుత్ సంస్థ ప్రాథమిక అంచనాల ప్రకారం, 200 మెగావాట్ల మొదటి గ్యాసు టర్బైనెట్ 1998, అక్టోబరు నాటికి పూర్తవుతుంది.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:– అధ్యక్షా, ట్విన్ సిటీసులో పవర్ గురించి చాలా యిబ్బందులున్నాయి. ఎన్నో సంవత్సరాలనుంచి సెపరేట్ పవర్ జనరేషన్ గురించి యీ అసెంబ్లీలో డిస్కషన్ చేయడం జరిగింది. 250 మె.వా. పవర్ స్టేషన్ చాలా రోజులనుంచి పనిచేయడం లేదు. నేషనల్ గ్రిడ్‌నుంచి డైరెక్టుగా ట్విన్ సిటీస్‌కు సప్లయిచేస్తారా? అన్ని సబ్‌స్టాండర్డ్ ట్రాన్స్‌ఫార్మర్లు వున్నాయి. నిన్న ముఖ్యమంత్రిగారు రూ. 30 కోట్లు ట్రాన్స్‌ఫార్మర్లకొరకు యిచ్చారని ప్రకటన వచ్చింది. ఒక లొకాలిటీలో 250 వాట్ల లోడ్ అవసరమైతే 100 వోల్టుల ట్రాన్స్‌ఫార్మర్లు పెడుతున్నారు. అందువల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. రెగ్యులర్‌గా యీ ప్రాక్టీసు వున్నది. లోవోల్టేజీ పెట్టి హై వోల్టేజీ యూజ్ చేస్తున్నాము. నేషనల్ గ్రిడ్‌నుంచి సెపరేట్ జనరేషన్ పెడతారా లేదా చెప్పండి?

శ్రీ టి. నాగేశ్వరరావు:– గౌరవ సభ్యులు కొత్త పవర్ స్టేషన్ గురించి అడుగుచున్నారు. ప్రభుత్వం యొక్క అంచనా, విధానం ప్రకటించడం జరిగింది. గౌరవ సభ్యులు ట్రాన్స్‌ఫార్మర్ లోవోల్టేజి, హై వోల్టేజి గురించి అడుగుతున్నారు. దానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా వున్నది. వచ్చే నెలలో 500 ట్రాన్స్‌ఫార్మర్లను సాంక్షన్ చేసి పెట్టుకోవాలని ముఖ్య మంత్రిగారు జిల్లా కలక్టర్లకు ఆదేశాలు యిచ్చారు. వచ్చే నెల రెండు వేల ట్రాన్స్‌ఫార్మర్లను తీసుకుని ఎక్కడ లోవోల్టేజి వుంటే అక్కడ లోవోల్టేజి తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## బొబ్బిలి సమీపాన లచ్చయ్యపేట వద్ద చక్కెర కర్మాగారం

19–

*544–(టి)– శ్రీ ఎస్.వి. చినఅప్పలనాయుడు (బొబ్బిలి) :- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజాం షుగర్స్ ఆధ్వర్యంలో బొబ్బిలి సమీపాన లచ్చయ్యపేట వద్ద చక్కెర కర్మాగారం నిర్మాణం నిర్ణీత సమయంలో పూర్తికాని విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, కర్మాగారాన్ని పూర్తిచేయుటకు తీసికొన్న చర్యలేవి?

ముఖ్యమంత్రి తరపున పంచాయతీరాజ్ శాఖమంత్రి (శ్రీ కె. విద్యాధరరావు) :– (అ) అవునండీ. ఆ ఫ్యాక్టరీ పనిని పూర్తిచేసి, 1995 జనవరి నాటికి ప్రారంభించటానికి

చర్యలు తీసుకొనడము జరుగుచున్నది. ఆ ఫ్యాక్టరీని సకాలంలో ప్రారంభించటానికి వీలుగా పనిని పూర్తి చేయడానికి మెసర్సు బిన్నీతో సంప్రదించటం జరుగుతున్నది

శ్రీ ఎస్ వి. చిన అప్పలనాయుడు:- గత నాలుగు సంవత్సరాలుగా సమ్మెకొనసాగుతున్నది. గత రెండు సంవత్సరాలనుంచి ఓపెన్ చేస్తామని చేయడం లేదు ఎందుకు? ప్రభుత్వం కాలయాపన చేయడంవల్ల అక్కడ వున్న రైతాంగానికి సరైన రికవరీ రాక చాలా నష్టపోవడం జరిగింది. మంత్రిగారు జనవరిలో ఓపెన్ చేస్తామని చెప్పారు అక్కడ వున్న రైతాంగానికి ఏ విధమైన పేమెంటు ఇవ్వదలచుకున్నారు? 8.5 రికవరీ వున్నటువంటి వారికి పేమెంటు ఇవ్వలేదు. ఆ బ్యాలెన్సు పేమెంటు యీ సీజన్‌లో ఏవిధంగా యిస్తారు? రెండు ఫ్యాక్టరీలను మర్జ్ చేస్తున్నారు. రెండింటిలోనూ ప్రాయిస్తుటి ప్రైసెస్ ఇస్తారా? దయచేసి మంత్రిగారు చెప్పాలి?

శ్రీ కె. విద్యాధరరావు:- అది వాస్తవమే అధ్యక్షా. రెండు సంవత్సరాలు డిలే కావడంవల్ల జరిగింది. ఎవరు అయితే పెట్టుబడి పెట్టాలో వారు పెట్టకుండా నిరాకరించడం జరిగింది. ఎన్.ఎస్.ఎఫ్. నుంచి ప్రస్తుతం పెట్టుబడి రావడం జరుగుతున్నది. పని చురుకుగా జరుగుతున్నది. క్రషింగ్ కూడా ప్రారంభించబోతున్నారు. మెసర్స్ బిన్నీ మిల్స్ వారికి లెటర్ కూడా యివ్వడం జరిగింది. రేపు డిసెంబరులో ట్రయల్ క్రషింగ్ జరుగుతుంది. 20 తారీఖున జరుగుతుంది. లాసెస్ గురించి చెప్పారు. వారు వేసిన సీజన్‌లో, సకాలంలో ప్రారంభించలేదు కాబట్టి రైతులకు నష్టం జరిగింది కాబట్టి, అది పరిశీలనచేసి ఏ విధంగా చర్యతీసుకోవాలో ఆలోచిస్తామని మనవిచేస్తున్నాను.

## ఆర్.టి.సి. బస్ స్టేషన్లలో దుకాణ సముదాయాలు

20-

*1136- సర్వశ్రీ టి. భద్రయ్య (పాలకొండ), టి. లక్ష్మణరావు (నర్సన్నపేట):- రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆర్.టి.సి. బస్ స్టేషన్లలో దుకాణ సముదాయాలను నిర్మించుచున్న విషయం వాస్తవమేనా;

(ఆ) వాటిని ఏ ప్రాతిపదికపై వ్యాపారస్థులకు కేటాయించుచున్నారు;

(ఇ) ప్రస్తుతం వాటినుండి వస్తున్న ఆదాయం ఎంత?

రవాణా, రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ ఎన్. హరికృష్ణ):- (అ) అవునండి.

(ఆ) దిన పత్రికలలో టెండరు ప్రకటనను ప్రచురించి టెండర్లను కోరడం ద్వారా దుకాణాలను కేటాయించడం జరుగుతున్నది. అత్యధిక లైసెన్సు రుసుం యివ్వజూపిన టెండరుదారుకు టెండరు కమిటీ టెండర్లను ఖరారు చేస్తుంది.

(ఇ) ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ బస్ స్టేషన్లలోని దుకాణాలు / స్టాల్సు నుండి సంవత్సరానికి లైసెన్సు రుసుము క్రింద దాదాపుగా రూ. 7.4 కోట్ల ఆదాయం లభిస్తుంది.

శ్రీ టి. లక్ష్మణరావు:- ఆర్.టి.సి. కాంప్లెక్సులో పెద్ద స్థాయిలో దుకాణాలకు లైసెన్సులు యిచ్చారు. ఆర్.టి.సి.కి ఆదాయం పెరగడమే కాకుండా ప్రయాణీకుల అవసరం మేరకు ఒకేచోట వస్తువులు కొనుక్కోవడానికి వీలు వుంటుంది. అయితే, యీ దుకాణాల కేటాయింపులో ఒకే రకమైన వస్తువులు అమ్మడానికి ప్రయత్నం చేయడం జరుగుతున్నది. అన్నిరకాల వస్తువులకు కేటాయింపులు యిస్తే ప్రయాణీకులకు అవసరమైన వస్తువులను, డిపార్ట్మెంటల్ షాపులో కొనుక్కొంటారు. ఇప్పటివరకు రాష్ట్రంలో ఎన్ని బస్ స్టాండులున్నాయి? ఎన్నిటిలో యీ సముదాయాలు వున్నాయి? మిగతాచోట్ల దుకాణాల సముదాయాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? దుకాణాల కేటాయింపు విషయంలో యూనిఫామ్‌గా ఒకే పాలసీని ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. హరికృష్ణ:- 412 బస్ స్టాండులు ఉన్నాయి. అలాగే, స్టాల్స్ 2816 వున్నాయి. వాటివల్ల ఆదాయం 7.4 కోట్లు వస్తుంది. అన్నిరకాల షాపులు కూడ బస్ స్టాండులో వుండడం జరుగుతుంది.

## ప్రకటన

### వాయిదాపడిన ప్రశ్నలను మరుసటి రోజుకు వాయిదావేయుట గురించి

Mr. Deputy Speaker:- The postponed questions (*549 and *1989) are postponed to tomorrow.

## సభా కార్యక్రమము

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I want to make an appeal through you to the House. Today has been an extraordinary day in the sense that we have lot of work on our agenda. Besides this, our question hour has taken unusually long time. My request through you to the House is that since the Members are interested in the discussion on power, let us postponed the rest of the business. Let us finish those two small Bills and go to the power discussion. During the previous five sittings, we have not taken up those Bills. Atleast, now we can finish those two Bills and go to the discussion so that the Members who are agitated over the power issue can get some

justice. It is listed for short discussion at the end and we can take it up.

నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు
(అనుబంధము - 1)

సంతాప ప్రతిపాదన

"ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు డాక్టర్ బి.వి.ఎల్. నారాయణగారి మరణంపట్ల యీసభ ప్రగాఢ, సంతాపాన్ని, సానుభూతిని శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తెలియచేస్తున్నది."

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- డాక్టర్ నారాయణగారు 1957లో ఒంగోలు నియోజక వర్గమునుండి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. వీరు ప్రముఖ శస్త్ర వైద్య నిపుణులు. తేదీ 12.12.95న మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటిద్దాము.

(సభ్యులు రెండు నిముషాలు మౌనం పాటించారు)

సభా కార్యక్రమము

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చెర్ల):- అధ్యక్షా....

(ట్రెజరీ బెంచెస్‌నుంచి అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- వాట్ యీజ్ దిస్?.... ఏమంగ తమాషా యిది?

(ఇంటరప్షన్స్)

మహిళా శాసనసభ్యురాలిని ఎలా గౌరవిస్తున్నారు? అధ్యక్షా, ప్రజా సమస్యలపై స్పందించి మాట్లాడవలసిన అవసరం ఎంతైనా వున్నది. నేను యింతకు ముందే చెప్పాను. మళ్ళీ, మళ్ళీ అడుగుతున్నాను. దయచేసి, ఎవరు అయితే సస్పెండు చేయబడ్డారో ఆ సభ్యులను పిలిపించండి. వారి సస్పెన్షన్‌ను రివోక్‌చేసి హౌసులోకి ఎలా చేయాల్సిందిగా కోరుచున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there are certain things that have to be understood. First of all, we are all for Members to part take in the proceedings of the House in a

democratic fashion. When the Speaker is sought to be made an instrument of ridicule and parliamentary democracy sought to be short-circuited, it is our duty to protect the Speaker. Sir, if they are clear and apologise to the House, I will be the first person to move the resolution withdrawing their suspension. Let them apologise to the Chair, I have no objection.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- మీరు రికార్డులు తెప్పించండి? ఆ ఇన్సిడెంటు చూడండి. ఆరోజు స్పీకరుగారినిగాని, సభనుగాని అగౌరవపరచలేదు. ఆరోజు సభ్యులు ఆ విధంగా షర్ట్సులను వేసుకున్నందుకు సస్పెండు చేశారు. బ్లాకు షర్ట్స్ వేసుకుని, స్లోగన్స్ వ్రాసుకోవడం జరిగింది. 'చంద్రబాబునాయుడు, వెన్నుపోటుదారు నశించాలి' అనే మాటను వ్రాసుకోవడం జరిగింది. దాని మీదనే సస్పెండు చేయడం జరిగింది. అందుకని సస్పెండు చేశారు. తమరుకూడా చెప్పారు. షర్ట్స్‌ను రిమూవ్ చేయండి; హౌసులోకి ఎలా చేస్తాను అన్నారు. షర్ట్స్ రిమూవ్‌చేసుకుని వస్తే నేను హౌసులోకి ఎలా చేస్తాను అన్నారు. అదే కాకుండా, గౌరవ సభ్యులు శ్రీ జనార్ధన్‌రెడ్డిగారుగాని, శ్రీ పి. నాగేశ్వర రావు గాని, శ్రీ రాఘవరెడ్డిగారు గాని, శ్రీ విద్యాసాగరురావుగారి గాని, ఇండిపెండెంటు సభ్యులుగాని మిగతా సభ్యులు గాని....

(అధికారపక్షం సభ్యులనుంచి అంతరాయం)

అందరూ చూశారు. ఆరోజు షర్ట్సులు వేసుకుని వచ్చినప్పుడు వారి అభిప్రాయాలు అడిగి నపుడు వారు చెప్పారు. స్పీకరుగారిని అగౌరవపరచే సమస్య ఉత్పన్నం కాలేదు. ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. స్పీకరుగారిని అగౌరవపరచలేదు. తమరిని రిక్వెస్టు చేస్తున్నాను. సభ్యుల సస్పెన్షన్‌ను రివోక్ చేసి, చర్చలో పార్టిసిపేట్ చేసుకోవడానికి తమరు అనుమతించాలని కోరుచున్నాను. ——————————

1.10 మ. Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, it is not that the Hon'ble Member is not aware of it. Sir, parliamentary practice definitely places the office of the Speaker above these petty incidents that are happening. The Speaker is the symbol of this House. Sir, it is the duty of this august House to protect the Speaker not only inside the House bt also outside the House. Sir, we are democrats, Hon'ble lady Member is also a democrat, in the sense that now she is becoming a selective democrat. This is an unfortunate situation in which we are placed Sir. It is our duty to protect democracy inside and outside the House, and I will be second

to none in protecting democracy. Sir, we have nothing against the Hon'ble colleague. They are selected representatives of the people as much as we are. They have every right to partake in the debate. They can just say that they are sorry for what they have done against the Speaker and even as a standby they can say that what they are doing is against the Government. It is the duty of the Government to protect itself and it is the duty of the House to protect the Speaker. This House's duty we cannot give up as the Members of this House. That is my submission through you to her and to other Members also. Let them apologise to the Speaker, we have no objection.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిజొల్యూషన్‌ను యూనానిమస్‌గా పాస్ చేసి వుండవచ్చు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, ఆ కాజీవల్ల ~~సస్పెండ్ కాలేదు. నల్ల డ్రెస్~~ వేసుకున్నందుకు సస్పెండ్ అయినారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దయచేసి కూర్చోండమ్మా.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి (పరవాడ):- అధ్యక్షా, ముద్దుకృష్ణమనాయుడుగారు కూడా ఒక మెంబర్లే కదా. ఆయన.... గేటు దగ్గర....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సత్యనారాయణమూర్తిగారూ, కూర్చోండి.

(బెల్)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు జీరో అవర్ తీసుకుందాము.

శ్రీ అసదుద్దీన్ ఒవైసీ (చార్మినార్):- ఆనరబుల్ స్పీకర్ సర్....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, జీరో అవర్‌కు వచ్చే ముందు హౌస్‌ను ఆర్డర్‌లో వుంచాలి. ఉదయంనుండి మనం చూస్తూనే వున్నాము ఎంత డిస్టర్బెన్స్ అవుతున్నదో. శ్రీమతి ప్రతిభాభారతిగారు ఒక విషయం చెప్పారు. మనమందరం రిజొల్యూషన్ పాస్ చేసిన విషయం వాస్తవమే. సమావేశాలు నడపడంలో మధ్య నాలుగు రోజుల గ్యాప్ వచ్చింది. అసెంబ్లీ ప్రోరోగ్ కావడంలో ఆలస్యం అవుతే, ఆ సభ్యులు చాలా రోజులు

సస్పెండ్ అయ్యే అవకాశం వుంటుంది. నేను తమద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను. పునరాలోచించడంలో తప్పు లేదు అని.

(ఇంటరప్షన్స్)

I was a party to the resolution. నో డౌట్. దానికి కట్టుబడి వున్నాము. మధ్య గ్యాప్ వచ్చింది. ఇది ఎలా వుంటుందంటే, హ్యాంగ్ కాకపోతే స్పీకర్‌గారి మీద హౌస్ సమన్ చేసే అవకాశం వుంటుంది. ఎన్ని రోజులంటైనా కావచ్చు. పునరాలోచన చేయవలసిన అవసరం వుంది. అధ్యక్షా, తమద్వారా ప్రతిభా భారతిగారికి కూడా మనవిచేస్తున్నాను. అధ్యక్షా, నిరసన అనేది చాలా పవిత్రమైన అంశం. అన్ని రాజకీయ పార్టీలు తమకు తోచిన విధంగా నిరసన పాటించవచ్చు. అది సహజం. స్వాతంత్ర్య పోరాటక్రమంలో కూడా నిరసనకు ఎంతో ప్రాధాన్యత వుంది. దాన్ని అవమానపరచడం సమంజసం కాదు. నిరసన క్రమంలో వారు ముక్కుకు (శ్రీమతి కె. ప్రతిభా భారతి తదితరులు) బట్టలు కట్టారు. ఒక్కొక్కసారి బట్టలు వదిలిపెడుతున్నారు. ప్రతిభాభారతిగారికి ముక్కుకు బట్టలేదు. అధ్యక్ష మహాశయా, ఒక్క మనవిచేస్తున్నాను. కేవలం శాసనసభా కార్యక్రమాలను భంగపరచడంకోసం శ్రీ ఎన్.టి. రామారావుగారు ఈ విధంగా చేయడం సమంజసం కాదు. ఎన్.టి. రామారావుగారు శాసనసభకు వచ్చి ముఖ్యమంత్రిగారిని నిలదీయాలి. వారికి అన్నీ అవకాశాలు వున్నాయి. ఈ విధంగా ప్రతి రోజు చేస్తే ప్రజలకు అనుమానం వస్తుంది. ఎన్.టి. రామారావుగారు, చంద్రబాబునాయుడుగారు ఒకటే అనే అనుమానం ప్రజలకు వస్తుంది. పరోక్షంగా చంద్రబాబునాయుడుగారిని సమర్థించడం కోసం ఇటువంటి కార్యక్రమాలను వారు (ఎన్.టి. రామారావు) చేయిస్తున్నారు అనే ఆలోచన కలిగే ప్రమాదం వుంది. ఈ విషయం తెల్పిచెప్పవలసిన అవసరం వుందని తమద్వారా ప్రతిభా భారతిగారికి మనవిచేస్తున్నాను. ఎందుకంటే మిగతావారు మాట్లాడే పరిస్థితిలో లేరు. ఆ బట్టలు కూడా కొంతమంది గట్టిగా, కొంతమంది లూజుగా కట్టారు. చంద్రశేఖర్‌గారు ముక్కు, నోరు కూడా గట్టిగా మూసి బట్ట కట్టినందున వారి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఏ విధంగా వున్నాయో అనేదికూడా ఆలోచించవలసివున్నది. వారికి ఎటువంటి ప్రమాదం రాకుండా చూడాలని మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, through you I want to bring a matter to the notice of the Hon'ble Floor Leader of the B.J.P. This is a serious matter. No doubt, he has lightened the mood by generating some humour. Humour is welcome but we stand by a certain convictions. We cannot let the office of the Speaker become humourous one. Now, we are not asking all the Members to come and apologise. The same Hon'ble Smt. Prathibha Bharathi can apologise for all of them to the Hon'ble Speaker and we are willing, as I said I am the second to none to move the resolution. But if they keep going

on denigrating the office of the Speaker, we cannot simply swallow the proceedings as the parliamentarians of some reputation. Sir, should we not utilise the brain given by the God? That is only our contention. Nothing more and nothing less. Let her apologise on behalf of all of them including Mr. N.T. Rama Rao, we have no objection. Let her do that and I will be the first to move the resolution.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆరోజు రిజొల్యూషన్ పాస్ చేశాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ శాసనసభలో, బయటకూడా రెండుగా చీలిపోయింది. శాసనసభలో ఎన్.టి. రామారావుగారి గ్రూప్, చంద్రబాబు నాయుడుగారి గ్రూప్ వేరు, వేరుగా వున్నాయా లేదా అనేది రూలింగ్ యివ్వవలసిందిగా మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రజలకు సంబంధించిన ఎన్నో ముఖ్య విషయాలు చర్చించడానికి యిక్కడకు వచ్చాము. ఈనాడు రైతులు, కార్మికులు, ప్రజలు కరెంట్ లేక ఎన్నో యిబ్బందులకు గురి అవుతున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఎన్.టి. రామారావు గ్రూప్ కానివ్వండి, చంద్రబాబునాయుడు గ్రూప్ కానివ్వండి, వారికి ప్రజల మీద ఎటువంటి అభిమానం లేదు సర్.

(ఇంటరప్షన్స్)

నేను మనవిచేసేది ఏమంటే, వారికి ప్రజలమీద ఏమాత్రం ప్రేమ లేదు. ముఖ్యంగా ఎన్.టి. రామారావుగారు 40 సంవత్సరాల కాలం ఏవిధంగా సినిమాలలో యాక్టు చేస్తూ పోయారో, అదే విధంగా అసెంబ్లీకి కూడా తన గ్రూప్ ఎం.ఎల్.ఏలకు రోజుకు ఒక వేషం వేసి పంపుతున్నారు. ప్రజల సమస్యలు, చర్చించవలసినవి ఎన్నో వున్నాయి. స్పీకర్‌గారు అయినా పెద్ద మనసుచేసుకొని, యిన్ని రోజులు గడిచిందికనుక క్షమించేది వుంటే, క్షమించండి. దీనివల్ల మేమందరం బాధపడుతున్నాము. ప్రభుత్వానికి చెప్పి వారిని ఎలా చేయండి సర్. ప్రతిరోజూ యిదంతా ఏమిటి? మాకు ఎంతో యిబ్బంది కలుగుతోంది. రేపు మరో వేషం వేసుకొని వస్తారు. ఆ పార్టీ వారు శాసనసభను తెలుగుదేశం పార్టీ కార్యాలయంగా చేస్తున్నారు. మేము ప్రతిసారీ చెబుతున్నాము. ఇదంతా ఏమిటి సర్? మేము ఎందుకు వచ్చాము? వీరి గొడవలు చూడడానికి వచ్చామా? ప్రజలు ఎందుకు పంపించారు? కోట్లాది రూపాయలు ప్రజల డబ్బు వృధా చేయడం జరుగుతోంది. ఇంత మెజారిటీతో గెలిపించినందుకు యిదా వారు ప్రజలకిచ్చేది? సిగ్గుచేటు. ఎన్ టి. రామారావుగారు, చంద్రబాబునాయుడుగారు అసెంబ్లీని ఈ విధంగా చేయడం సిగ్గుచేటు

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మరొకసారి ఈ సమస్య చర్చకు రావడం అనేది సత్ఫలితానికి దారితీస్తే సంతోషించే వారిలో నేనుకూడా ఒకడిని. గౌరవ సభ్యులు,

ఒకరు కానీయండి, యిద్దరు కానీయండి, పదిమంది కానీయండి, యిరవై మంది కానీయండి, శాసనసభలో లేకుండా కొన్ని రోజులవరకు ఒక విధమైనటువంటి క్రమశిక్షణ చర్యకు గురియై, శాసనసభకు రాకుండా వుండడం అందరికీ బాధాకరమే. ఇప్పుడే గౌరవ మంత్రివర్యులు అశోక్ గజపతిరాజుగారు చెప్పారు. నేను వారి అభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. శాసనసభ్యులుగా శాసనసభలో కూర్చోవలసిన సత్వాధికారాలు మనకు వుండగా, ప్రజాతంత్రంలో ఏ కారణంవల్లనయినా మనం బయటకు పోవడానికి ఎట్టి పరిస్థితులలోను వీలులేదు. దురదృష్టవశాత్తు కొన్ని సంఘటనలు జరిగాయి. నేను చర్చను సరళీకృతం చేయడం కోసం యిదంతా మనవిచేస్తున్నాను. దురదృష్టవశాత్తు పార్టీ అంతర్గత వివాదాలవల్ల కొన్ని సంఘటనలు జరిగాయి. వాటి పరిణామంగా స్పీకర్‌గారి పైన కొన్ని అభిప్రాయాలు ప్రకటించడం ఆ తరువాత సభనుండి వారిని సస్పెండ్ చేయడం జరిగింది. సాధారణంగా అనేక అనుభవాలు మనందరికీ తెలుసు. ఉదయం సస్పెండ్ చేస్తే, పునరాలోచన చేసి మధ్యాహ్నం సెషన్‌లోనే సస్పెన్షన్‌ను రివోక్ చేసి సభ్యులను తీసుకోవడం, సభా నాయకుడు చెబితేనో, ప్రతిపక్ష నాయకులు చెబితేనో తీసుకోవడం జరిగింది. చాలా
1.20 కాలం ఇలా జరిగింది. ఇప్పటికైనా.... సాధారణంగా ఒక రోజు సస్పెండ్
మ. అయిన అనుభవాలు మనకు ఉన్నాయి. మీకు తెలుసు, ఉదయం సస్పెండ్ చేస్తే, మధ్యాహ్నం సెషన్‌లోనే తిరిగి, పునరాలోచించి, సస్పెన్షన్ రివోక్ చేసి, సభలోకి ఆహ్వానించిన సందర్భాలు, స్పీకర్‌గారే స్యూమోటోగా గాని, లేకపోతే సభా నాయకులు చెప్తేగాని, ప్రతిపక్షనాయకులుచెప్తేగాని చేసిన సందర్భాలున్నాయి. ఇప్పటికే చాలాకాలం జరిగింది. ఈమధ్య కాలంలో సెషన్ లేదు కాబట్టి, ప్రజల దృష్టిలో కొంతకాలం జరిగిపోయింది కాబట్టి, మరచిపోవడం ఉత్తమం అనే భావన అందరికీ ఉంది. కాని ఒకటే ఒక స్ఫూర్తి కావాలి. అది ఏమిటంటే, శాసనసభ గౌరవాన్ని, శాసనసభాపతి యొక్క గౌరవాన్ని మనమందరం కంటికి రెప్పలా కాపాడుకొందాం అనే విషయంలో రాజకీయాలకు అతీతంగా, ప్రజాతంత్రానికి, ప్రజాస్వామ్యానికి నిబద్ధులమై, కంకణం కట్టుకొందాం – రాజకీయ భేదాభిప్రాయాలున్నప్పటికీ, ముఖ్యమంత్రితో విభేదం ఉన్నప్పటికీ, మరొకకరితో గాని ఉన్నప్పటికీ, – ఆ విభేదాలను స్పీకర్‌గారి మీద గానీ, సభ మీదికి గానీ, దాని గౌరవానికి గానీ మచ్చ తెచ్చే విధంగా వ్యవహరించం అనే భావం ప్రతిధ్వనిస్తే, మేము చాల సంతోష పడతాం. క్షమాపణ చెబితే రివోక్ చేస్తామని చెబుతున్నారు, నా వరకు అది కూడ అక్కర లేదని భావిస్తున్నాను. నిజానికి వారి ప్రవర్తన గాని, ఈ విషయాన్ని మరచిపోయే పద్ధతిలో ఉంటే తప్పకుండా మనం కూడా దానిని విస్మరించి, మరచిపోయి తిరిగి వారి సస్పెన్షన్‌ను రివోక్ చేయమని చెప్పి, మేము గాని, వారు గాని అభ్యంతరం పెట్టం – ఇన్ ది ఇంటరెస్ట్ ఆఫ్ డెమక్రసీ. అయితే తిరిగి ఈవేళ కూడా వారేదో "జెస్చర్" పెట్టారో, నిజంగా ప్రపంచంలో ఎక్కడా, ఏ ప్రజాస్వామ్యంలో, ఏ హౌస్‌లో కూడ జరగలేదు. జరగవలసింది కూడా కాదు. I am very very sorry about this method of presentation of things. ఇది మన రూల్స్‌కు వ్యతిరేకం.

(అన్ని పార్టీ సభ్యులనుండి హర్షాతిరేకం)

ఏమైనప్పటికీ, ప్రతిభా భారతిగారు చర్చల్లో చాల సమర్ధవంతంగా పాల్గొనేటువంటి మహిళామణి. కాబట్టి, ఆమె మరొకసారి ఇప్పుడే, ఇక్కడే ఆ నల్లగుడ్డలను తీసివేయించి, అందరి తరపున ఆమె శాసనసభాపతికి క్షమాపణ చెప్పుకోవాలి. క్షమాపణే కాదు, మేము ఇక ముందు పార్లమెంటరీ డెమక్రసీ యొక్క డిసెన్సీని పాటిస్తామనే పాజిటివ్ ప్రకటన చేయ నీయండి. అప్పుడు దయచేసి మీరు సస్పెన్షన్‌ను రివోక్ చేయండి. అప్పుడు అందరం కూర్చొని హాయిగా మాట్లాడుకొందాం.

Sri P. Ashok Gajapathi Raju:- I welcome that suggestion Sir.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ఆ రోజు నేను లేను. అయినా ప్రొసీడింగ్స్ అంతా చదివాను. శాసనసభలో కొన్ని సాంప్రదాయాలను మన పెద్దలు పెట్టుకొన్నారు. ఆ సాంప్రదాయాన్ని మనం అనుసరిస్తూ ఉన్నాం. ఆ సాంప్రదాయాలు తప్పనిసరిగా పాటించ బడాలి. సభలో ఏ విషయం మీదైనా సీరియస్‌గా చర్చ జరగవచ్చు. అయితే ఆ చర్చ సభా సాంప్రదాయాలకు అనుగుణంగా జరగాలి. దానిలో తుది నిర్ణయం స్పీకర్‌గారిదే. అందులో అనుమానం లేదు. ఆ అధ్యక్ష స్థానాన్ని అందరూ గౌరవించవలసిన బాధ్యత ఉంది. మనకు ఇష్టం ఉన్నా, లేకపోయినా గౌరవించాలి. మన ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేదు. సాంప్రదాయం ప్రకారం సభాపతియొక్క గౌరవాన్ని కాపాడాలంటే, సభాపతి నిర్ణయాన్ని శిరసావహించాల్సిందే. ఏదో ఘటన జరిగిపోయింది. సరే నేను విన్నంతవరకు నిరవధిక సస్పెన్షన్ అనే పరిస్థితి ఉండకూడదు. ఒకవేళ ప్రొరోగ్ చేయకుండా అడ్జర్న్ చేస్తే, అప్పుడు ఎంతకాలం సస్పెన్షన్ ఉంటుందో తెలియదు. ఆ పరిస్థితి రావచ్చు. ఏదైనా, సభకు ఎన్నికైన తరువాత, తన అభిప్రాయం స్వేచ్ఛగా వెలిబుచ్చడానికి ఇది వేదిక. దీర్ఘ కాలం మంచిదికాదు. రాజేశ్వరరావుగారు చెప్పారు. అందరూ చెప్పారు. నా అభిప్రాయం కూడ ఏమిటంటే, సభా వ్యవహారాల మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. అది చాల చక్కటి సూచన. వారి తరపున ప్రతిభ భారతిగారు.... ఆమె చాల ~~ఆచి తూచి మాట్లాడే~~ స్వభావం ఉన్న మనిషి – కాబట్టి జరిగిన దానికి పశ్చాత్తాప ధోరణి – అది ఏ రకంగా వెలి బుచ్చినా సరే – ప్రదర్శిస్తే అందరం గౌరవిస్తాం. ఆ పద్ధతిలో చెప్పడం మంచిది. నేను మిగతా వివరాల్లోకి పోను. చాలామంది చెప్పారు. సభా సమయం చాల విలువైనది. మనల్ని ప్రజలు ఏమీ చూడటం లేదని అనుకోవద్దు. ఎవరు ఈ సమయాన్ని వృథా చేసినా, దాని యొక్క మూల్యం మనం చెల్లించవలసి ఉంటుంది. ఆ విషయం గమనించుకోవాలని చెబుతూ, దయచేసి ఆ నల్లగుడ్డలు, ఏవయితే వాళ్ళు మూతులకు కట్టుకొన్నారో, తీసి వేయాలి. అప్పుడే ఈ సమస్య సుఖాంతం అవుతుంది. కాబట్టి వెంటనే గుడ్డలను తీసి వేయాలని....

(సభలో నవ్వులు)

అధ్యక్షా, గుడ్డలు తీసివేయమంటే, గౌరవసభ్యులను నగ్నంగా తయారుకమ్మని కాదు. వారు వేసిన ప్రత్యేక వేషధారణను తీసివేయమని చెప్పి నేను మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (డిచ్‌పల్లి):- అధ్యక్షా, ఇంతకుముందే గౌరవసభ్యులు చాలమంది చెప్పారు. నేను కూడ మా సహోదరులకు ఒక మాట చెప్పదలచుకొన్నాను. ఇది ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యంలో మనం ప్రతినిధులుగా ఎన్నికై ఇక్కడకు వచ్చాం. మీరు ఒకసారి చూస్తే, కాంగ్రెస్ పార్టీనుండి మొదలుపెడితే, ఆ పార్టీలో ఎన్నోసార్లు చీలికలు వచ్చాయి, ఎంతోమంది ముఖ్యమంత్రులయ్యారు. ఎన్నో ప్రభుత్వాలు మారాయి. అదే విధంగా కమ్యూనిస్టుల పార్టీలో చీలికలు వచ్చాయి. వారిద్దరూ అక్కడే కూర్చొన్నారు. తరువాత జనతాపార్టీలో చీలిక వచ్చి, బి.జె.పి. వచ్చింది. వారిద్దరూ కూడ అక్కడే కూర్చొన్నారు. ఆ తరువాత చివరికి ఎం.ఐ.ఎం.లో చీలిక వచ్చి, అక్కడే కూర్చొన్నారు. ఇద్దరు ఉన్న వారికి ముందు సీటు, ఒక సీటు వచ్చిన వారికి వెనకాల సీటు వచ్చింది....

(సభలో నవ్వులు)

మాలో కొన్ని అభిప్రాయభేదాలు వచ్చి, చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్నాం. ఇక్కడ రాజ్యం నడుస్తున్నది. మీరు దానిని గ్రహింపు చేసుకోకపోవడం పద్ధతికాదు. ప్రజా స్వామ్యం కాదు. మీరు అతన్ని గౌరవించండి. బయటకు వెళ్ళిపోవటానికి ఒక పద్ధతి ఉంది. లేకపోతే ఇక్కడ కూర్చోమంటే కూర్చోండి, ప్రజా సమస్యల గురించి చర్చించండి ఏవైనా తప్పులుంటే, ప్రభుత్వాన్ని నిలదీయండి. అది గౌరవప్రదంగా ఉంటుంది. పెద్ద లందరూ కూడ చెప్పారు. సోదరీమణి ప్రతిభా భారతిగారంటే మాకు చాల వాత్సల్యం. అయితే హౌజ్‌లోకి ఎలా చేయమని అడుగుతున్న సందర్భంలో కూడ వారు మూతులకు నల్ల గుడ్డలు కట్టుకొని రావడం బాగాలేదు. ఒకవేళ వాళ్ళను ఎలా చేసినా, కళ్ళ వరకు నల్ల గుడ్డలు కట్టుకొని రావడం లేదా మరో కార్యక్రమం చేపట్టవచ్చు. కాబట్టి అటువంటి విధానాలకు స్వస్తి పలికి, వాళ్ళలో మార్పువస్తేనే వారిని సభలోకి ఎలా చేయాలి. లేకపోతే తరువాత మరొక కార్యక్రమం చేపట్టే ప్రమాదం ఉంటుంది. అది సభా కార్యక్రమాలకు చెరుపు మాత్రమే అవుతుంది. కాబట్టి, వాళ్ళల్లో మార్పు వచ్చిన తరువాతనే ఎలా చేయాలని చెప్పి కోరుతున్నాను.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, ఈ సభలో రాజకీయపక్షాల మధ్య ఎన్ని ఆవేశాలున్నప్పటికీ, ఈ సభా గౌరవం, స్పీకర్‌గారి తాలూకు ఛైర్‌యొక్క గౌరవం కాపాడాలి గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు కూడ సభా సమయాన్ని భంగపరచడం, తప్పు ద్రోవ పట్టించడం, స్పీకర్‌గారి మీద అసభ్యకరంగా ప్రవర్తించడం, ఆ తరువాత క్షమాపణలు చెప్పిన సంఘటనలున్నాయి. అటువంటి సందర్భాలు ఈ శాసనసభలో ఉన్నాయి. కాబట్టి ప్రభుత్వం చాల ముందుకు వచ్చి, వారి తరఫున ఎవరో ఒకరు అపాలజీ చెబితే సరిపోతుంది అని చెప్పడం జరిగింది. ప్రభుత్వం ముందుకు వచ్చింది కాబట్టి సంకోచించడం మంచిది కాదు. వాళ్ళు కూడ శాసనసభకు రావాలి. ప్రొసీడింగ్స్‌లో పాల్గొనాలి. అది అన్ని పక్షాల అభిప్రాయం కూడ. పంతాలకు, పట్టింపులకు పోకుండా, ఎవరో ఒకరు అపాలజీ చెప్పాలి. కాలాన్ని వృధా చేయకుండా, ప్రజా సమస్యల గురించి మనం చర్చించుకోవాలి కాబట్టి, నేను మీ ద్వారా సోదరీమణి ప్రతిభా భారతికి మనవిచేస్తున్నాను క్షమాపణ

ఎప్పమనీ ఎందుకంటే, హౌస్ తాలూకు హుందాతనం కాపాడబడతుంది. స్పీకర్‌గారి యొక్క చైర్ గౌరవం కాపాడబడుతుంది· నేను కూడ ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను – హౌస్‌లో జరిగిన సంఘటనల గురించి, బయట జరిగిన సంఘటనల గురించి పేపర్స్‌లో వచ్చిన కటింగ్‌లతో ప్రివిలేజ్ మోషన్ ఇవ్వడం జరిగింది ఆ విషయం అందరికీ తెలుసు కాబట్టి అపాలజీ చెప్పి, అందరూ కూడ ఈ ప్రొసీడింగులో పాల్గొనాలనీ నా యొక్క అభిప్రాయంగా చెపుతున్నాను

1·30 శ్రీమతి కె ప్రతిభా భారతి:- అధ్యక్షా, గౌరవనీయులైన రాజేశ్వరరావుగారు, మ బోడేపూడి వెంకటేశ్వరరావుగార్లంటే నాకు అపారమైన గౌరవం ఉంది· గౌరవ సభకు ఒకటి మనవిచేస్తున్నాను· సభలోను, సభ వెలుపల చాలా సందర్భాలలో చాలామంది రకరకాలుగా మాట్లాడుకున్నసందర్భాలు మనం ఎన్నో చూశాం ఆనాటి స్పీకర్ శ్రీపాద రావుగారి మీద, శ్రీ నాయిరెడ్డిగారి మీద కూడా కొంతమంది సభ్యులు కఠినంగరుకు సంబంధించి పేపర్లలో కూడా యివ్వడం జరిగింది· అది మనం హౌసులో చర్చించలేదు అపాలజీ కోరలేదు· ఆరోజున స్పీకరు స్థానంలో తమరున్నా, ఎవరున్నా సభను అగౌరవ పరచినందుకు వారిని సస్పెండు చేయలేదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను కేవలం బ్లాక్ షర్టులు వేసుకుని, నోరుగన్ను వ్రాసుకొచ్చినందుకు మాత్రమే సస్పెండు చేశారని మనవిచేస్తున్నాను· నేను మనవిచేసేది, హౌసును గాని, ఎవరినీ గాని అగౌరవపరచే ఉద్దేశం మాకు లేదు·అగౌరవపరచలేదని మనవిచేస్తున్నాను· ఒకటే నేను మనవిచేస్తున్నాను· ప్రధానమైన సమస్యల గురించి చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది· అంశాలు కూడా చాల ఉన్నాయి· వాటిని చర్చించాల్సిన బాధ్యత కూడా వుంది కాబట్టి మా సభ్యులను హౌసులోకి అనుమతించాలని మనవిచేస్తున్నాను· ఈనాడు పేపర్లో చూశాం· పురుగుల మందు తాగి ఒకరు చనిపోయినట్లు····

Sri P. Ashok Gajapathi Raju:- She has made some observations. They ~~are a little far from~~ truth Sir. అంటే 'సత్య దూరం' అంటాము· ఆ ప్రొసీడింగ్సు మనందరం చూశాం· రాజేశ్వరరావుగారు యింకొక విషయం అన్నారు· Those who have purposefully or in protest worn certain piece of cloth, if removed, it also amounts to expressing some sentiment. Now, ప్రతిభా భారతిగారు ఏదో అన్నారు· దానిలో ఒక సెంటిమెంటు వచ్చిందనీ నేననుకోవడం లేదు· భాష తెలియక నేనలాగ అర్థం చేసుకున్నానో ఏమో తెలియదు· How can we go back Sir? It is the primary duty of every Member of this august House to protect this House. If we forget our primary duty, how are we going to tackle people's problems? ప్రజల సమస్యలకోసం యిక్కడకు చర్చించడానికి వచ్చాం· With their confidence, there is not a Member probably excepting the nominated Member i.e., Anglo-Indian Community who does not get elected.

Sri Asaduddin Owaisi:- He has forgotten to nominate Sir.

Sri P. Ashok Gajapathi Raju:- Let her be clear in her mind sir as to what they want to do. Do they want to have a conditional apology with the Speaker, or do they express regrets in any form? Let us continue the business of the House. This House has to resolve people's problems.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రతిభా భారతిగారూ మీ అభిప్రాయం చెప్పండి. మీరు వుంటారా లేకపోతే.... చంద్రశేఖర్‌గారూ, చెప్పండి. చాలా టైము వేస్టయింది.

(శ్రీ పి. చంద్రశేఖర్ తమ నోటికి కట్టుకున్న నల్లగుడ్డను తొలగించి ప్రసంగించారు)

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్):- ఇప్పుడు గౌరవ సభ్యులు చాలామంది చాలా విషయాలు చెప్పారు. రాజేశ్వరరావుగారు ఒక విషయం చెప్పారు. 1983 - 1989 మధ్య తెలుగుదేశం అధికారంలో వుంది. కాంగ్రెసు ప్రతిపక్షంలో వుంది.

Sri P. Ashok Gajapathi Raju:- If he has to address with regard to subject, here, it is OK. If he goes into Debate on the speach of Sri Rajeswara Rao, - It should not be a continuous and unscheduled Debate. That is my submission Sir.

శ్రీ పి. చంద్రశేఖర్:- లెజిస్లేటివ్ మినిస్టరుగారు కనీసం వినే ఓపికతో కూడా లేక పోతే ఎట్లా? 5 సంవత్సరాల టైములో ఎన్నోసార్లు కాంగ్రెసువారిని సస్పెండు చేశారు. మొత్తం గ్రూపును సస్పెండు చేశారు. ఆరోజు కాంగ్రెస్ వాళ్లు వచ్చి అపాలజీ చెప్పాలని కండిషన్ లేదు. మార్షల్సును పిలిచినపుడు కూడా అది అగౌరవమని మార్షల్సును ఆపి ప్రతిపక్షం వారిని ఆటోమేటిక్‌గా వెళ్లిపొమ్మన్నారు. కాని ఈ రోజు మార్షల్సు చేత పంపించారు. అటువంటి సంఘటనలు చాలా వున్నాయి. కాని ఈరోజు ఆ సస్పెండయిన వారిని అపాలజీ చెప్పాలని, ఆ తర్వాతే చూస్తామనే కండిషను యిప్పటివరకూ లేదు. ఒకటే మనవిచేస్తున్నాను. ముఖ్యమైన సమస్యలు మాట్లాడడానికి యిక్కడ కూర్చున్నాము. 26 మంది శాసనసభ్యులంటే దాదాపు 50 లక్షల మంది ప్రజల ప్రతినిధులు బయట కూర్చున్నారు. వాళ్లకు అవకాశం యివ్వండి. ప్రజాసమస్యలపై వారు చెప్పడానికి అవకాశం యివ్వండి. చర్చించుకుందాం. మేము నిరసన తెలియచేయడానికి మూతికి గుడ్డలు కట్టుకున్నాం. నిరసన అనేది ఒక్కో విధంగా తెలియచేస్తాం. సభను అగౌరవపరచ డానికి కాదు. ఎవరికి నచ్చిన విధంగా వారు నిరసన తెలియచేస్తారు. కాబట్టి గవర్నమెంటును మీద్వారా అడుగుతున్నాను. పంతాలకు, పట్టింపులకు పోకండి. ఆ రోజు జరిగింది మరిచి పొండి.

Sri P. Ashok Gajapathi Raju:- I want to set the records straight. There has never been an attack on the Chair in this august House except in this incident sir. Earlier I was also suspended, but not for attacking the Chair. Nor has there been an attack on the marshal employed in this august House Sir. They don't believe in Democracy. They just believe in partial Democracy. Even when the Congress-men were suspended, it was on people's issue. It was not against Speaker.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- పదేపదే చెబుతున్నాం. ఆరోజు రికార్డులు వెరిఫై చేయండి. మా సభ్యులు సస్పెండు అయింది నల్ల చొక్కాలు వేసుకున్నందువల్లనే కానీ సభనుగానీ, స్పీకరును గాని అగౌరవపరచలేదు. కేవలం బ్లాక్ షర్టులు వేసుకున్నారని సస్పెండు-చేశారు. శాసనసభ స్పీకరును అన్నారన్నది సత్యదూరం. ఆరోజు అది జరగలేదు కావాలంటే ప్రతిపక్ష సభ్యులున్నారు అడగండి. ఏ కారణం వల్ల జరిగిందో అడగండి

## జీరో అవర్

1.40 మ. మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- జీరో అవర్ ప్లీజ్.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు కొందరు లేచి నిలబడి కేకలు వేయసాగారు)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- మీరు వినాలి అధ్యక్షా, తమరు వినాలి. అధ్యక్షా, ఒక ప్రక్కన సభ ఆర్డర్‌లో లేదు. మమ్ములను మాట్లాడమంటున్నారు. జీరో అవర్ మొట్ట మొదట మాకు రావాలి. మీతో మనవిచేసేది ఏమిటంటే ముందు వాళ్ళ విషయం తేల్చండి. దాని తరువాత జీరో అవర్ టేకప్ చేద్దాము. తమరిద్వారా ప్రతిభా భారతిగారితో మనవి చేస్తున్నాను. అమ్మా, మీరు చాలా సీనియర్ లెజిస్లేటర్.

(అంతరాయం)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- నేను సభను గానీ, సభాపతిని గానీ అగౌరవపరచలేదు. ఇది సత్యదూరం అయిన మాట. అప్పుడు గౌరవ సభ్యులు అందరూ కూడా ఇక్కడ వున్నారు. ముఖ్యంగా నేను మనవిచేసేది ఏమిటంటే, సస్పెండ్ అయిన సభ్యులను రీవోక్ చేయనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు గౌరవసభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, ఇది పంచాయతీరాజ్ మినిస్టరుగారికి సంబంధించింది. ఈరోజు కర్నూలు జిల్లా, ఆత్మకూరు కాన్‌స్టిట్యూయెన్సీలో తెలుగుగంగ, ఎస్.ఆర్.బి.సి. డీప్‌కట్ వలన చుట్టుప్రక్కల వున్న 13 గ్రామాలలో చెరువులు బావులు ఎండిపోయి త్రాగడానికి నీరులేక కటకట ఏర్పడింది. ఈ సందర్భంగా అక్కడ వున్న ప్రజల కోసం 1992-93 సంవత్సరంలో ప్రధానమంత్రిగారు అక్కడకు వచ్చి ఈ 13 గ్రామాలకు మంచినీరు సప్లయి చేయడంకోసం ఒక స్కీముకు శంకుస్థాపన చేశారు. దాని తరువాత 1994లో 60 శాతం పని జరిగింది. అయితే పోయిన ఎండాకాలంలో ఆ గ్రామాలకు మంచి నీరు ఇవ్వవలసి ఉండగా.... అధ్యక్షా, ఎవరు నోట్ చేసుకుంటున్నారు? అధ్యక్షా....

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. డ్రింకింగ్ వాటర్ ఇస్యూ. తెలుగుగంగ ఇస్యూ, రాయలసీమ ఇస్యూ. నోట్ చేసుకొని సమాధానం చెప్పండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- అధ్యక్షా, 1993-94 లో 60 శాతం పని పూర్తయినా ఆ రతువాత నిధులకొరత వలన ఆ స్కీము కంప్లీట్ చేయలేకపోతున్నారు పోయిన సంవత్సరం నీటిఎద్దడి నివారించడానికి ట్యాంకర్స్ తోలారు. ఎంతో డబ్బు వృధాగా ఖర్చుపెడుతున్నారు. నీరు తరలించడంలో కూడా తెలుగుదేశం కార్యకర్తలకు ప్రిఫరెన్స్ ఇచ్చి, కాంగ్రెస్ కార్యకర్తలకు, ప్రజలకు నీరు లేకుండా చేయడం జరుగుతోంది ఈ ఎండాకాలానికయినా ఆ స్కీమ్ పూర్తిచేసి చుట్టుప్రక్కల గ్రామాలకు నీరు అందేలా చూడాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- కనీసం ఎవరయినా మంత్రిగారు నోట్ చేసుకున్నానని చెప్పమనండి. ఎవరు రాసుకున్నారు? రెవిన్యూ మినిస్టరుగారు రాసుకున్నారా? హోం మినిస్టరుగారు రాసుకున్నారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఇది జీరో అవర్, నోట్ చేసుకున్నాము.

శ్రీ పి నాగేశ్వరరావు:- అధ్యక్షా, హౌస్ ఆర్డర్లో లేదండీ. సీరియస్‌నెస్ లేదు. ప్రొద్దుటినుండీ లేదు. అసలు 10 గంటల ముహూర్తం బాగాలేదు. అధ్యక్షా, నేను రెయిజ్ చేసే అంశం చాలా ముఖ్యమయిన అంశం. నిజాం ప్రాపర్టీస్‌కు సంబంధించి నాదగ్గరకు ఒక పిటీషన్ వచ్చింది. నేను చీఫ్ మినిస్టరుగారికి ఇచ్చాను. మాట్లాడాను. వారు లోపల వున్నారేమో, దీనికి వారు కూడా స్పందిస్తారని భావిస్తున్నాను. కనీసం ఇక్కడ హోం మినిస్టరుగారు వున్నారు. వారికి సంబంధించినదే. అంతే వారు ఇందులో ఇన్‌వాల్వ్ అయినారు అని చెప్పడంలేదు. పెద్దపెద్ద వాళ్ళు ఇన్‌వాల్వ్ కావడంవలన నిజాం ప్రాపర్టీస్ అనాథరైజ్డ్‌గా అమ్ముకుంటున్నారు. పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చినవారు వెనక్కు తీసుకున్నారు. సుమారు 20 కోట్ల విలువగల ఆస్తులు ఈ మధ్యకాలంలో అమ్మడం జరుగుతోందని నాకున్న సమాచారం. బాధ్యతాయుతంగా ప్రభుత్వానికి సమాచారం ఇచ్చాను. ప్రభుత్వానికి

నిజంగా చిత్తశుద్ధి ఉంటే, అప్లికేషన్ వచ్చిన తరువాత సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేసి, నిజాం ప్రాపర్టీస్ అమ్మారా? ఎంత అమ్మారు? అమ్మితే వారి వారిపై చర్యతీసుకోడానికి ప్రయత్నం చేస్తారా? డి.ఐ.జిలో పెద్ద పెద్ద ఆఫీసర్లు వున్నారు. Why can't you appoint a C.B.C.I.D. enquiry for this purpose when crores of rupees of property has been sold-away by some people who have no right at all? With due respect, I am requesting the Hon'ble Home Minister to re-act on this. దయచేసి స్పందిస్తామని చెప్పండి. ఇట్లాగే అమ్ముకుంటూ వుంటే, ఈ ప్రభుత్వంలో ఎవరో ఒకరు ఇందులో కుమ్మక్కయినారని ప్రజలు అపార్థం చేసుకొనే అవకాశం ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పారు. జరిగిన విషయాలు ఎవయినా వుంటే వెంటనే అధికారులతో చర్చించి తగుచర్యలు తీసుకుంటాము. నిజాం ప్రాపర్టీస్ విషయంలో గతంలో హౌస్ కమిటీ వేశారు. ఆ రిపోర్ట్సు ఇంకా రాలేదు.

~~శ్రీ పి. నాగేశ్వరరావు:-~~ హౌస్ కమిటీ వున్నా అమ్ముతున్నారు. 20 కోట్ల ఆస్థులు ఈ మధ్యకాలంలో అమ్మారు. జవేరిగారిని తీసివేసిన తరువాత అమ్ముతున్నారు. కాబట్టి సి.బి.సి.ఐ.డి. ద్వారా ఎంక్వయిరీ చేయించి తెలుసుకోండి. ఈరోజు కూడా కొన్ని ఆస్థులు అమ్ముతున్నట్లు మాకు సమాచారం ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- చర్యతీసుకోడానికి, హౌస్ కమిటీ ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- హౌస్ కమిటీ కానిస్టిట్యూట్ అయిన తరువాత ఇన్టరం రిపోర్టు ఇచ్చాము. నాగేశ్వరరావుగారు అన్నట్లు కోట్ల రూపాయల ఆస్థులు అమ్ముకుంటుంటే స్పెషల్ పోలీసు విభాగం కానీ, రెవిన్యూ విభాగం కానీ ఆ ఆస్థులను దక్కించుకోవాలని ఆలోచించిందా? హోం మినిస్టరుగారి దృష్టికి గానీ, రెవిన్యూ మినిస్టరుగారి దృష్టికి గానీ పోలేదు. వీటిపై ఆలోచించి కోట్ల రూపాయలు దక్కించుకొనే ప్రయత్నం చేయండి.

ఛైర్ పర్సన్:- హోంమినిస్టరుగారు ఏమన్నా చెబుతారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చామని చెబుతున్నారు. ఇంటెరం రిపోర్టు తెప్పించుకుంటాము. హౌస్ కమిటీ ఏమి రికమండ్ చేసిందో, తు.చ తప్పకుండా దానిపై చర్యతీసుకుంటాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అమ్ముతున్నారని ఎలిగేషన్ పెట్టాను. ఆపడానికి ప్రయత్నం చేయండి. సి.బి.సి.ఐ.డి. ఇన్వెస్టిగేషన్ తెప్పించండి. ఎంక్వయిరీ ఆఫీసర్ని పంపండి. To-day also there is a deal.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అఫీషియల్స్‌తో మాట్లాడి తగుచర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలియచేస్తున్నాను.

1.50 శ్రీ కె. సుబ్బారాయుడు:- అధ్యక్షా, ఈరోజున రాష్ట్రవ్యాప్తంగా రైసు
మ. మిల్లులు అన్నీ మూతపడి వున్నాయి. సెంట్రల్ గవర్నమెంటు యొక్క రైస్ ప్రొక్యూర్‌మెంట్ విషయంలో, కేంద్ర ప్రభుత్వంలో గల నిబంధనలలోని తేడాలతో రైసు మిల్లర్లు రైసు మిల్లులు మూసివేయడం జరిగింది. ఈ రోజున దాళవా పంట కోత అయిపోయినా, రైతులు అమ్ముకునే సమయానికి రైసు మిల్లులు అన్నీ మూసివేసి ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు. తమ పంటను వెంటనే అమ్ముకోడానికి వీలులేని, దిక్కు తోచని పరిస్థితులలో రైతాంగం ఉంది కనుక ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా భావించి, రైతుల యొక్క ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితులను ప్రభుత్వపరంగా కల్పించి, రైసు మిల్లులను తెరిపించడానికి, అవరమైతే కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడి, త్వరగా రైసు మిల్లులను తెరిపించి, గిట్టుబాటు ధరకు రైతుల యొక్క ధాన్యాన్ని కొనే ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని మీద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ట్రెజరీ బెంచెస్ చూస్తే ఆసక్తి ఎంత ఉందో అర్థమవుతుంది. అపార్థం చేసుకోవద్దు, ఎంతమంది సభ్యులున్నారో మీరే చూడండి. ఈవాళ, రాష్ట్రం నలుమూలలనుంచి 2,000 మందికి పైగా ఎస్.సి., ఎస్.టి., బి.సి. లకు చెందిన విద్యార్థులు నిరాహారదీక్షలకు కూర్చున్నారు. వారికి ఇచ్చే స్టయిఫండు పెంచమని చాలా దీర్ఘకాలంగా వారు ఆందోళన చేస్తున్నారు. ఆనాడు సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగా వున్న శ్రీ టి. దేవేందర్‌గౌడ్‌గారు చెప్పారు, ఆ తరువాత ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు, తప్పనిసరిగా ఆ విషయాన్ని ఆలోచిస్తామని. సగం కాలం గడిచిపోయింది; స్కూల్స్ రీ-ఓపెన్‌చేసి. వారి అతీ గతీ కనుక్కోక పోతే, పెరిగిన ధరలతో మాడి, తినీ తినక ఉన్న పరిస్థితి ఉంది. గత్యంతరం లేని పరిస్థితులలో వారు ఆందోళనకు పూనుకున్నారు. దీనిమీద స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని కోరుతున్నాను. కారణమేమిటంటే, అది శాంతి భద్రతల విఘాతానికి దారితీయకుండా ప్రభుత్వం ఏదో ఒకటి ఇక్కడ అనౌన్స్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. శ్రీహరి:- అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థుల మెస్ ఛార్జీలను పెంచడానికి ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకోబోతున్నది. దానికి గాను, ఇద్దరు మంత్రులతో ఒక కమిటీ వేశారు. మేము ఒక వారం రోజులలోపల ముఖ్య మంత్రిగారికి రిపోర్టులు సబ్మిట్ చేయబోతున్నాము. 10, 15 రోజుల లోపల ఒక ఖచ్చిత మైన నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలు పరిసర ప్రాంతాలలో ఉన్న రైసు మిల్స్ 18 నవంబరునుండి బంద్ అయ్యాయి. సుమారు 30,000 మంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. వారు తమ జీవనోపాదిని కోల్పోతున్నారు. పేద

